BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

Telugu English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

Table of Contents

adhyaayamu 1 3
adhyaayamu 2 9
adhyaayamu 3 16
adhyaayamu 4 25
adhyaayamu 5 29
adhyaayamu 6 35
adhyaayamu 7 41
adhyaayamu 8 48
adhyaayamu 9 53
adhyaayamu 10 57
adhyaayamu 11 62
adhyaayamu 12 68
adhyaayamu 13 76
adhyaayamu 14 85
adhyaayamu 15 93
adhyaayamu 16 102
adhyaayamu 17 108
adhyaayamu 18 115
adhyaayamu 19 123
adhyaayamu 20 133
adhyaayamu 21 140
adhyaayamu 22 146
adhyaayamu 23 154
adhyaayamu 24 162

2 samooyaelu

adhyaayamu 1

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 1:1 దావీదు అమాలేకీయులను హతముచేసి తిరిగివచ్చెను. సౌలు మృతినొందిన తరువాత అతడు సిక్లగులో రెండు దినములుండెను.

2samoo 1:1 daaveedu amaalaekeeyulanu hatamuchaesi tirigivachchenu. saulu mRtinoMdina taruvaata ataDu siklagulO reMDu dinamuluMDenu.

2సమూ 1:2 మూడవ దినమున బట్టలు చింపుకొని తలమీద బుగ్గిపోసికొనిన యొకడు సౌలునొద్దనున్న దండులోనుండి వచ్చెను.

2samoo 1:2 mooDava dinamuna baTTalu chiMpukoni talameeda buggipOsikonina yokaDu saulunoddanunna daMDulOnuMDi vachchenu.

2సమూ 1:3 అతడు దావీదును దర్శించి నేలను సాగిలపడి నమస్కారము చేయగా దావీదు నీవెక్కడనుండి వచ్చితివని యడిగెను. అందుకు వాడు ఇశ్రాయేలీయుల సైన్యములోనుండి నేను తప్పించుకొని వచ్చితిననెను.

2samoo 1:3 ataDu daaveedunu darSiMchi naelanu saagilapaDi namaskaaramu chaeyagaa daaveedu neevekkaDanuMDi vachchitivani yaDigenu. aMduku vaaDu iSraayaeleeyula sainyamulOnuMDi naenu tappiMchukoni vachchitinanenu.

2సమూ 1:4 జరిగిన సంగతులేవో నాతో చెప్పుమని దావీదు సెలవియ్యగా వాడు జనులు యుద్ధమందు నిలువలేక పారిపోయిరి. అనేకులు పడి చచ్చిరి, సౌలును అతని కుమారుడైన యోనాతానును మరణమైరి అనెను.

2samoo 1:4 jarigina saMgatulaevO naatO cheppumani daaveedu selaviyyagaa vaaDu janulu yuddhamaMdu niluvalaeka paaripOyiri. anaekulu paDi chachchiri, saulunu atani kumaaruDaina yOnaataanunu maraNamairi anenu.

2సమూ 1:5 సౌలును అతని కుమారుడైన యోనాతానును మరణమైరని నీకేలాగు తెలిసినది అని దావీదు వాని నడుగగా వాడిట్లనెను

2samoo 1:5 saulunu atani kumaaruDaina yOnaataanunu maraNamairani neekaelaagu telisinadi ani daaveedu vaani naDugagaa vaaDiTlanenu

2సమూ 1:6 గిల్బోవ పర్వతమునకు నేను అకస్మాత్తుగా వచ్చినప్పుడు సౌలు తన యీటెమీద ఆనుకొనియుండెను.

2samoo 1:6 gilbOva parvatamunaku naenu akasmaattugaa vachchinappuDu saulu tana yeeTemeeda aanukoniyuMDenu.

2సమూ 1:7 అతడు రథములును రౌతులును తనను వెనువెంట తగులుచుండుట చూచి వెనుక తిరిగి నన్ను కనుగొని పిలిచెను. అందుకు చిత్తము నా యేలినవాడా అని నేనంటిని.

2samoo 1:7 ataDu rathamulunu rautulunu tananu venuveMTa taguluchuMDuTa choochi venuka tirigi nannu kanugoni pilichenu. aMduku chittamu naa yaelinavaaDaa ani naenaMTini.

2సమూ 1:8 నీవెవడవని అతడు నన్నడుగగా నేను అమాలేకీయుడనని చెప్పితిని.

2samoo 1:8 neevevaDavani ataDu nannaDugagaa naenu amaalaekeeyuDanani cheppitini.

2సమూ 1:9 అతడు నా ప్రాణము ఇంక నాలో ఉన్నదిగాని తల త్రిప్పుచేత నేను బహు బాధపడుచున్నాను ? నీవు నా దగ్గర నిలువబడి నన్ను చంపుమని సెలవియ్యగా,

2samoo 1:9 ataDu naa praaNamu iMka naalO unnadigaani tala trippuchaeta naenu bahu baadhapaDuchunnaanu ? neevu naa daggara niluvabaDi nannu chaMpumani selaviyyagaa,

2సమూ 1:10 ఈలాగు పడినతరువాత అతడు బ్రదుకడని నేను నిశ్చయించుకొని అతని దగ్గర నిలిచి అతని చంపితిని; తరువాత అతని తలమీదనున్న కిరీటమును హస్తకంకణములను తీసికొని నా యేలినవాడవైన నీయొద్దకు వాటిని తెచ్చియున్నాను అనెను.

2samoo 1:10 eelaagu paDinataruvaata ataDu bradukaDani naenu niSchayiMchukoni atani daggara nilichi atani chaMpitini; taruvaata atani talameedanunna kireeTamunu hastakaMkaNamulanu teesikoni naa yaelinavaaDavaina neeyoddaku vaaTini techchiyunnaanu anenu.

2సమూ 1:11 దావీదు ఆ వార్త విని తన వస్త్రములు చింపుకొనెను. అతనియొద్దనున్న వారందరును ఆలాగున చేసి

2samoo 1:11 daaveedu aa vaarta vini tana vastramulu chiMpukonenu. ataniyoddanunna vaaraMdarunu aalaaguna chaesi

2సమూ 1:12 సౌలును యోనాతానును యెహోవా జనులును ఇశ్రాయేలు ఇంటివారును యుద్ధములో కూలిరని వారినిగూర్చి దుఃఖపడుచు ఏడ్చుచు సాయంత్రము వరకు ఉపవాసముండిరి.

2samoo 1:12 saulunu yOnaataanunu yehOvaa janulunu iSraayaelu iMTivaarunu yuddhamulO koolirani vaarinigoorchi du@hkhapaDuchu aeDchuchu saayaMtramu varaku upavaasamuMDiri.

2సమూ 1:13 తరువాత దావీదు నీవెక్కడనుండి వచ్చితివని ఆ వార్త తెచ్చినవాని నడుగగా వాడు నేను ఇశ్రాయేలు దేశమున నివసించు అమాలేకీయుడగు ఒకని కుమారుడననెను.

2samoo 1:13 taruvaata daaveedu neevekkaDanuMDi vachchitivani aa vaarta techchinavaani naDugagaa vaaDu naenu iSraayaelu daeSamuna nivasiMchu amaalaekeeyuDagu okani kumaaruDananenu.

2సమూ 1:14 అందుకు దావీదు భయపడక యెహోవా అభిషేకించినవానిని చంపుటకు నీవేల అతని మీద చెయ్యి ఎత్తితివి?

2samoo 1:14 aMduku daaveedu bhayapaDaka yehOvaa abhishaekiMchinavaanini chaMpuTaku neevaela atani meeda cheyyi ettitivi?

2సమూ 1:15 యెహోవా అభిషేకించిన వానిని నేను చంపితినని నీవు చెప్పితివే;

2samoo 1:15 yehOvaa abhishaekiMchina vaanini naenu chaMpitinani neevu cheppitivae;

2సమూ 1:16 నీ నోటి మాటయే నీమీద సాక్ష్యము గనుక నీ ప్రాణమునకు నీవే ఉత్తరవాదివని వానితో చెప్పి తనవారిలో ఒకని పిలిచి నీవు పోయి వాని చంపుమనగా అతడు వానిని కొట్టి చంపెను.

2samoo 1:16 nee nOTi maaTayae neemeeda saakshyamu ganuka nee praaNamunaku neevae uttaravaadivani vaanitO cheppi tanavaarilO okani pilichi neevu pOyi vaani chaMpumanagaa ataDu vaanini koTTi chaMpenu.

2సమూ 1:17 యూదావారికి అభ్యాసము చేయవలెనని దావీదు సౌలును గూర్చియు అతని కుమారుడైన యోనాతానును గూర్చియు ధనుర్గీతమొకటి చేసి దానినిబట్టి విలాపము సలిపెను.

2samoo 1:17 yoodaavaariki abhyaasamu chaeyavalenani daaveedu saulunu goorchiyu atani kumaaruDaina yOnaataanunu goorchiyu dhanurgeetamokaTi chaesi daaninibaTTi vilaapamu salipenu.

2సమూ 1:18 అది యాషారు గ్రంథమందు లిఖింపబడియున్నది. ఎట్లనగా

2samoo 1:18 adi yaashaaru graMthamaMdu likhiMpabaDiyunnadi. eTlanagaa

2సమూ 1:19 ఇశ్రాయేలూ, నీకు భూషణమగువారు నీ ఉన్నత స్థలములమీద హతులైరి అహహా బలాఢ్యులు పడిపోయిరి.

2samoo 1:19 iSraayaeloo, neeku bhooshaNamaguvaaru nee unnata sthalamulameeda hatulairi ahahaa balaaDhyulu paDipOyiri.

2సమూ 1:20 ఫిలిష్తీయుల కుమార్తెలు సంతోషింపకుండునట్లు సున్నతిలేనివారి కుమార్తెలు జయమని చెప్పకుండునట్లు ఈ సమాచారము గాతులో తెలియజేయకుడి అష్కెలోను వీధులలో ప్రకటన చేయకుడి.

2samoo 1:20 philishteeyula kumaartelu saMtOshiMpakuMDunaTlu sunnatilaenivaari kumaartelu jayamani cheppakuMDunaTlu ee samaachaaramu gaatulO teliyajaeyakuDi ashkelOnu veedhulalO prakaTana chaeyakuDi.

2సమూ 1:21 గిల్బోవ పర్వతములారా మీమీద మంచైనను వర్షమైనను ప్రథమ ఫలార్పణకు తగిన పైరుగల చేలైనను లేకపోవును గాక. బలాఢ్యుల డాళ్లు అవమానముగ పారవేయబడెను. తైలముచేత అభిషేకింపబడని వారిదైనట్టు1సౌలు డాలును పారవేయబడెను.

2samoo 1:21 gilbOva parvatamulaaraa meemeeda maMchainanu varshamainanu prathama phalaarpaNaku tagina pairugala chaelainanu laekapOvunu gaaka. balaaDhyula DaaLlu avamaanamuga paaravaeyabaDenu. tailamuchaeta abhishaekiMpabaDani vaaridainaTTu1saulu Daalunu paaravaeyabaDenu.

2సమూ 1:22 హతుల రక్తము ఒలికింపకుండ బలాఢ్యుల క్రొవ్వును పట్టకుండ యోనాతాను విల్లు వెనుకతియ్యలేదు ఎవరిని హతము చేయకుండ సౌలు కత్తి వెనుక తీసినది కాదు.

2samoo 1:22 hatula raktamu olikiMpakuMDa balaaDhyula krovvunu paTTakuMDa yOnaataanu villu venukatiyyalaedu evarini hatamu chaeyakuMDa saulu katti venuka teesinadi kaadu.

2సమూ 1:23 సౌలును యోనాతానును తమ బ్రతుకునందు సరసులుగాను నెనరు గలవారుగాను ఉండిరి తమ మరణమందైనను వారు ఒకరినొకరు ఎడబాసినవారు కారు వారు పక్షిరాజులకంటె వడిగలవారు సింహములకంటె బలముగలవారు.

2samoo 1:23 saulunu yOnaataanunu tama bratukunaMdu sarasulugaanu nenaru galavaarugaanu uMDiri tama maraNamaMdainanu vaaru okarinokaru eDabaasinavaaru kaaru vaaru pakshiraajulakaMTe vaDigalavaaru siMhamulakaMTe balamugalavaaru.

2సమూ 1:24 ఇశ్రాయేలీయుల కుమార్తెలారా, సౌలునుగూర్చి యేడ్వుడి అతడు మీకు ఇంపైన రక్తవర్ణపు వస్త్రములు ధరింపజేసినవాడు బంగారు నగలు మీకు పెట్టినవాడు.

2samoo 1:24 iSraayaeleeyula kumaartelaaraa, saulunugoorchi yaeDvuDi ataDu meeku iMpaina raktavarNapu vastramulu dhariMpajaesinavaaDu baMgaaru nagalu meeku peTTinavaaDu.

2సమూ 1:25 యుద్ధరంగమునందు బలాఢ్యులు పడియున్నారు నీ ఉన్నతస్థలములలో యోనాతాను హతమాయెను.

2samoo 1:25 yuddharaMgamunaMdu balaaDhyulu paDiyunnaaru nee unnatasthalamulalO yOnaataanu hatamaayenu.

2సమూ 1:26 నా సహోదరుడా, యోనాతానా నీవు నాకు అతిమనోహరుడవై యుంటివి నీ నిమిత్తము నేను బహు శోకము నొందుచున్నాను నాయందు నీకున్న ప్రేమ బహు వింతైనది స్త్రీలు చూపు ప్రేమకంటెను అది అధికమైనది.

2samoo 1:26 naa sahOdaruDaa, yOnaataanaa neevu naaku atimanOharuDavai yuMTivi nee nimittamu naenu bahu SOkamu noMduchunnaanu naayaMdu neekunna praema bahu viMtainadi streelu choopu praemakaMTenu adi adhikamainadi.

2సమూ 1:27 అయ్యయ్యో బలాఢ్యులు పడిపోయిరి యుద్ధసన్నద్ధులు నశించిపోయిరి.

2samoo 1:27 ayyayyO balaaDhyulu paDipOyiri yuddhasannaddhulu naSiMchipOyiri.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 2

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 2:1 ఇది జరిగిన తరువాత యూదా పట్టణములలోనికి నేను పోదునా అని దావీదు యెహోవా యొద్ద విచారణ చేయగా పోవచ్చునని యెహోవా అతనికి సెలవిచ్చెను. నేను పోవలసిన స్థలమేదని దావీదు మనవి చేయగా హెబ్రోనుకు పొమ్మని ఆయన సెలవిచ్చెను.

2samoo 2:1 idi jarigina taruvaata yoodaa paTTaNamulalOniki naenu pOdunaa ani daaveedu yehOvaa yodda vichaaraNa chaeyagaa pOvachchunani yehOvaa ataniki selavichchenu. naenu pOvalasina sthalamaedani daaveedu manavi chaeyagaa hebrOnuku pommani aayana selavichchenu.

2సమూ 2:2 కాబట్టి యెజ్రెయేలీయురాలగు అహీనోయము, కర్మెలీయుడగు నాబాలునకు భార్యయైన అబీగయీలు అను తన యిద్దరు భార్యలను వెంటబెట్టుకొని దావీదు అక్కడికి పోయెను.

2samoo 2:2 kaabaTTi yejreyaeleeyuraalagu aheenOyamu, karmeleeyuDagu naabaalunaku bhaaryayaina abeegayeelu anu tana yiddaru bhaaryalanu veMTabeTTukoni daaveedu akkaDiki pOyenu.

2సమూ 2:3 మరియు దావీదు తనయొద్ద నున్నవారినందరిని వారి వారి యింటివారిని తోడుకొని వచ్చెను; వీరు హెబ్రోను గ్రామములలో కాపురముండిరి.

2samoo 2:3 mariyu daaveedu tanayodda nunnavaarinaMdarini vaari vaari yiMTivaarini tODukoni vachchenu; veeru hebrOnu graamamulalO kaapuramuMDiri.

2సమూ 2:4 అంతట యూదావారు అక్కడికి వచ్చి యూదావారిమీద రాజుగా దావీదునకు పట్టాభిషేకము చేసిరి.

2samoo 2:4 aMtaTa yoodaavaaru akkaDiki vachchi yoodaavaarimeeda raajugaa daaveedunaku paTTaabhishaekamu chaesiri.

2సమూ 2:5 సౌలును పాతిపెట్టినవారు యాబేష్గిలాదువారని దావీదు తెలిసికొని యాబేష్గిలాదువారియొద్దకు దూతలను పంపి మీరు ఉపకారము చూపి మీ యేలినవాడైన సౌలును పాతిపెట్టితిరి గనుక యెహోవా చేత మీరు ఆశీర్వచనము నొందుదురు గాక.

2samoo 2:5 saulunu paatipeTTinavaaru yaabaeshgilaaduvaarani daaveedu telisikoni yaabaeshgilaaduvaariyoddaku dootalanu paMpi meeru upakaaramu choopi mee yaelinavaaDaina saulunu paatipeTTitiri ganuka yehOvaa chaeta meeru aaSeervachanamu noMduduru gaaka.

2సమూ 2:6 యెహోవా మీకు కృపను సత్యస్వభావమును అగపరచును, నేనును మీరు చేసిన యీ క్రియనుబట్టి మీకు ప్రత్యుపకారము చేసెదను.

2samoo 2:6 yehOvaa meeku kRpanu satyasvabhaavamunu agaparachunu, naenunu meeru chaesina yee kriyanubaTTi meeku pratyupakaaramu chaesedanu.

2సమూ 2:7 మీ యజమానుడగు సౌలు మృతినొందెను గాని యూదావారు నాకు తమమీద రాజుగా పట్టాభిషేకము చేసియున్నారు గనుక మీరు ధైర్యము తెచ్చుకొని బలాఢ్యులై యుండుడని ఆజ్ఞనిచ్చెను.

2samoo 2:7 mee yajamaanuDagu saulu mRtinoMdenu gaani yoodaavaaru naaku tamameeda raajugaa paTTaabhishaekamu chaesiyunnaaru ganuka meeru dhairyamu techchukoni balaaDhyulai yuMDuDani aaj~nanichchenu.

2సమూ 2:8 నేరు కుమారుడగు అబ్నేరు అను సౌలుయొక్క సైన్యాధిపతి సౌలు కుమారుడగు ఇష్బోషెతును మహనయీమునకు తోడుకొనిపోయి,

2samoo 2:8 naeru kumaaruDagu abnaeru anu sauluyokka sainyaadhipati saulu kumaaruDagu ishbOshetunu mahanayeemunaku tODukonipOyi,

2సమూ 2:9 గిలాదువారిమీదను ఆషేరీయులమీదను యెజ్రెయేలుమీదను ఎఫ్రాయిమీయులమీదను బెన్యామీనీయులమీదను ఇశ్రాయేలు వారిమీదను రాజుగా అతనికి పట్టాభిషేకము చేసెను.

2samoo 2:9 gilaaduvaarimeedanu aashaereeyulameedanu yejreyaelumeedanu ephraayimeeyulameedanu benyaameeneeyulameedanu iSraayaelu vaarimeedanu raajugaa ataniki paTTaabhishaekamu chaesenu.

2సమూ 2:10 సౌలు కుమారుడగు ఇష్బోషెతు నలువదేండ్లవాడై యేలనారంభించి రెండు సంవత్సరములు పరిపాలించెను; అయితే యూదావారు దావీదు పక్షమున నుండిరి.

2samoo 2:10 saulu kumaaruDagu ishbOshetu naluvadaeMDlavaaDai yaelanaaraMbhiMchi reMDu saMvatsaramulu paripaaliMchenu; ayitae yoodaavaaru daaveedu pakshamuna nuMDiri.

2సమూ 2:11 దావీదు హెబ్రోనులో యూదావారిమీద ఏలినకాలమంతయు ఏడు సంవత్సరములు ఆరు మాసములు.

2samoo 2:11 daaveedu hebrOnulO yoodaavaarimeeda aelinakaalamaMtayu aeDu saMvatsaramulu aaru maasamulu.

2సమూ 2:12 అంతలో నేరు కుమారుడగు అబ్నేరును సౌలు కుమారుడగు ఇష్బోషెతు సేవకులును మహనయీములోనుండి బయలుదేరి గిబియోనునకు రాగా

2samoo 2:12 aMtalO naeru kumaaruDagu abnaerunu saulu kumaaruDagu ishbOshetu saevakulunu mahanayeemulOnuMDi bayaludaeri gibiyOnunaku raagaa

2సమూ 2:13 సెరూయా కుమారుడగు యోవాబును దావీదు సేవకులును బయలుదేరి వారి నెదిరించుటకై గిబియోను కొలనునకు వచ్చిరి. వీరు కొలనునకు ఈ తట్టునను వారు కొలనునకు ఆ తట్టునను దిగియుండగా

2samoo 2:13 serooyaa kumaaruDagu yOvaabunu daaveedu saevakulunu bayaludaeri vaari nediriMchuTakai gibiyOnu kolanunaku vachchiri. veeru kolanunaku ee taTTunanu vaaru kolanunaku aa taTTunanu digiyuMDagaa

2సమూ 2:14 అబ్నేరు లేచి మన యెదుట యౌవనులు మల్లచేష్టలు చేయుదురా అని యోవాబుతో అనగా యోవాబువారు చేయవచ్చుననెను.

2samoo 2:14 abnaeru laechi mana yeduTa yauvanulu mallachaeshTalu chaeyuduraa ani yOvaabutO anagaa yOvaabuvaaru chaeyavachchunanenu.

2సమూ 2:15 లెక్కకు సరిగా సౌలు కుమారుడగు ఇష్బోషెతు సంబంధులైన పన్నిద్దరు మంది బెన్యామీనీయులును దావీదు సేవకులలో పన్నిద్దరు మందియును లేచి మధ్య నిలిచిరి.

2samoo 2:15 lekkaku sarigaa saulu kumaaruDagu ishbOshetu saMbaMdhulaina panniddaru maMdi benyaameeneeyulunu daaveedu saevakulalO panniddaru maMdiyunu laechi madhya nilichiri.

2సమూ 2:16 ఒక్కొక్కడు తన దగ్గరనున్న వాని తల పట్టుకొని వాని ప్రక్కను కత్తి పొడవగా అందరు తటాలున పడిరి. అందువలన హెల్కత్హన్సూరీమని1 ఆ స్థలమునకు పేరు పెట్టబడెను. అది గిబియోనునకు సమీపము.

2samoo 2:16 okkokkaDu tana daggaranunna vaani tala paTTukoni vaani prakkanu katti poDavagaa aMdaru taTaaluna paDiri. aMduvalana helkathansooreemani1 aa sthalamunaku paeru peTTabaDenu. adi gibiyOnunaku sameepamu.

2సమూ 2:17 తరువాత ఆ దినమున ఘోర యుద్ధము జరుగగా అబ్నేరును ఇశ్రాయేలువారును దావీదు సేవకుల యెదుట నిలువలేక పారిపోయిరి.

2samoo 2:17 taruvaata aa dinamuna ghOra yuddhamu jarugagaa abnaerunu iSraayaeluvaarunu daaveedu saevakula yeduTa niluvalaeka paaripOyiri.

2సమూ 2:18 సెరూయా ముగ్గురు కుమారులగు యోవాబును అబీషైయును అశాహేలును అచ్చట నుండిరి. అశాహేలు అడవిలేడియంత తేలికగా పరుగెత్తగలవాడు గనుక

2samoo 2:18 serooyaa mugguru kumaarulagu yOvaabunu abeeshaiyunu aSaahaelunu achchaTa nuMDiri. aSaahaelu aDavilaeDiyaMta taelikagaa parugettagalavaaDu ganuka

2సమూ 2:19 అతడు కుడితట్టయినను ఎడమతట్టయినను తిరుగక అబ్నేరును తరుముచుండగా

2samoo 2:19 ataDu kuDitaTTayinanu eDamataTTayinanu tirugaka abnaerunu tarumuchuMDagaa

2సమూ 2:20 అబ్నేరు వెనుకకు తిరిగి నీవు అశాహేలువా అని అతనిని నడుగగా అతడు నేను అశాహేలునే యనెను.

2samoo 2:20 abnaeru venukaku tirigi neevu aSaahaeluvaa ani atanini naDugagaa ataDu naenu aSaahaelunae yanenu.

2సమూ 2:21 నీవు కుడికైనను ఎడమకైనను తిరిగి యౌవనస్థులలో ఒకని కలిసికొని వాని ఆయుధములను పట్టుకొమ్ము అని అబ్నేరు అతనితో చెప్పినను, అశాహేలు ఈ తట్టయినను ఆ తట్టయినను తిరుగక అతని తరుమగా

2samoo 2:21 neevu kuDikainanu eDamakainanu tirigi yauvanasthulalO okani kalisikoni vaani aayudhamulanu paTTukommu ani abnaeru atanitO cheppinanu, aSaahaelu ee taTTayinanu aa taTTayinanu tirugaka atani tarumagaa

2సమూ 2:22 అబ్నేరు నన్ను తరుముట మాని తొలగిపొమ్ము, నేను నిన్ను నేలకు కొట్టి చంపినయెడల నీ సహోదరుడగు యోవాబు ముందు నేనెట్లు తలనెత్తుకొనగలననెను.

2samoo 2:22 abnaeru nannu tarumuTa maani tolagipommu, naenu ninnu naelaku koTTi chaMpinayeDala nee sahOdaruDagu yOvaabu muMdu naeneTlu talanettukonagalananenu.

2సమూ 2:23 అతడు నేను తొలగననగా, అబ్నేరు ఈటె మడమతో అతని కడుపులో పొడిచినందున యీటె అతని వెనుకకు వచ్చెను కనుక అతడు అచ్చటనే పడి చచ్చెను. అశాహేలు పడి చచ్చిన స్థలమునకు వచ్చినవారందరు నిలువబడిరి గాని

2samoo 2:23 ataDu naenu tolagananagaa, abnaeru eeTe maDamatO atani kaDupulO poDichinaMduna yeeTe atani venukaku vachchenu kanuka ataDu achchaTanae paDi chachchenu. aSaahaelu paDi chachchina sthalamunaku vachchinavaaraMdaru niluvabaDiri gaani

2సమూ 2:24 యోవాబును అబీషైయును అబ్నేరును తరుముచు గిబియోనను అరణ్యమార్గములోని గీహ యెదుటి అమ్మాయను కొండకు వచ్చిరి; అంతలో సూర్యుడు అస్తమించెను.

2samoo 2:24 yOvaabunu abeeshaiyunu abnaerunu tarumuchu gibiyOnanu araNyamaargamulOni geeha yeduTi ammaayanu koMDaku vachchiri; aMtalO sooryuDu astamiMchenu.

2సమూ 2:25 బెన్యామీనీయులు అబ్నేరుతో గుంపుగా కూడుకొని, ఒక కొండమీద నిలువగా

2samoo 2:25 benyaameeneeyulu abnaerutO guMpugaa kooDukoni, oka koMDameeda niluvagaa

2సమూ 2:26 అబ్నేరు కేకవేసి కత్తి చిరకాలము భక్షించునా? అది తుదకు ద్వేషమునకే హేతువగునని నీవెరుగుదువు గదా; తమ సహోదరులను తరుమవద్దని నీవెంతవరకు జనులకు ఆజ్ఞ ఇయ్యక యుందువని యోవాబుతో అనెను.

2samoo 2:26 abnaeru kaekavaesi katti chirakaalamu bhakshiMchunaa? adi tudaku dvaeshamunakae haetuvagunani neeveruguduvu gadaa; tama sahOdarulanu tarumavaddani neeveMtavaraku janulaku aaj~na iyyaka yuMduvani yOvaabutO anenu.

2సమూ 2:27 అందుకు యోవాబు దేవుని జీవముతోడు జగడమునకు నీవు వారిని పిలువక యుండినయెడల జనులందరు తమ సహోదరులను తరుమక ఉదయముననే తిరిగిపోయి యుందురని చెప్పి

2samoo 2:27 aMduku yOvaabu daevuni jeevamutODu jagaDamunaku neevu vaarini piluvaka yuMDinayeDala janulaMdaru tama sahOdarulanu tarumaka udayamunanae tirigipOyi yuMdurani cheppi

2సమూ 2:28 బాకా ఊదగా జనులందరు నిలిచి, ఇశ్రాయేలువారిని తరుముటయు వారితో యుద్ధము చేయుటయు మానిరి.

2samoo 2:28 baakaa oodagaa janulaMdaru nilichi, iSraayaeluvaarini tarumuTayu vaaritO yuddhamu chaeyuTayu maaniri.

2సమూ 2:29 అబ్నేరును అతనివారును ఆ రాత్రి అంత మైదానము గుండ ప్రయాణము చేసి యొర్దానునది దాటి బిత్రోను మార్గమున మహనయీమునకు వచ్చిరి.

2samoo 2:29 abnaerunu atanivaarunu aa raatri aMta maidaanamu guMDa prayaaNamu chaesi yordaanunadi daaTi bitrOnu maargamuna mahanayeemunaku vachchiri.

2సమూ 2:30 యోవాబు అబ్నేరును తరుముట మాని తిరిగివచ్చి జనులను సమకూర్చి లెక్కచూడగా దావీదు సేవకులలో అశాహేలు గాక పందొమ్మండుగురు లేకపోయిరి.

2samoo 2:30 yOvaabu abnaerunu tarumuTa maani tirigivachchi janulanu samakoorchi lekkachooDagaa daaveedu saevakulalO aSaahaelu gaaka paMdommaMDuguru laekapOyiri.

2సమూ 2:31 అయితే దావీదు సేవకులు బెన్యామీనీయులలోను అబ్నేరు జనులలోను మూడువందల అరువది మందిని హతము చేసిరి.

2samoo 2:31 ayitae daaveedu saevakulu benyaameeneeyulalOnu abnaeru janulalOnu mooDuvaMdala aruvadi maMdini hatamu chaesiri.

2సమూ 2:32 జనులు అశాహేలును ఎత్తికొనిపోయి బేత్లెహేములోనున్న అతని తండ్రి సమాధియందు పాతిపెట్టిరి. తరువాత యోవాబును అతనివారును రాత్రి అంతయు నడిచి తెల్లవారు సమయమున హెబ్రోనునకు వచ్చిరి.

2samoo 2:32 janulu aSaahaelunu ettikonipOyi baetlehaemulOnunna atani taMDri samaadhiyaMdu paatipeTTiri. taruvaata yOvaabunu atanivaarunu raatri aMtayu naDichi tellavaaru samayamuna hebrOnunaku vachchiri.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 3

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 3:1 సౌలు కుటుంబికులకును దావీదు కుటుంబికులకును బహుకాలము యుద్ధము జరుగగా దావీదు అంతకంతకు ప్రబలెను; సౌలు కుటుంబము అంతకంతకు నీరసిల్లెను.

2samoo 3:1 saulu kuTuMbikulakunu daaveedu kuTuMbikulakunu bahukaalamu yuddhamu jarugagaa daaveedu aMtakaMtaku prabalenu; saulu kuTuMbamu aMtakaMtaku neerasillenu.

2సమూ 3:2 హెబ్రోనులో దావీదునకు పుట్టిన కుమారులెవరనగా, అమ్నోను అను అతని జ్యేష్ఠపుత్రుడు యెజ్రెయేలీయురాలగు అహీనోయమువలన పుట్టెను.

2samoo 3:2 hebrOnulO daaveedunaku puTTina kumaarulevaranagaa, amnOnu anu atani jyaeshThaputruDu yejreyaeleeyuraalagu aheenOyamuvalana puTTenu.

2సమూ 3:3 కిల్యాబు అను రెండవవాడు కర్మెలీయుడగు నాబాలు భార్యయైన అబీగయీలు వలన పుట్టెను. మూడవవాడైన అబ్షాలోము గెషూరు రాజగు తల్మయి కుమార్తెయగు మయకావలన పుట్టెను.

2samoo 3:3 kilyaabu anu reMDavavaaDu karmeleeyuDagu naabaalu bhaaryayaina abeegayeelu valana puTTenu. mooDavavaaDaina abshaalOmu geshooru raajagu talmayi kumaarteyagu mayakaavalana puTTenu.

2సమూ 3:4 నాలుగవవాడగు అదోనీయా హగ్గీతువలన పుట్టెను. అయిదవవాడగు షెఫట్య అబీటలువలన పుట్టెను.

2samoo 3:4 naalugavavaaDagu adOneeyaa haggeetuvalana puTTenu. ayidavavaaDagu shephaTya abeeTaluvalana puTTenu.

2సమూ 3:5 ఆరవవాడగు ఇత్రెయాము దావీదునకు భార్యయగు ఎగ్లావలన పుట్టెను. వీరు హెబ్రోనులో దావీదునకు పుట్టిన కుమారులు.

2samoo 3:5 aaravavaaDagu itreyaamu daaveedunaku bhaaryayagu eglaavalana puTTenu. veeru hebrOnulO daaveedunaku puTTina kumaarulu.

2సమూ 3:6 సౌలు కుటుంబికులకును దావీదు కుటుంబికులకును యుద్ధము జరుగుచుండగా అబ్నేరు సౌలు కుటుంబికులకు బహు సహాయము చేసెను.

2samoo 3:6 saulu kuTuMbikulakunu daaveedu kuTuMbikulakunu yuddhamu jaruguchuMDagaa abnaeru saulu kuTuMbikulaku bahu sahaayamu chaesenu.

2సమూ 3:7 అయ్యా కుమార్తెయైన రిస్పా యను ఒక ఉపపత్ని సౌలుకుండెను నా తండ్రికి ఉపపత్నియగు దానిని నీవెందుకు కూడితివని ఇష్బోషెతు అబ్నేరును అడుగగా

2samoo 3:7 ayyaa kumaarteyaina rispaa yanu oka upapatni saulukuMDenu naa taMDriki upapatniyagu daanini neeveMduku kooDitivani ishbOshetu abnaerunu aDugagaa

2సమూ 3:8 అబ్నేరును ఇష్బోషెతు అడిగిన మాటకు బహుగా కోపగించుకొని నిన్ను దావీదు చేతి కప్పగింపక నీ తండ్రియైన సౌలు ఇంటివారికిని అతని సహోదరులకును అతని స్నేహితులకును ఈవేళ ఉపకారము చేసిన నన్ను యూదావారికి చేరిన కుక్కతో సమానునిగాచేసి యీ దినమున ఒక స్త్రీనిబట్టి నామీద నేరము మోపుదువా?

2samoo 3:8 abnaerunu ishbOshetu aDigina maaTaku bahugaa kOpagiMchukoni ninnu daaveedu chaeti kappagiMpaka nee taMDriyaina saulu iMTivaarikini atani sahOdarulakunu atani snaehitulakunu eevaeLa upakaaramu chaesina nannu yoodaavaariki chaerina kukkatO samaanunigaachaesi yee dinamuna oka streenibaTTi naameeda naeramu mOpuduvaa?

2సమూ 3:9 యెహోవా దావీదునకు ప్రమాణము చేసిన దానిని అతని పక్షమున నేను నెరవేర్చనియెడల

2samoo 3:9 yehOvaa daaveedunaku pramaaNamu chaesina daanini atani pakshamuna naenu neravaerchaniyeDala

2సమూ 3:10 దేవుడు నాకు గొప్ప అపాయము కలుగజేయును గాక; సౌలు ఇంటివారి వశము కాకుండ రాజ్యమును తప్పించి దాను మొదలుకొని బెయేర్షబావరకు దావీదు సింహాసనమును ఇశ్రాయేలువారిమీదను యూదావారి మీదను నేను స్థిరపరచెదననెను.

2samoo 3:10 daevuDu naaku goppa apaayamu kalugajaeyunu gaaka; saulu iMTivaari vaSamu kaakuMDa raajyamunu tappiMchi daanu modalukoni beyaershabaavaraku daaveedu siMhaasanamunu iSraayaeluvaarimeedanu yoodaavaari meedanu naenu sthiraparachedananenu.

2సమూ 3:11 కావున ఇష్బోషెతు అబ్నేరునకు భయపడి యిక ఏ మాటయు పలుకలేక పోయెను.

2samoo 3:11 kaavuna ishbOshetu abnaerunaku bhayapaDi yika ae maaTayu palukalaeka pOyenu.

2సమూ 3:12 అబ్నేరు తన తరపున దావీదునొద్దకు దూతలను పంపి ఈ దేశము ఎవరిది? నీవు నాతో నిబంధన చేసినయెడల నేను నీకు సహాయము చేసి, ఇశ్రాయేలు వారినందరిని నీ తట్టు త్రిప్పెదనని వర్తమానము పంపగా దావీదు మంచిది; నేను నీతో నిబంధన చేసెదను.

2samoo 3:12 abnaeru tana tarapuna daaveedunoddaku dootalanu paMpi ee daeSamu evaridi? neevu naatO nibaMdhana chaesinayeDala naenu neeku sahaayamu chaesi, iSraayaelu vaarinaMdarini nee taTTu trippedanani vartamaanamu paMpagaa daaveedu maMchidi; naenu neetO nibaMdhana chaesedanu.

2సమూ 3:13 అయితే నీవు ఒకపని చేయవలెను; దర్శనమునకు వచ్చునప్పుడు సౌలు కుమార్తెయగు మీకాలును నాయొద్దకు తోడుకొని రావలెను; లేదా నీకు దర్శనము దొరకదనెను.

2samoo 3:13 ayitae neevu okapani chaeyavalenu; darSanamunaku vachchunappuDu saulu kumaarteyagu meekaalunu naayoddaku tODukoni raavalenu; laedaa neeku darSanamu dorakadanenu.

2సమూ 3:14 మరియు దావీదు సౌలు కుమారుడగు ఇష్బోషెతునొద్దకు దూతలను పంపి ఫిలిష్తీయులలో నూరుమంది ముందోళ్లను తెచ్చి నేను పెండ్లిచేసికొనిన మీకాలును నాకప్పగింపుమని చెప్పుడనగా

2samoo 3:14 mariyu daaveedu saulu kumaaruDagu ishbOshetunoddaku dootalanu paMpi philishteeyulalO noorumaMdi muMdOLlanu techchi naenu peMDlichaesikonina meekaalunu naakappagiMpumani cheppuDanagaa

2సమూ 3:15 ఇష్బోషెతు దూతను పంపి, లాయీషు కుమారుడగు పల్తీయేలు అను దాని పెనిమిటియొద్దనుండి మీకాలును పిలువనంపెను.

2samoo 3:15 ishbOshetu dootanu paMpi, laayeeshu kumaaruDagu palteeyaelu anu daani penimiTiyoddanuMDi meekaalunu piluvanaMpenu.

2సమూ 3:16 దాని పెనిమిటి బహూరీమువరకు దాని వెనుక ఏడ్చుచు రాగా అబ్నేరు నీవు తిరిగి పొమ్మనెను గనుక అతడు వెళ్లిపోయెను.

2samoo 3:16 daani penimiTi bahooreemuvaraku daani venuka aeDchuchu raagaa abnaeru neevu tirigi pommanenu ganuka ataDu veLlipOyenu.

2సమూ 3:17 అంతలో అబ్నేరు ఇశ్రాయేలు వారి పెద్దలను పిలిపించి దావీదు మిమ్మును ఏలవలెనని మీరు ఇంతకు మునుపు కోరితిరి గదా

2samoo 3:17 aMtalO abnaeru iSraayaelu vaari peddalanu pilipiMchi daaveedu mimmunu aelavalenani meeru iMtaku munupu kOritiri gadaa

2సమూ 3:18 నా సేవకుడైన దావీదుచేత నా జనులగు ఇశ్రాయేలీయులను ఫిలిష్తీయుల చేతిలోనుండియు, వారి శత్రువులందరి చేతిలోనుండియు విమోచించెదనని యెహోవా దావీదునుగూర్చి సెలవిచ్చియున్నాడు గనుక మీ కోరిక నెరవేర్చుకొనుడని వారితో చెప్పెను.

2samoo 3:18 naa saevakuDaina daaveeduchaeta naa janulagu iSraayaeleeyulanu philishteeyula chaetilOnuMDiyu, vaari SatruvulaMdari chaetilOnuMDiyu vimOchiMchedanani yehOvaa daaveedunugoorchi selavichchiyunnaaDu ganuka mee kOrika neravaerchukonuDani vaaritO cheppenu.

2సమూ 3:19 మరియు అబ్నేరు బెన్యామీనీయులతో ఆలాగున మాటలాడిన తరువాత హెబ్రోనునకు వచ్చి ఇశ్రాయేలువారి దృష్టికిని బెన్యామీనీయులందరి దృష్టికిని ప్రయోజనమైన దానిని దావీదునకు పూర్తిగా తెలియచేసెను.

2samoo 3:19 mariyu abnaeru benyaameeneeyulatO aalaaguna maaTalaaDina taruvaata hebrOnunaku vachchi iSraayaeluvaari dRshTikini benyaameeneeyulaMdari dRshTikini prayOjanamaina daanini daaveedunaku poortigaa teliyachaesenu.

2సమూ 3:20 అందు నిమిత్తమై అబ్నేరు ఇరువదిమందిని వెంటబెట్టుకొని హెబ్రోనులోనున్న దావీదునొద్దకు రాగా దావీదు అబ్నేరుకును అతని వారికిని విందు చేయించెను.

2samoo 3:20 aMdu nimittamai abnaeru iruvadimaMdini veMTabeTTukoni hebrOnulOnunna daaveedunoddaku raagaa daaveedu abnaerukunu atani vaarikini viMdu chaeyiMchenu.

2సమూ 3:21 అంతట అబ్నేరు నేను పోయి ఇశ్రాయేలువారినందరిని నా యేలినవాడవగు నీ పక్షమున సమకూర్చి, వారు నీతో నిబంధనచేయునట్లును, నీ చిత్తానుసారముగా నీవు రాజరికము వహించి కోరినదాని అంతటిమీద ఏలునట్లును చేయుదునని దావీదుతో చెప్పి దావీదునొద్ద సెలవు పుచ్చుకొని సమాధానముగా వెళ్లిపోయెను.

2samoo 3:21 aMtaTa abnaeru naenu pOyi iSraayaeluvaarinaMdarini naa yaelinavaaDavagu nee pakshamuna samakoorchi, vaaru neetO nibaMdhanachaeyunaTlunu, nee chittaanusaaramugaa neevu raajarikamu vahiMchi kOrinadaani aMtaTimeeda aelunaTlunu chaeyudunani daaveedutO cheppi daaveedunodda selavu puchchukoni samaadhaanamugaa veLlipOyenu.

2సమూ 3:22 పిమ్మట దావీదు సేవకులును యోవాబును బందిపోటునుండి బహు విస్తారమైన దోపుడు సొమ్ము తీసికొనిరాగా అబ్నేరు హెబ్రోనులో దావీదునొద్ద లేకపోయెను, దావీదు అతనికి సెలవిచ్చియున్నందున అతడు సమాధానముగా వెళ్లిపోయి యుండెను.

2samoo 3:22 pimmaTa daaveedu saevakulunu yOvaabunu baMdipOTunuMDi bahu vistaaramaina dOpuDu sommu teesikoniraagaa abnaeru hebrOnulO daaveedunodda laekapOyenu, daaveedu ataniki selavichchiyunnaMduna ataDu samaadhaanamugaa veLlipOyi yuMDenu.

2సమూ 3:23 అయితే యోవాబును అతనియొద్దనున్న సైన్యమును వచ్చినప్పుడు నేరు కుమారుడగు అబ్నేరు రాజునొద్దకు వచ్చెననియు, రాజు అతనికి సెలవిచ్చి పంపెననియు, అతడు సమాధానముగా వెళ్లిపోయెననియు తెలిసికొని

2samoo 3:23 ayitae yOvaabunu ataniyoddanunna sainyamunu vachchinappuDu naeru kumaaruDagu abnaeru raajunoddaku vachchenaniyu, raaju ataniki selavichchi paMpenaniyu, ataDu samaadhaanamugaa veLlipOyenaniyu telisikoni

2సమూ 3:24 యోవాబు రాజునొద్దకు వచ్చి చిత్తగించుము, నీవు ఏమి చేసితివి? అబ్నేరు నీయొద్దకు వచ్చినప్పుడు నీవెందుకు అతనికి సెలవిచ్చి పంపివేసితివి?

2samoo 3:24 yOvaabu raajunoddaku vachchi chittagiMchumu, neevu aemi chaesitivi? abnaeru neeyoddaku vachchinappuDu neeveMduku ataniki selavichchi paMpivaesitivi?

2సమూ 3:25 నేరు కుమారుడగు అబ్నేరును నీవెరుగవా? నిన్ను మోసపుచ్చి నీ రాకపోకలన్నిటిని నీవు చేయు సమస్తమును తెలిసికొనుటకై అతడు వచ్చెనని చెప్పి

2samoo 3:25 naeru kumaaruDagu abnaerunu neeverugavaa? ninnu mOsapuchchi nee raakapOkalanniTini neevu chaeyu samastamunu telisikonuTakai ataDu vachchenani cheppi

2సమూ 3:26 దావీదునొద్దనుండి బయలువెడలి అబ్నేరును పిలుచుటకై దూతలను పంపెను. వారు పోయి సిరా యను బావిదగ్గరనుండి అతనిని తోడుకొని వచ్చిరి; అతడు వచ్చిన సంగతి దావీదునకు తెలియకయుండెను.

2samoo 3:26 daaveedunoddanuMDi bayaluveDali abnaerunu piluchuTakai dootalanu paMpenu. vaaru pOyi siraa yanu baavidaggaranuMDi atanini tODukoni vachchiri; ataDu vachchina saMgati daaveedunaku teliyakayuMDenu.

2సమూ 3:27 అబ్నేరు తిరిగి హెబ్రోనునకు వచ్చినప్పుడు సంగతి యెవరికి వినబడకుండ గుమ్మము నడుమ ఏకాంతముగా అతనితో మాటలాడవలెనని యోవాబు అతని పిలిచి, తన సహోదరుడగు అశాహేలు ప్రాణము తీసినందుకై అతనిని కడుపులో పొడువగా అతడు చచ్చెను.

2samoo 3:27 abnaeru tirigi hebrOnunaku vachchinappuDu saMgati yevariki vinabaDakuMDa gummamu naDuma aekaaMtamugaa atanitO maaTalaaDavalenani yOvaabu atani pilichi, tana sahOdaruDagu aSaahaelu praaNamu teesinaMdukai atanini kaDupulO poDuvagaa ataDu chachchenu.

2సమూ 3:28 ఆ తరువాత ఈ సమాచారము దావీదునకు వినబడినప్పుడు అతడు అనుకొనిన దేమనగా నేనును నా రాజ్యమును నేరు కుమారుడగు అబ్నేరు ప్రాణము తీయుట విషయములో యెహోవా సన్నిధిని ఎప్పటికిని నిరపరాధులమే.

2samoo 3:28 aa taruvaata ee samaachaaramu daaveedunaku vinabaDinappuDu ataDu anukonina daemanagaa naenunu naa raajyamunu naeru kumaaruDagu abnaeru praaNamu teeyuTa vishayamulO yehOvaa sannidhini eppaTikini niraparaadhulamae.

2సమూ 3:29 ఈ దోషము యోవాబుమీదను అతని తండ్రికి పుట్టిన వారందరిమీదను మోపబడునుగాక. యోవాబు ఇంటివారిలో స్రావముగలవాడైనను కుష్ఠరోగియైనను కఱ్ఱపట్టుకొని నడుచువాడైనను ఖడ్గముచేత కూలువాడైనను ఆహారము లేనివాడైనను ఉండకపోడుగాక అనెను.

2samoo 3:29 ee dOshamu yOvaabumeedanu atani taMDriki puTTina vaaraMdarimeedanu mOpabaDunugaaka. yOvaabu iMTivaarilO sraavamugalavaaDainanu kushTharOgiyainanu ka~r~rapaTTukoni naDuchuvaaDainanu khaDgamuchaeta kooluvaaDainanu aahaaramu laenivaaDainanu uMDakapODugaaka anenu.

2సమూ 3:30 ఆలాగున యోవాబును అతని సహోదరుడైన అబీషైయును, అబ్నేరు గిబియోను యుద్ధమందు తమ సహోదరుడైన అశాహేలును చంపిన దానినిబట్టి అతని చంపిరి.

2samoo 3:30 aalaaguna yOvaabunu atani sahOdaruDaina abeeshaiyunu, abnaeru gibiyOnu yuddhamaMdu tama sahOdaruDaina aSaahaelunu chaMpina daaninibaTTi atani chaMpiri.

2సమూ 3:31 దావీదుమీ బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకొని అబ్నేరు శవమునకు ముందు నడుచుచు ప్రలాపము చేయుడని యోవాబునకును అతనితోనున్న వారికందరికిని ఆజ్ఞ ఇచ్చెను.

2samoo 3:31 daaveedumee baTTalu chiMpukoni gOnepaTTa kaTTukoni abnaeru Savamunaku muMdu naDuchuchu pralaapamu chaeyuDani yOvaabunakunu atanitOnunna vaarikaMdarikini aaj~na ichchenu.

2సమూ 3:32 రాజును స్వయముగా పాడెవెంట నడిచెను. వారు అబ్నేరును హెబ్రోనులో పాతిపెట్టగా రాజు అబ్నేరు సమాధిదగ్గర ఎలుగెత్తి యేడ్చెను, జనులందరును ఏడ్చిరి.

2samoo 3:32 raajunu svayamugaa paaDeveMTa naDichenu. vaaru abnaerunu hebrOnulO paatipeTTagaa raaju abnaeru samaadhidaggara elugetti yaeDchenu, janulaMdarunu aeDchiri.

2సమూ 3:33 మరియు రాజు అబ్నేరునుగూర్చి శోకకీర్తన యొకటి కట్టెను.

2samoo 3:33 mariyu raaju abnaerunugoorchi SOkakeertana yokaTi kaTTenu.

2సమూ 3:34 ఎట్లనగా అబ్నేరూ నీచుడొకడు చచ్చునట్లుగా నీవు చావతగునా?నీచేతులకు కట్లు లేకుండగను నీ కాళ్లకు సంకెళ్లు వేయబడకుండగను దోషకారి యెదుట ఒకడు పడునట్లు నీవు పడితివే రాజు ఈలాగున కీర్తన యెత్తి పాడగా జనులందరు విని మరి యెక్కువగా ఏడ్చిరి.

2samoo 3:34 eTlanagaa abnaeroo neechuDokaDu chachchunaTlugaa neevu chaavatagunaa?neechaetulaku kaTlu laekuMDaganu nee kaaLlaku saMkeLlu vaeyabaDakuMDaganu dOshakaari yeduTa okaDu paDunaTlu neevu paDitivae raaju eelaaguna keertana yetti paaDagaa janulaMdaru vini mari yekkuvagaa aeDchiri.

2సమూ 3:35 ఇంక వెలుగున్నప్పుడు జనులు దావీదునొద్దకు వచ్చి భోజనము చేయుమని అతనిని బతిమాలగా దావీదు ప్రమాణము చేసి సూర్యుడు అస్తమించకమునుపు ఆహారమేమైనను నేను రుచి చూచినయెడల దేవుడు నాకు గొప్ప అపాయము కలుగజేయునుగాకనెను.

2samoo 3:35 iMka velugunnappuDu janulu daaveedunoddaku vachchi bhOjanamu chaeyumani atanini batimaalagaa daaveedu pramaaNamu chaesi sooryuDu astamiMchakamunupu aahaaramaemainanu naenu ruchi choochinayeDala daevuDu naaku goppa apaayamu kalugajaeyunugaakanenu.

2సమూ 3:36 జనులందరు ఆ సంగతి గ్రహించినప్పుడు సంతోషించిరి; రాజు చేయునదంతయు జనులందరి దృష్టికి అనుకూలమైనట్లు అదియు వారి దృష్టికి అనుకూలమాయెను.

2samoo 3:36 janulaMdaru aa saMgati grahiMchinappuDu saMtOshiMchiri; raaju chaeyunadaMtayu janulaMdari dRshTiki anukoolamainaTlu adiyu vaari dRshTiki anukoolamaayenu.

2సమూ 3:37 నేరు కుమారుడైన అబ్నేరును చంపుట రాజు ప్రేరేపణవలన నైనది కాదని ఆ దినమున జనులందరికిని ఇశ్రాయేలు వారికందరికిని తెలియబడెను.

2samoo 3:37 naeru kumaaruDaina abnaerunu chaMpuTa raaju praeraepaNavalana nainadi kaadani aa dinamuna janulaMdarikini iSraayaelu vaarikaMdarikini teliyabaDenu.

2సమూ 3:38 పిమ్మట రాజు తన సేవకులను పిలిచి వారితో ఈలాగు సెలవిచ్చెను నేటిదినమున పడిపోయినవాడు ఇశ్రాయేలువారిలో ప్రధానుడనియు పెద్దలలో ఒకడనియు మీకు తెలిసేయున్నది.

2samoo 3:38 pimmaTa raaju tana saevakulanu pilichi vaaritO eelaagu selavichchenu naeTidinamuna paDipOyinavaaDu iSraayaeluvaarilO pradhaanuDaniyu peddalalO okaDaniyu meeku telisaeyunnadi.

2సమూ 3:39 పట్టాభిషేకము నొందినవాడనైనను, నేడు నేను బలహీనుడనైతిని. సెరూయా కుమారులైన యీ మనుష్యులు నా కంటె బలము గలవారు, అతడు జరిగించిన దుష్క్రియనుబట్టి యెహోవా కీడుచేసినవానికి ప్రతికీడు చేయునుగాక.

2samoo 3:39 paTTaabhishaekamu noMdinavaaDanainanu, naeDu naenu balaheenuDanaitini. serooyaa kumaarulaina yee manushyulu naa kaMTe balamu galavaaru, ataDu jarigiMchina dushkriyanubaTTi yehOvaa keeDuchaesinavaaniki pratikeeDu chaeyunugaaka.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 4

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 4:1 హెబ్రోనులో అబ్నేరు చనిపోయెనను సంగతి సౌలు కుమారుడు విని అధైర్యపడెను, ఇశ్రాయేలు వారికందరికి ఏమియు తోచకయుండెను.

2samoo 4:1 hebrOnulO abnaeru chanipOyenanu saMgati saulu kumaaruDu vini adhairyapaDenu, iSraayaelu vaarikaMdariki aemiyu tOchakayuMDenu.

2సమూ 4:2 సౌలు కుమారునికి సైన్యాధిపతులుండిరి; వారిలో ఒకని పేరు బయనా, రెండవవానిపేరు రేకాబు; వీరు బెన్యామీనీయులకు చేరిన బెయేరోతీయుడగు రిమ్మోను కుమారులు. బెయే రోతుకూడను బెన్యామీనీయుల దేశములో చేరినదని యెంచబడెను.

2samoo 4:2 saulu kumaaruniki sainyaadhipatuluMDiri; vaarilO okani paeru bayanaa, reMDavavaanipaeru raekaabu; veeru benyaameeneeyulaku chaerina beyaerOteeyuDagu rimmOnu kumaarulu. beyae rOtukooDanu benyaameeneeyula daeSamulO chaerinadani yeMchabaDenu.

2సమూ 4:3 అయితే బెయేరోతీయులు గిత్తయీమునకు పారిపోయి నేటివరకు అక్కడి కాపురస్థులైయున్నారు.

2samoo 4:3 ayitae beyaerOteeyulu gittayeemunaku paaripOyi naeTivaraku akkaDi kaapurasthulaiyunnaaru.

2సమూ 4:4 సౌలు కుమారుడగు యోనాతానునకు కుంటివాడగు కుమారుడు ఒకడుండెను. యెజ్రెయేలునుండి సౌలును గురించియు యోనాతానును గురించియు వర్తమానము వచ్చినప్పుడు వాడు అయిదేండ్లవాడు; వాని దాది వానిని ఎత్తికొని పరుగు పరుగున పారిపోగా వాడు పడి కుంటివాడాయెను. వాని పేరు మెఫీబోషెతు.

2samoo 4:4 saulu kumaaruDagu yOnaataanunaku kuMTivaaDagu kumaaruDu okaDuMDenu. yejreyaelunuMDi saulunu guriMchiyu yOnaataanunu guriMchiyu vartamaanamu vachchinappuDu vaaDu ayidaeMDlavaaDu; vaani daadi vaanini ettikoni parugu paruguna paaripOgaa vaaDu paDi kuMTivaaDaayenu. vaani paeru mepheebOshetu.

2సమూ 4:5 రిమ్మోను కుమారులగు రేకాబును బయనాయును మంచి యెండవేళ బయలుదేరి మధ్యాహ్నకాలమున ఇష్బోషెతు మంచముమీద పండుకొనియుండగా అతని యింటికి వచ్చిరి.

2samoo 4:5 rimmOnu kumaarulagu raekaabunu bayanaayunu maMchi yeMDavaeLa bayaludaeri madhyaahnakaalamuna ishbOshetu maMchamumeeda paMDukoniyuMDagaa atani yiMTiki vachchiri.

2సమూ 4:6 గోధుమలు తెచ్చెదమని వేషము వేసికొని వారు ఇంటిలో చొచ్చి, ఇష్బోషెతు పడకటింట మంచము మీద పరుండియుండగా అతనిని కడుపులో పొడిచి తప్పించుకొనిపోయిరి.

2samoo 4:6 gOdhumalu techchedamani vaeshamu vaesikoni vaaru iMTilO chochchi, ishbOshetu paDakaTiMTa maMchamu meeda paruMDiyuMDagaa atanini kaDupulO poDichi tappiMchukonipOyiri.

2సమూ 4:7 వారతని పొడిచి చంపి అతని తలను ఛేదించి దానిని తీసికొని రాత్రి అంతయు మైదానములో బడి ప్రయాణమైపోయి హెబ్రోనులోనున్న దావీదునొద్దకు ఇష్బోషెతు తలను తీసికొనివచ్చి చిత్తగించుము;

2samoo 4:7 vaaratani poDichi chaMpi atani talanu ChaediMchi daanini teesikoni raatri aMtayu maidaanamulO baDi prayaaNamaipOyi hebrOnulOnunna daaveedunoddaku ishbOshetu talanu teesikonivachchi chittagiMchumu;

2సమూ 4:8 నీ ప్రాణము తీయచూచిన సౌలు కుమారుడైన ఇష్బోషెతు తలను మేము తెచ్చియున్నాము; ఈ దినమున యెహోవా మా యేలినవాడవును రాజవునగు నీ పక్షమున సౌలుకును అతని సంతతికిని ప్రతికారము చేసియున్నాడని చెప్పగా

2samoo 4:8 nee praaNamu teeyachoochina saulu kumaaruDaina ishbOshetu talanu maemu techchiyunnaamu; ee dinamuna yehOvaa maa yaelinavaaDavunu raajavunagu nee pakshamuna saulukunu atani saMtatikini pratikaaramu chaesiyunnaaDani cheppagaa

2సమూ 4:9 దావీదు బెయేరోతీయుడగు రిమ్మోను కుమారులైన రేకాబుతోను బయనాతోను ఇట్లనెను

2samoo 4:9 daaveedu beyaerOteeyuDagu rimmOnu kumaarulaina raekaabutOnu bayanaatOnu iTlanenu

2సమూ 4:10 మంచి వర్తమానము తెచ్చితినని తలంచి యొకడు వచ్చి సౌలు చచ్చెనని నాకు తెలియజెప్పగా

2samoo 4:10 maMchi vartamaanamu techchitinani talaMchi yokaDu vachchi saulu chachchenani naaku teliyajeppagaa

2సమూ 4:11 వాడు తెచ్చిన వర్తమానమునకు బహుమానముగా సిక్లగులో నేను వానిని పట్టుకొని చంపించితిని. కావున దుర్మార్గులైన మీరు ఇష్బోషెతు ఇంటిలో చొరబడి, అతని మంచము మీదనే నిర్దోషియగువానిని చంపినప్పుడు మీచేత అతని ప్రాణదోషము విచారింపక పోవుదునా? లోకములో ఉండకుండ నేను మిమ్మును తీసివేయక మానుదునా?

2samoo 4:11 vaaDu techchina vartamaanamunaku bahumaanamugaa siklagulO naenu vaanini paTTukoni chaMpiMchitini. kaavuna durmaargulaina meeru ishbOshetu iMTilO chorabaDi, atani maMchamu meedanae nirdOshiyaguvaanini chaMpinappuDu meechaeta atani praaNadOshamu vichaariMpaka pOvudunaa? lOkamulO uMDakuMDa naenu mimmunu teesivaeyaka maanudunaa?

2సమూ 4:12 సకలమైన ఉపద్రవములలోనుండి నన్ను రక్షించిన యెహోవా జీవముతోడు మాననని చెప్పి, దావీదు తన వారికి ఆజ్ఞ ఇయ్యగా వారు ఆ మనుష్యులను చంపి వారిచేతులను కాళ్లను నరికి వారి శవములను హెబ్రోను కొలనుదగ్గర వ్రేలాడగట్టిరి. తరువాత వారు ఇష్బోషెతు తలను తీసికొనిపోయి హెబ్రోనులో అబ్నేరు సమాధిలో పాతిపెట్టిరి.

2samoo 4:12 sakalamaina upadravamulalOnuMDi nannu rakshiMchina yehOvaa jeevamutODu maananani cheppi, daaveedu tana vaariki aaj~na iyyagaa vaaru aa manushyulanu chaMpi vaarichaetulanu kaaLlanu nariki vaari Savamulanu hebrOnu kolanudaggara vraelaaDagaTTiri. taruvaata vaaru ishbOshetu talanu teesikonipOyi hebrOnulO abnaeru samaadhilO paatipeTTiri.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 5

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 5:1 ఇశ్రాయేలువారి సకల గోత్రములవారు హెబ్రోనులో దావీదునొద్దకు వచ్చి చిత్తగించుము; మేము నీ ఎముకనంటినవారము రక్తసంబంధులము;

2samoo 5:1 iSraayaeluvaari sakala gOtramulavaaru hebrOnulO daaveedunoddaku vachchi chittagiMchumu; maemu nee emukanaMTinavaaramu raktasaMbaMdhulamu;

2సమూ 5:2 పూర్వకాలమున సౌలు మామీద రాజైయుండగా నీవు ఇశ్రాయేలీయులను నడిపించువాడవై ఉంటివి. అయితే ఇప్పుడు నీవు ఇశ్రాయేలీయులనుబట్టి నా జనులను పాలించి వారిమీద అధిపతివై యుందువని యెహోవా నిన్నుగురించి సెలవిచ్చియున్నాడని చెప్పిరి.

2samoo 5:2 poorvakaalamuna saulu maameeda raajaiyuMDagaa neevu iSraayaeleeyulanu naDipiMchuvaaDavai uMTivi. ayitae ippuDu neevu iSraayaeleeyulanubaTTi naa janulanu paaliMchi vaarimeeda adhipativai yuMduvani yehOvaa ninnuguriMchi selavichchiyunnaaDani cheppiri.

2సమూ 5:3 మరియు ఇశ్రాయేలువారి పెద్దలందరు హెబ్రోనులో రాజునొద్దకు రాగా రాజైన దావీదు హెబ్రోనులో యెహోవా సన్నిధిని వారితో నిబంధన చేసెను గనుక ఇశ్రాయేలువారిమీద రాజగుటకై వారు దావీదునకు పట్టాభిషేకము చేసిరి.

2samoo 5:3 mariyu iSraayaeluvaari peddalaMdaru hebrOnulO raajunoddaku raagaa raajaina daaveedu hebrOnulO yehOvaa sannidhini vaaritO nibaMdhana chaesenu ganuka iSraayaeluvaarimeeda raajaguTakai vaaru daaveedunaku paTTaabhishaekamu chaesiri.

2సమూ 5:4 దావీదు ముప్పది యేండ్లవాడై యేలనారంభించి నలువది సంవత్సరములు పరిపాలన చేసెను.

2samoo 5:4 daaveedu muppadi yaeMDlavaaDai yaelanaaraMbhiMchi naluvadi saMvatsaramulu paripaalana chaesenu.

2సమూ 5:5 హెబ్రోనులో అతడు యూదా వారందరిమీద ఏడు సంవత్సరములు ఆరు మాసములు, యెరూషలేములో ఇశ్రాయేలు యూదాల వారందరిమీద ముప్పదిమూడు సంవత్సరములు పరిపాలన చేసెను.

2samoo 5:5 hebrOnulO ataDu yoodaa vaaraMdarimeeda aeDu saMvatsaramulu aaru maasamulu, yerooshalaemulO iSraayaelu yoodaala vaaraMdarimeeda muppadimooDu saMvatsaramulu paripaalana chaesenu.

2సమూ 5:6 యెబూసీయులు దేశములో నివాసులై యుండగా రాజును అతని పక్షమువారును యెరూషలేమునకు వచ్చిరి.

2samoo 5:6 yebooseeyulu daeSamulO nivaasulai yuMDagaa raajunu atani pakshamuvaarunu yerooshalaemunaku vachchiri.

2సమూ 5:7 యెబూసీయులు దావీదు లోపలికి రాలేడని తలంచి నీవు వచ్చినయెడల ఇచ్చటి గ్రుడ్డివారును కుంటివారును నిన్ను తోలివేతురని దావీదునకు వర్తమానము పంపియుండిరి అయినను దావీదు పురమనబడిన1 సీయోను కోటను దావీదు స్వాధీనపరచుకొనెను. ఆ దినమున అతడు

2samoo 5:7 yebooseeyulu daaveedu lOpaliki raalaeDani talaMchi neevu vachchinayeDala ichchaTi gruDDivaarunu kuMTivaarunu ninnu tOlivaeturani daaveedunaku vartamaanamu paMpiyuMDiri ayinanu daaveedu puramanabaDina1 seeyOnu kOTanu daaveedu svaadheenaparachukonenu. aa dinamuna ataDu

2సమూ 5:8 యెబూసీయులను హతము చేయువారందరు నీటి కాలువపైకి వెళ్లి, దావీదునకు హేయులైన గ్రుడ్డివారిని కుంటివారిని హతము చేయవలెనని చెప్పెను. అందునుబట్టి గ్రుడ్డివారును కుంటివారును ఉన్నారు; అతడు ఇంటిలోనికి రాలేడని సామెత పుట్టెను.

2samoo 5:8 yebooseeyulanu hatamu chaeyuvaaraMdaru neeTi kaaluvapaiki veLli, daaveedunaku haeyulaina gruDDivaarini kuMTivaarini hatamu chaeyavalenani cheppenu. aMdunubaTTi gruDDivaarunu kuMTivaarunu unnaaru; ataDu iMTilOniki raalaeDani saameta puTTenu.

2సమూ 5:9 దావీదు ఆ కోటలో కాపురముండి దానికి దావీదుపురమను పేరు పెట్టెను. మరియు మిల్లోనుండి దిగువకు దావీదు ఒక ప్రాకారమును కట్టించెను.

2samoo 5:9 daaveedu aa kOTalO kaapuramuMDi daaniki daaveedupuramanu paeru peTTenu. mariyu millOnuMDi diguvaku daaveedu oka praakaaramunu kaTTiMchenu.

2సమూ 5:10 దావీదు అంతకంతకు వర్ధిల్లెను. సైన్యములకధిపతియగు యెహోవా అతనికి తోడుగా ఉండెను.

2samoo 5:10 daaveedu aMtakaMtaku vardhillenu. sainyamulakadhipatiyagu yehOvaa ataniki tODugaa uMDenu.

2సమూ 5:11 తూరు రాజగు హీరాము, దూతలను దేవదారు మ్రానులను వడ్రంగులను కాసెపనివారిని పంపగా వారు దావీదు కొరకు ఒక నగరిని కట్టిరి.

2samoo 5:11 tooru raajagu heeraamu, dootalanu daevadaaru mraanulanu vaDraMgulanu kaasepanivaarini paMpagaa vaaru daaveedu koraku oka nagarini kaTTiri.

2సమూ 5:12 ఇశ్రాయేలీయులమీద యెహోవా తన్ను రాజుగా స్థిరపరచెననియు, ఇశ్రాయేలీయులనుబట్టి ఆయన జనుల నిమిత్తము, రాజ్యము ప్రబలము చేయుననియు దావీదు గ్రహించెను.

2samoo 5:12 iSraayaeleeyulameeda yehOvaa tannu raajugaa sthiraparachenaniyu, iSraayaeleeyulanubaTTi aayana janula nimittamu, raajyamu prabalamu chaeyunaniyu daaveedu grahiMchenu.

2సమూ 5:13 దావీదు హెబ్రోనునుండి వచ్చిన తరువాత యెరూషలేములోనుండి యింక అనేకమైన ఉపపత్నులను భార్యలను చేసికొనగా దావీదునకు ఇంకను పెక్కుమంది కుమారులును కుమార్తెలును పుట్టిరి

2samoo 5:13 daaveedu hebrOnunuMDi vachchina taruvaata yerooshalaemulOnuMDi yiMka anaekamaina upapatnulanu bhaaryalanu chaesikonagaa daaveedunaku iMkanu pekkumaMdi kumaarulunu kumaartelunu puTTiri

2సమూ 5:14 యెరూషలేములో అతనికి పుట్టినవారెవరనగా షమ్మూ యషోబాబు

2samoo 5:14 yerooshalaemulO ataniki puTTinavaarevaranagaa shammoo yashObaabu

2సమూ 5:15 నాతాను సొలొమోను ఇభారు ఏలీషూవ నెపెగు యాఫీయ

2samoo 5:15 naataanu solomOnu ibhaaru aeleeshoova nepegu yaapheeya

2సమూ 5:16 ఎలీషామా ఎల్యాదా ఎలీపేలెటు అనువారు.

2samoo 5:16 eleeshaamaa elyaadaa eleepaeleTu anuvaaru.

2సమూ 5:17 జనులు ఇశ్రాయేలీయులమీద రాజుగా దావీదునకు పట్టాభిషేకము చేసిరని ఫిలిష్తీయులకు వినబడినప్పుడు దావీదును పట్టుకొనుటకై ఫిలిష్తీయులందరు వచ్చిరి. దావీదు ఆ వార్తవిని ప్రాకారస్థలమునకు వెళ్లిపోయెను.

2samoo 5:17 janulu iSraayaeleeyulameeda raajugaa daaveedunaku paTTaabhishaekamu chaesirani philishteeyulaku vinabaDinappuDu daaveedunu paTTukonuTakai philishteeyulaMdaru vachchiri. daaveedu aa vaartavini praakaarasthalamunaku veLlipOyenu.

2సమూ 5:18 ఫలిష్తీయులు దండెత్తివచ్చి రెఫాయీము లోయలో వ్యాపింపగా

2samoo 5:18 phalishteeyulu daMDettivachchi rephaayeemu lOyalO vyaapiMpagaa

2సమూ 5:19 దావీదునేను ఫిలిష్తీయుల కెదురుగా పోయెదనా? వారిని నాచేతికప్పగింతువా? అని యెహోవా యొద్ద విచారించినప్పుడు పొమ్ము, నిస్సందేహముగా వారిని నీచేతికప్పగించుదునని యెహోవా సెలవిచ్చెను.

2samoo 5:19 daaveedunaenu philishteeyula kedurugaa pOyedanaa? vaarini naachaetikappagiMtuvaa? ani yehOvaa yodda vichaariMchinappuDu pommu, nissaMdaehamugaa vaarini neechaetikappagiMchudunani yehOvaa selavichchenu.

2సమూ 5:20 కాబట్టి దావీదు బయల్పెరాజీమునకు వచ్చి అచ్చట వారిని హతముచేసి, జలప్రవాహములు కొట్టుకొనిపోవునట్లు యెహోవా నా శత్రువులను నా యెదుట నిలువకుండ నాశనము చేసెననుకొని ఆ స్థలమునకు బయల్పెరాజీమను2 పేరు పెట్టెను.

2samoo 5:20 kaabaTTi daaveedu bayalperaajeemunaku vachchi achchaTa vaarini hatamuchaesi, jalapravaahamulu koTTukonipOvunaTlu yehOvaa naa Satruvulanu naa yeduTa niluvakuMDa naaSanamu chaesenanukoni aa sthalamunaku bayalperaajeemanu2 paeru peTTenu.

2సమూ 5:21 ఫిలిష్తీయులు తమ బొమ్మలను అచ్చట విడిచిపెట్టి పారిపోగా దావీదును అతనివారును వాటిని పట్టుకొనిరి.

2samoo 5:21 philishteeyulu tama bommalanu achchaTa viDichipeTTi paaripOgaa daaveedunu atanivaarunu vaaTini paTTukoniri.

2సమూ 5:22 ఫిలిష్తీయులు మరల వచ్చి రెఫాయీము లోయలో వ్యాపింపగా

2samoo 5:22 philishteeyulu marala vachchi rephaayeemu lOyalO vyaapiMpagaa

2సమూ 5:23 దావీదు యెహోవా యొద్ద విచారణ చేసెను. అందుకు యెహోవా నీవు వెళ్లవద్దు చుట్టు తిరిగిపోయి, కంబళిచెట్లకు ఎదురుగా వారిమీద పడుము.

2samoo 5:23 daaveedu yehOvaa yodda vichaaraNa chaesenu. aMduku yehOvaa neevu veLlavaddu chuTTu tirigipOyi, kaMbaLicheTlaku edurugaa vaarimeeda paDumu.

2సమూ 5:24 కంబళిచెట్ల కొనలను చప్పుడు వినగానే ఫిలిష్తీయులను హతము చేయుటకై యెహోవా బయలుదేరుచున్నాడు గనుక అప్పుడే నీవు త్వరగా బయలుదేరవలెనని సెలవిచ్చెను.

2samoo 5:24 kaMbaLicheTla konalanu chappuDu vinagaanae philishteeyulanu hatamu chaeyuTakai yehOvaa bayaludaeruchunnaaDu ganuka appuDae neevu tvaragaa bayaludaeravalenani selavichchenu.

2సమూ 5:25 దావీదు యెహోవా తనకాజ్ఞాపించిన ప్రకారము చేసి, గెబనుండి గెజెరువరకు ఫిలిష్తీయులను తరుముచు హతము చేసెను.

2samoo 5:25 daaveedu yehOvaa tanakaaj~naapiMchina prakaaramu chaesi, gebanuMDi gejeruvaraku philishteeyulanu tarumuchu hatamu chaesenu.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 6

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 6:1 తరువాత దావీదు ఇశ్రాయేలీయులలో ముప్పదివేల మంది శూరులను సమకూర్చుకొని

2samoo 6:1 taruvaata daaveedu iSraayaeleeyulalO muppadivaela maMdi Soorulanu samakoorchukoni

2సమూ 6:2 బయలుదేరి, కెరూబుల మధ్య నివసించు సైన్యములకధిపతియగు యెహోవా అను తన నామము పెట్టబడిన దేవుని మందసమును అచ్చటనుండి తీసికొని వచ్చుటకై తనయొద్దనున్న వారందరితో కూడ బాయిలా యెహూదాలోనుండి ప్రయాణమాయెను.

2samoo 6:2 bayaludaeri, keroobula madhya nivasiMchu sainyamulakadhipatiyagu yehOvaa anu tana naamamu peTTabaDina daevuni maMdasamunu achchaTanuMDi teesikoni vachchuTakai tanayoddanunna vaaraMdaritO kooDa baayilaa yehoodaalOnuMDi prayaaNamaayenu.

2సమూ 6:3 వారు దేవుని మందసమును క్రొత్త బండిమీద ఎక్కించి గిబియాలోనున్న అబీనాదాబుయొక్క యింటిలోనుండి తీసికొనిరాగా అబీనాదాబు కుమారులగు ఉజ్జాయును అహ్యోయును ఆ క్రొత్త బండిని తోలిరి.

2samoo 6:3 vaaru daevuni maMdasamunu krotta baMDimeeda ekkiMchi gibiyaalOnunna abeenaadaabuyokka yiMTilOnuMDi teesikoniraagaa abeenaadaabu kumaarulagu ujjaayunu ahyOyunu aa krotta baMDini tOliri.

2సమూ 6:4 దేవుని మందసముగల ఆ బండిని గిబియాలోని అబీనాదాబు ఇంటనుండి తీసికొనిరాగా అహ్యో దాని ముందర నడిచెను

2samoo 6:4 daevuni maMdasamugala aa baMDini gibiyaalOni abeenaadaabu iMTanuMDi teesikoniraagaa ahyO daani muMdara naDichenu

2సమూ 6:5 దావీదును ఇశ్రాయేలీయులందరును సరళవృక్షపు కఱ్ఱతో చేయబడిన నానావిధములైన సితారాలను స్వర మండలములను తంబురలను మృదంగములను పెద్ద తాళములను వాయించుచు యెహోవా సన్నిధిని నాట్యమాడుచుండిరి.

2samoo 6:5 daaveedunu iSraayaeleeyulaMdarunu saraLavRkshapu ka~r~ratO chaeyabaDina naanaavidhamulaina sitaaraalanu svara maMDalamulanu taMburalanu mRdaMgamulanu pedda taaLamulanu vaayiMchuchu yehOvaa sannidhini naaTyamaaDuchuMDiri.

2సమూ 6:6 వారు నాకోను కళ్లము దగ్గరకు వచ్చినప్పుడు ఎడ్లకు కాలు జారినందున ఉజ్జా చేయిచాపి దేవుని మందసమును పట్టుకొనగా

2samoo 6:6 vaaru naakOnu kaLlamu daggaraku vachchinappuDu eDlaku kaalu jaarinaMduna ujjaa chaeyichaapi daevuni maMdasamunu paTTukonagaa

2సమూ 6:7 యెహోవా కోపము ఉజ్జామీద రగులుకొనెను. అతడు చేసిన తప్పునుబట్టి దేవుడు ఆ క్షణమందే అతని మొత్తగా అతడు అక్కడనే దేవుని మందసమునొద్ద పడి చనిపోయెను.

2samoo 6:7 yehOvaa kOpamu ujjaameeda ragulukonenu. ataDu chaesina tappunubaTTi daevuDu aa kshaNamaMdae atani mottagaa ataDu akkaDanae daevuni maMdasamunodda paDi chanipOyenu.

2సమూ 6:8 యెహోవా ఉజ్జాకు ప్రాణోపద్రవము కలుగజేయగా దావీదు వ్యాకులపడి ఆ స్థలమునకు పెరెజ్1 ఉజ్జా అను పేరు పెట్టెను.

2samoo 6:8 yehOvaa ujjaaku praaNOpadravamu kalugajaeyagaa daaveedu vyaakulapaDi aa sthalamunaku perej^1 ujjaa anu paeru peTTenu.

2సమూ 6:9 నేటికిని దానికి అదేపేరు. ఆ దినమున యెహోవా మందసము నాయొద్ద ఏలాగుండుననుకొని, దావీదు యెహోవాకు భయపడి

2samoo 6:9 naeTikini daaniki adaepaeru. aa dinamuna yehOvaa maMdasamu naayodda aelaaguMDunanukoni, daaveedu yehOvaaku bhayapaDi

2సమూ 6:10 యెహోవా మందసమును దావీదు పురములోనికి తనయొద్దకు తెప్పింపనొల్లక గిత్తీయుడగు ఓబేదెదోము ఇంటివరకు తీసికొని అచ్చట ఉంచెను.

2samoo 6:10 yehOvaa maMdasamunu daaveedu puramulOniki tanayoddaku teppiMpanollaka gitteeyuDagu ObaededOmu iMTivaraku teesikoni achchaTa uMchenu.

2సమూ 6:11 యెహోవా మందసము మూడునెలలు గిత్తీయుడగు ఓబేదెదోము ఇంటిలో ఉండగా యెహోవా ఓబేదెదోమును అతని ఇంటివారినందరిని ఆశీర్వదించెను.

2samoo 6:11 yehOvaa maMdasamu mooDunelalu gitteeyuDagu ObaededOmu iMTilO uMDagaa yehOvaa ObaededOmunu atani iMTivaarinaMdarini aaSeervadiMchenu.

2సమూ 6:12 దేవుని మందసము ఉండుటవలన యెహోవా ఓబేదెదోము ఇంటివారిని అతనికి కలిగిన దానినంతటిని ఆశీర్వదించుచున్నాడను సంగతి దావీదునకు వినబడగా, దావీదు పోయి దేవుని మందసమును ఓబేదెదోము ఇంటిలోనుండి దావీదు పురమునకు ఉత్సవముతో తీసికొనివచ్చెను.

2samoo 6:12 daevuni maMdasamu uMDuTavalana yehOvaa ObaededOmu iMTivaarini ataniki kaligina daaninaMtaTini aaSeervadiMchuchunnaaDanu saMgati daaveedunaku vinabaDagaa, daaveedu pOyi daevuni maMdasamunu ObaededOmu iMTilOnuMDi daaveedu puramunaku utsavamutO teesikonivachchenu.

2సమూ 6:13 ఎట్లనగా యెహోవా మందసమును మోయువారు ఆరేసి యడుగులు సాగగా ఎద్దు ఒకటియు క్రొవ్విన దూడ ఒకటియు వధింపబడెను,

2samoo 6:13 eTlanagaa yehOvaa maMdasamunu mOyuvaaru aaraesi yaDugulu saagagaa eddu okaTiyu krovvina dooDa okaTiyu vadhiMpabaDenu,

2సమూ 6:14 దావీదు నారతో నేయబడిన ఏఫోదును ధరించినవాడై శక్తికొలది యెహోవా సన్నిధిని నాట్యమాడుచుండెను.

2samoo 6:14 daaveedu naaratO naeyabaDina aephOdunu dhariMchinavaaDai Saktikoladi yehOvaa sannidhini naaTyamaaDuchuMDenu.

2సమూ 6:15 ఈలాగున దావీదును ఇశ్రాయేలీయులందరును ఆర్భాటముతోను బాకానాదములతోను యెహోవా మందసమును తీసికొని వచ్చిరి.

2samoo 6:15 eelaaguna daaveedunu iSraayaeleeyulaMdarunu aarbhaaTamutOnu baakaanaadamulatOnu yehOvaa maMdasamunu teesikoni vachchiri.

2సమూ 6:16 యెహోవా మందసము దావీదు పురమునకు రాగా, సౌలు కుమార్తెయగు మీకాలు కిటికీలోనుండి చూచి, యెహోవా సన్నిధిని గంతులువేయుచు నాట్యమాడుచు నున్న దావీదును కనుగొని, తన మనస్సులో అతని హీనపరచెను.

2samoo 6:16 yehOvaa maMdasamu daaveedu puramunaku raagaa, saulu kumaarteyagu meekaalu kiTikeelOnuMDi choochi, yehOvaa sannidhini gaMtuluvaeyuchu naaTyamaaDuchu nunna daaveedunu kanugoni, tana manassulO atani heenaparachenu.

2సమూ 6:17 వారు యెహోవా మందసమును తీసికొనివచ్చి గుడారము మధ్యను దావీదు దానికొరకు ఏర్పరచిన స్థలమున నుంచగా, దావీదు దహనబలులను సమాధానబలులను యెహోవా సన్నిధిని అర్పించెను.

2samoo 6:17 vaaru yehOvaa maMdasamunu teesikonivachchi guDaaramu madhyanu daaveedu daanikoraku aerparachina sthalamuna nuMchagaa, daaveedu dahanabalulanu samaadhaanabalulanu yehOvaa sannidhini arpiMchenu.

2సమూ 6:18 దహనబలులను సమాధానబలులను అర్పించుట చాలించిన తరువాత సైన్యములకధిపతియగు యెహోవా నామమున దావీదు జనులను ఆశీర్వదించి,

2samoo 6:18 dahanabalulanu samaadhaanabalulanu arpiMchuTa chaaliMchina taruvaata sainyamulakadhipatiyagu yehOvaa naamamuna daaveedu janulanu aaSeervadiMchi,

2సమూ 6:19 సమూహముగా కూడిన ఇశ్రాయేలీయులగు స్త్రీ పురుషులకందరికి ఒక్కొక రొట్టెయు ఒక్కొక భక్ష్యమును ఒక్కొక ద్రాక్షపండ్ల అడయు పంచిపెట్టిన తరువాత జనులందరును తమ తమ యిండ్లకు వెళ్లిపోయిరి.

2samoo 6:19 samoohamugaa kooDina iSraayaeleeyulagu stree purushulakaMdariki okkoka roTTeyu okkoka bhakshyamunu okkoka draakshapaMDla aDayu paMchipeTTina taruvaata janulaMdarunu tama tama yiMDlaku veLlipOyiri.

2సమూ 6:20 తన యింటివారిని దీవించుటకు దావీదు తిరిగిరాగా సౌలు కుమార్తెయగు మీకాలు దావీదును ఎదుర్కొన బయలుదేరి వచ్చి హీనస్థితి గల పనికత్తెలు చూచుచుండగా వ్యర్థుడొకడు తన బట్టలను విప్పివేసినట్టుగా ఇశ్రాయేలీయులకు రాజువైన నీవు నేడు బట్టలను తీసివేసి యెంత ఘనముగా కనబడితివని అపహాస్యము చేసినందున దావీదు

2samoo 6:20 tana yiMTivaarini deeviMchuTaku daaveedu tirigiraagaa saulu kumaarteyagu meekaalu daaveedunu edurkona bayaludaeri vachchi heenasthiti gala panikattelu choochuchuMDagaa vyarthuDokaDu tana baTTalanu vippivaesinaTTugaa iSraayaeleeyulaku raajuvaina neevu naeDu baTTalanu teesivaesi yeMta ghanamugaa kanabaDitivani apahaasyamu chaesinaMduna daaveedu

2సమూ 6:21 నీ తండ్రిని అతని సంతతిని విసర్జించి ఇశ్రాయేలీయులను తన జనులమీద నన్ను అధిపతిగా నిర్ణయించుటకై నన్ను యేర్పరచుకొనిన యెహోవా సన్నిధిని నేనాలాగు చేసితిని; యెహోవా సన్నిధిని నేను ఆట ఆడితిని.

2samoo 6:21 nee taMDrini atani saMtatini visarjiMchi iSraayaeleeyulanu tana janulameeda nannu adhipatigaa nirNayiMchuTakai nannu yaerparachukonina yehOvaa sannidhini naenaalaagu chaesitini; yehOvaa sannidhini naenu aaTa aaDitini.

2సమూ 6:22 ఇంతకంటె మరి యెక్కువగా నేను తృణీకరింపబడి నా దృష్టికి నేను అల్పుడనై నీవు చెప్పిన పనికత్తెల దృష్టికి ఘనుడనగుదునని మీకాలుతో అనెను. మరణమువరకు సౌలు కుమార్తెయగు మీకాలు పిల్లలను కనకయుండెను.

2samoo 6:22 iMtakaMTe mari yekkuvagaa naenu tRNeekariMpabaDi naa dRshTiki naenu alpuDanai neevu cheppina panikattela dRshTiki ghanuDanagudunani meekaalutO anenu. maraNamuvaraku saulu kumaarteyagu meekaalu pillalanu kanakayuMDenu.

2సమూ 6:23 మరణమువరకు సౌలు కుమార్తెయగు మీకాలు పిల్లలను కనకయుండెను.

2samoo 6:23 maraNamuvaraku saulu kumaarteyagu meekaalu pillalanu kanakayuMDenu.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 7

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 7:1 యెహోవా నలుదిక్కుల అతని శత్రువులమీద అతనికి విజయమిచ్చి అతనికి నెమ్మది కలుగజేసిన తరువాత రాజుతన నగరియందు కాపురముండి నాతానను ప్రవక్తను పిలువనంపి

2samoo 7:1 yehOvaa naludikkula atani Satruvulameeda ataniki vijayamichchi ataniki nemmadi kalugajaesina taruvaata raajutana nagariyaMdu kaapuramuMDi naataananu pravaktanu piluvanaMpi

2సమూ 7:2 నేను దేవదారు మ్రానుతో కట్టిన నగరియందు వాసము చేయుచుండగా దేవుని మందసము డేరాలో నిలిచియున్నదనగా

2samoo 7:2 naenu daevadaaru mraanutO kaTTina nagariyaMdu vaasamu chaeyuchuMDagaa daevuni maMdasamu DaeraalO nilichiyunnadanagaa

2సమూ 7:3 నాతాను యెహోవా నీకు తోడుగా నున్నాడు, నీకు తోచినదంతయు నెరవేర్చుమనెను.

2samoo 7:3 naataanu yehOvaa neeku tODugaa nunnaaDu, neeku tOchinadaMtayu neravaerchumanenu.

2సమూ 7:4 అయితే ఆ రాత్రి యెహోవా వాక్కు నాతానునకు ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా

2samoo 7:4 ayitae aa raatri yehOvaa vaakku naataanunaku pratyakshamai selavichchinadaemanagaa

2సమూ 7:5 నీవు పోయి నా సేవకుడగు దావీదుతో ఇట్లనుము యెహోవా నీకాజ్ఞ ఇచ్చునదేమనగా నాకు నివాసముగా ఒక మందిరమును కట్టింతువా?

2samoo 7:5 neevu pOyi naa saevakuDagu daaveedutO iTlanumu yehOvaa neekaaj~na ichchunadaemanagaa naaku nivaasamugaa oka maMdiramunu kaTTiMtuvaa?

2సమూ 7:6 ఐగుప్తులోనుండి నేను ఇశ్రాయేలీయులను రప్పించిన నాటనుండి నేటివరకు మందిరములో నివసింపక డేరాలోను గుడారములోను నివసించుచు సంచరించితిని.

2samoo 7:6 aiguptulOnuMDi naenu iSraayaeleeyulanu rappiMchina naaTanuMDi naeTivaraku maMdiramulO nivasiMpaka DaeraalOnu guDaaramulOnu nivasiMchuchu saMchariMchitini.

2సమూ 7:7 ఇశ్రాయేలీయులతోకూడ నేను సంచరించిన కాలమంతయు నా జనులను పోషించుడని నేను ఆజ్ఞాపించిన ఇశ్రాయేలీయుల గోత్రములలో ఎవరితోనైనను దేవదారుమయమైన మందిరమొకటి మీరు నాకు కట్టింపకపోతిరే అని నేనెన్నడైనను అనియుంటినా?

2samoo 7:7 iSraayaeleeyulatOkooDa naenu saMchariMchina kaalamaMtayu naa janulanu pOshiMchuDani naenu aaj~naapiMchina iSraayaeleeyula gOtramulalO evaritOnainanu daevadaarumayamaina

maMdiramokaTi meeru naaku kaTTiMpakapOtirae ani naenennaDainanu aniyuMTinaa?

2సమూ 7:8 కాబట్టి నీవు నా సేవకుడగు దావీదుతో ఈలాగు చెప్పుము సైన్యములకధిపతియగు యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా గొఱ్ఱల కాపులోనున్న నిన్ను గొఱ్ఱలదొడ్డిలోనుండి తీసి ఇశ్రాయేలీయులను నా జనులమీద అధిపతిగా నియమించితిని.

2samoo 7:8 kaabaTTi neevu naa saevakuDagu daaveedutO eelaagu cheppumu sainyamulakadhipatiyagu yehOvaa neeku selavichchunadaemanagaa go~r~rala kaapulOnunna ninnu go~r~raladoDDilOnuMDi teesi iSraayaeleeyulanu naa janulameeda adhipatigaa niyamiMchitini.

2సమూ 7:9 నీవు పోవు చోట్లనెల్లను నీకు తోడుగానుండి నీ శత్రువులనందరిని నీ యెదుట నిలువకుండ నిర్మూలము చేసి, లోకములోని ఘనులైన వారికి కలుగు పేరు నీకు కలుగజేసియున్నాను.

2samoo 7:9 neevu pOvu chOTlanellanu neeku tODugaanuMDi nee SatruvulanaMdarini nee yeduTa niluvakuMDa nirmoolamu chaesi, lOkamulOni ghanulaina vaariki kalugu paeru neeku kalugajaesiyunnaanu.

2సమూ 7:10 మరియు ఇశ్రాయేలీయులను నా జనులు ఇకను కదిలింపబడకుండ తమ స్వస్థలమందు నివసించునట్లు దానియందు వారిని నాటి, పూర్వము ఇశ్రాయేలీయులను నా జనులమీద నేను న్యాయాధిపతులను నియమించిన తరువాత జరుగుచు వచ్చినట్లు దుర్బుద్ధి గల జనులు ఇకను వారిని కష్టపెట్టకయుండునట్లుగా చేసి

2samoo 7:10 mariyu iSraayaeleeyulanu naa janulu ikanu kadiliMpabaDakuMDa tama svasthalamaMdu nivasiMchunaTlu daaniyaMdu vaarini naaTi, poorvamu iSraayaeleeyulanu naa janulameeda naenu nyaayaadhipatulanu niyamiMchina taruvaata jaruguchu vachchinaTlu durbuddhi gala janulu ikanu vaarini kashTapeTTakayuMDunaTlugaa chaesi

2సమూ 7:11 నీ శత్రువుల మీద నీకు జయమిచ్చి నీకు నెమ్మది కలుగజేసియున్నాను. మరియు యెహోవానగు నేను నీకు తెలియజేయునదేమనగా నేను నీకు సంతానము కలుగజేయుదును.

2samoo 7:11 nee Satruvula meeda neeku jayamichchi neeku nemmadi kalugajaesiyunnaanu. mariyu yehOvaanagu naenu neeku teliyajaeyunadaemanagaa naenu neeku saMtaanamu kalugajaeyudunu.

2సమూ 7:12 నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడ నిద్రించిన తరువాత నీ గర్భములోనుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను.

2samoo 7:12 nee dinamulu saMpoorNamulagunappuDu neevu nee pitarulatO kooDa nidriMchina taruvaata nee garbhamulOnuMDi vachchina nee saMtatini hechchiMchi, raajyamunu ataniki sthiraparachedanu.

2సమూ 7:13 అతడు నా నామ ఘనతకొరకు ఒక మందిరమును కట్టించును; అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను;

2samoo 7:13 ataDu naa naama ghanatakoraku oka maMdiramunu kaTTiMchunu; atani raajya siMhaasanamunu naenu nityamugaa sthiraparachedanu;

2సమూ 7:14 నేనతనికి తండ్రినైయుందును. అతడు నాకు కుమారుడైయుండును; అతడు పాపము చేసినయెడల నరుల దండముతోను మనుష్యులకు తగులు దెబ్బలతోను అతని శిక్షింతును గాని

2samoo 7:14 naenataniki taMDrinaiyuMdunu. ataDu naaku kumaaruDaiyuMDunu; ataDu paapamu chaesinayeDala narula daMDamutOnu manushyulaku tagulu debbalatOnu atani SikshiMtunu gaani

2సమూ 7:15 నిన్ను స్థాపించుటకై నేను కొట్టివేసిన సౌలునకు నా కృప దూరమైనట్లు అతనికి నా కృప దూరము చేయను.

2samoo 7:15 ninnu sthaapiMchuTakai naenu koTTivaesina saulunaku naa kRpa dooramainaTlu ataniki naa kRpa dooramu chaeyanu.

2సమూ 7:16 నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిరమగును, నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును అనెను.

2samoo 7:16 nee maTTuku nee saMtaanamunu nee raajyamunu nityamu sthiramagunu, nee siMhaasanamu nityamu sthiraparachabaDunu anenu.

2సమూ 7:17 తనకు కలిగిన దర్శనమంతటినిబట్టి యీ మాటలన్నిటి చొప్పున నాతాను దావీదునకు వర్తమానము తెలియజెప్పెను.

2samoo 7:17 tanaku kaligina darSanamaMtaTinibaTTi yee maaTalanniTi choppuna naataanu daaveedunaku vartamaanamu teliyajeppenu.

2సమూ 7:18 దావీదు రాజు లోపల ప్రవేశించి యెహోవా సన్నిధిని కూర్చుండి ఈలాగున మనవి చేసెను నా ప్రభువా యెహోవా, ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటివాడను? నా కుటుంబము ఏపాటిది?

2samoo 7:18 daaveedu raaju lOpala pravaeSiMchi yehOvaa sannidhini koorchuMDi eelaaguna manavi chaesenu naa prabhuvaa yehOvaa, iMtagaa neevu nannu hechchiMchuTaku naeneMtaTivaaDanu? naa kuTuMbamu aepaaTidi?

2సమూ 7:19 ఇంత హెచ్చుగా చేసినదంతయు నీ దృష్టికి కొంచెమై, మానవుల పద్ధతినిబట్టి, బహుకాలము జరిగిన తరువాత నీ దాసుడనైన నా సంతానమునకు కలుగబోవుదానినిగూర్చి నీవు సెలవిచ్చియున్నావు. యెహోవా నా ప్రభువా, దావీదు అను నేను ఇక నీతో ఏమి చెప్పుకొందును?

2samoo 7:19 iMta hechchugaa chaesinadaMtayu nee dRshTiki koMchemai, maanavula paddhatinibaTTi, bahukaalamu jarigina taruvaata nee daasuDanaina naa saMtaanamunaku kalugabOvudaaninigoorchi neevu selavichchiyunnaavu. yehOvaa naa prabhuvaa, daaveedu anu naenu ika neetO aemi cheppukoMdunu?

2సమూ 7:20 యెహోవా నా ప్రభువా, నీ దాసుడనైన నన్ను నీవు ఎరిగియున్నావు.

2samoo 7:20 yehOvaa naa prabhuvaa, nee daasuDanaina nannu neevu erigiyunnaavu.

2సమూ 7:21 నీ వాక్కునుబట్టి నీ యిష్టానుసారముగా ఈ ఘనకార్యములను జరిగించి నీ దాసుడనగు నాకు దీని తెలియజేసితివి.

2samoo 7:21 nee vaakkunubaTTi nee yishTaanusaaramugaa ee ghanakaaryamulanu jarigiMchi nee daasuDanagu naaku deeni teliyajaesitivi.

2సమూ 7:22 కాబట్టి దేవా యెహోవా, నీవు అత్యంతమైన ఘనత గలవాడవు, నీవంటి దేవుడొకడును లేడు; మేము వినిన దానినంతటినిబట్టి చూడగా నీవు తప్ప దేవుడెవడును లేడు.

2samoo 7:22 kaabaTTi daevaa yehOvaa, neevu atyaMtamaina ghanata galavaaDavu, neevaMTi daevuDokaDunu laeDu; maemu vinina daaninaMtaTinibaTTi chooDagaa neevu tappa daevuDevaDunu laeDu.

2సమూ 7:23 నీకు జనులగుటకై వారిని నీవు విమోచించునట్లును, నీకు ఖ్యాతి కలుగునట్లును, నీ జనులనుబట్టి నీ దేశమునకు భీకరమైన మహాకార్యములను చేయునట్లును దేవుడవైన నీవు ఐగుప్తు

దేశములోనుండియు, ఆ జనుల వశములోనుండియు, వారి దేవతల వశములోనుండియు నీవు విమోచించిన ఇశ్రాయేలీయులనునట్టి నీ జనులవంటి జనము లోకమునందు మరి ఎక్కడనున్నది.

2samoo 7:23 neeku janulaguTakai vaarini neevu vimOchiMchunaTlunu, neeku khyaati kalugunaTlunu, nee janulanubaTTi nee daeSamunaku bheekaramaina mahaakaaryamulanu chaeyunaTlunu daevuDavaina neevu aiguptu daeSamulOnuMDiyu, aa janula vaSamulOnuMDiyu, vaari daevatala vaSamulOnuMDiyu neevu vimOchiMchina iSraayaeleeyulanunaTTi nee janulavaMTi janamu lOkamunaMdu mari ekkaDanunnadi.

2సమూ 7:24 మరియు యెహోవావైన నీవు వారికి దేవుడవైయుండి, వారు నిత్యము నీకు ఇశ్రాయేలీయులను పేరుగల జనులై యుండునట్లుగా వారిని నిర్ధారణ చేసితివి.

2samoo 7:24 mariyu yehOvaavaina neevu vaariki daevuDavaiyuMDi, vaaru nityamu neeku iSraayaeleeyulanu paerugala janulai yuMDunaTlugaa vaarini nirdhaaraNa chaesitivi.

2సమూ 7:25 దేవా యెహోవా, నీ దాసుడనగు నన్ను గూర్చియు నా కుటుంబమును గూర్చియు నీవు సెలవిచ్చినమాట యెన్నటికి నిలుచునట్లు దృఢపరచి

2samoo 7:25 daevaa yehOvaa, nee daasuDanagu nannu goorchiyu naa kuTuMbamunu goorchiyu neevu selavichchinamaaTa yennaTiki niluchunaTlu dRDhaparachi

2సమూ 7:26 సైన్యములకధిపతియగు యెహోవా ఇశ్రాయేలీయులకు దేవుడై యున్నాడను మాటచేత నీ నామమునకు శాశ్వత మహిమ కలుగునట్లును, నీ దాసుడనైన నా కుటుంబము నీ సన్నిధిని స్థిరపరచబడునట్లును నీవు సెలవిచ్చినమాట నెరవేర్చుము.

2samoo 7:26 sainyamulakadhipatiyagu yehOvaa iSraayaeleeyulaku daevuDai yunnaaDanu maaTachaeta nee naamamunaku SaaSvata mahima kalugunaTlunu, nee daasuDanaina naa kuTuMbamu nee sannidhini sthiraparachabaDunaTlunu neevu selavichchinamaaTa neravaerchumu.

2సమూ 7:27 ఇశ్రాయేలీయుల దేవా సైన్యములకధిపతియగు యెహోవా నీకు సంతానము కలుగజేయుదునని నీవు నీ దాసుడనైన నాకు తెలియపరచితివి గనుక ఈలాగున నీతో మనవి చేయుటకై నీ దాసుడనైన నాకు ధైర్యము కలిగెను.

2samoo 7:27 iSraayaeleeyula daevaa sainyamulakadhipatiyagu yehOvaa neeku saMtaanamu kalugajaeyudunani neevu nee daasuDanaina naaku

teliyaparachitivi ganuka eelaaguna neetO manavi chaeyuTakai nee daasuDanaina naaku dhairyamu kaligenu.

2సమూ 7:28 యెహోవా నా ప్రభువా, మేలు దయచేయుదునని నీవు నీ దాసుడనైన నాకు సెలవిచ్చుచున్నావే; నీవు దేవుడవు గనుక నీ మాట సత్యము.

2samoo 7:28 yehOvaa naa prabhuvaa, maelu dayachaeyudunani neevu nee daasuDanaina naaku selavichchuchunnaavae; neevu daevuDavu ganuka nee maaTa satyamu.

2సమూ 7:29 దయచేసి నీ దాసుడనైన నా కుటుంబము నిత్యము నీ సన్నిధిని ఉండునట్లుగా దానిని ఆశీర్వదించుము; యెహోవా నా ప్రభువా, నీవు సెలవిచ్చియున్నావు; నీ ఆశీర్వాదమునొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదింపబడును గాక.

2samoo 7:29 dayachaesi nee daasuDanaina naa kuTuMbamu nityamu nee sannidhini uMDunaTlugaa daanini aaSeervadiMchumu; yehOvaa naa prabhuvaa, neevu selavichchiyunnaavu; nee aaSeervaadamunoMdi naa kuTuMbamu nityamu aaSeervadiMpabaDunu gaaka.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 8

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 8:1 దావీదు ఫిలిష్తీయులను ఓడించి లోపరచుకొని వారి వశములోనుండి మెతెగమ్మాను పట్టుకొనెను.

2samoo 8:1 daaveedu philishteeyulanu ODiMchi lOparachukoni vaari vaSamulOnuMDi metegammaanu paTTukonenu.

2సమూ 8:2 మరియు అతడు మోయాబీయులను ఓడించి, (పట్టుబడిన వారిని) నేలపొడుగున పండజేసి, తాడుతో కొలిచి రెండు తాడుల పొడుగుననున్నవారు చావవలెననియు, ఒకతాడు పొడుగుననున్నవారు బ్రతుకవచ్చుననియు నిర్ణయించెను. అంతట మోయాబీయులు దావీదునకు దాసులై కప్పము చెల్లించుచుండిరి.

2samoo 8:2 mariyu ataDu mOyaabeeyulanu ODiMchi, (paTTubaDina vaarini) naelapoDuguna paMDajaesi, taaDutO kolichi reMDu taaDula poDugunanunnavaaru chaavavalenaniyu, okataaDu poDugunanunnavaaru bratukavachchunaniyu nirNayiMchenu. aMtaTa mOyaabeeyulu daaveedunaku daasulai kappamu chelliMchuchuMDiri.

2సమూ 8:3 సోబా రాజును రెహోబు కుమారుడునగు హదదెజరు యూఫ్రటీసు నదివరకు తన రాజ్యమును వ్యాపింపజేయవలెనని బయలుదేరగా దావీదు అతని నోడించి

2samoo 8:3 sObaa raajunu rehObu kumaaruDunagu hadadejaru yoophraTeesu nadivaraku tana raajyamunu vyaapiMpajaeyavalenani bayaludaeragaa daaveedu atani nODiMchi

2సమూ 8:4 అతనియొద్దనుండి వెయ్యిన్ని యేడు వందలమంది గుఱ్ఱపు రౌతులను ఇరువది వేల కాల్బలమును పట్టుకొని, వారి గుఱ్ఱములలో నూటిని ఉంచుకొని, మిగిలినవాటికి చీలమండ నరములను తెగవేయించెను.

2samoo 8:4 ataniyoddanuMDi veyyinni yaeDu vaMdalamaMdi gu~r~rapu rautulanu iruvadi vaela kaalbalamunu paTTukoni, vaari gu~r~ramulalO nooTini uMchukoni, migilinavaaTiki cheelamaMDa naramulanu tegavaeyiMchenu.

2సమూ 8:5 మరియు దమస్కులోనున్న సిరియనులు సోబా రాజగు హదదెజెరునకు సహాయము చేయరాగా దావీదు సిరియనులలో ఇరువదిరెండు వేలమందిని ఓడించి

2samoo 8:5 mariyu damaskulOnunna siriyanulu sObaa raajagu hadadejerunaku sahaayamu chaeyaraagaa daaveedu siriyanulalO iruvadireMDu vaelamaMdini ODiMchi

2సమూ 8:6 దమస్కు వశముననున్న సిరియదేశమందు దండును ఉంచగా, సిరియనులు దావీదునకు దాసులై కప్పము చెల్లించుచుండిరి. దావీదు ఎక్కడికి పోయినను యెహోవా అతనిని కాపాడుచుండెను.

2samoo 8:6 damasku vaSamunanunna siriyadaeSamaMdu daMDunu uMchagaa, siriyanulu daaveedunaku daasulai kappamu chelliMchuchuMDiri. daaveedu ekkaDiki pOyinanu yehOvaa atanini kaapaaDuchuMDenu.

2సమూ 8:7 హదదెజెరు సేవకులకున్న బంగారు డాళ్లు దావీదు పట్టుకొని యెరూషలేమునకు తీసికొనివచ్చెను.

2samoo 8:7 hadadejeru saevakulakunna baMgaaru DaaLlu daaveedu paTTukoni yerooshalaemunaku teesikonivachchenu.

2సమూ 8:8 మరియు బెతహు బేరోతై అను హదదెజెరు పట్టణములలో దావీదు రాజు విస్తారమైన యిత్తడిని పట్టుకొనెను.

2samoo 8:8 mariyu betahu baerOtai anu hadadejeru paTTaNamulalO daaveedu raaju vistaaramaina yittaDini paTTukonenu.

2సమూ 8:9 దావీదు హదదెజెరు దండు అంతయు ఓడించిన సమాచారము హమాతు రాజైన తోయికి వినబడెను.

2samoo 8:9 daaveedu hadadejeru daMDu aMtayu ODiMchina samaachaaramu hamaatu raajaina tOyiki vinabaDenu.

2సమూ 8:10 హదదె జెరునకును తోయికిని యుద్ధములు జరుగుచుండెను గనుక దావీదు హదదెజెరుతో యుద్ధము చేసి అతనిని ఓడించియుండుట తోయి విని, తన కుమారుడగు యోరాము చేతికి వెండి బంగారు ఇత్తడి వస్తువులను కానుకలుగా అప్పగించి కుశల ప్రశ్నలడిగి దావీదుతోకూడ సంతోషించుటకై అతనిని దావీదు నొద్దకు పంపెను.

2samoo 8:10 hadade jerunakunu tOyikini yuddhamulu jaruguchuMDenu ganuka daaveedu hadadejerutO yuddhamu chaesi atanini ODiMchiyuMDuTa tOyi vini, tana kumaaruDagu yOraamu chaetiki veMDi baMgaaru ittaDi vastuvulanu kaanukalugaa appagiMchi kuSala praSnalaDigi daaveedutOkooDa saMtOshiMchuTakai atanini daaveedu noddaku paMpenu.

2సమూ 8:11 రాజైన దావీదు తాను జయించిన జనములయొద్ద పట్టుకొనిన వెండి బంగారములతో వీటినిచేర్చి యెహోవాకు ప్రతిష్ఠించెను.

2samoo 8:11 raajaina daaveedu taanu jayiMchina janamulayodda paTTukonina veMDi baMgaaramulatO veeTinichaerchi yehOvaaku pratishThiMchenu.

2సమూ 8:12 వాటిని అతడు సిరియనుల యొద్దనుండియు మోయాబీయుల యొద్దనుండియు అమ్మోనీయుల యొద్దనుండియు ఫిలిష్తీయుల యొద్దనుండియు అమాలేకీయుల యొద్దనుండియు రెహోబు కుమారుడగు హదదెజెరు అను సోబా రాజునొద్దనుండియు పట్టుకొనియుండెను.

2samoo 8:12 vaaTini ataDu siriyanula yoddanuMDiyu mOyaabeeyula yoddanuMDiyu ammOneeyula yoddanuMDiyu philishteeyula yoddanuMDiyu amaalaekeeyula yoddanuMDiyu rehObu kumaaruDagu hadadejeru anu sObaa raajunoddanuMDiyu paTTukoniyuMDenu.

2సమూ 8:13 దావీదు ఉప్పు లోయలో సిరియనులగు పదునెనిమిది వేలమందిని హతము చేసి తిరిగిరాగా అతని పేరు ప్రసిద్ధమాయెను.

2samoo 8:13 daaveedu uppu lOyalO siriyanulagu padunenimidi vaelamaMdini hatamu chaesi tirigiraagaa atani paeru prasiddhamaayenu.

2సమూ 8:14 మరియు ఎదోము దేశమందు అతడు దండునుంచెను. ఎదోమీయులు దావీదునకు దాసులు కాగా ఎదోము దేశమంతట అతడు కావలిదండుంచెను; దావీదు ఎక్కడికి పోయినను యెహోవా అతనిని కాపాడుచుండెను.

2samoo 8:14 mariyu edOmu daeSamaMdu ataDu daMDunuMchenu. edOmeeyulu daaveedunaku daasulu kaagaa edOmu daeSamaMtaTa ataDu kaavalidaMDuMchenu; daaveedu ekkaDiki pOyinanu yehOvaa atanini kaapaaDuchuMDenu.

2సమూ 8:15 దావీదు ఇశ్రాయేలీయులందరిమీద రాజై తన జనులనందరిని నీతి న్యాయములనుబట్టి యేలుచుండెను.

2samoo 8:15 daaveedu iSraayaeleeyulaMdarimeeda raajai tana janulanaMdarini neeti nyaayamulanubaTTi yaeluchuMDenu.

2సమూ 8:16 సెరూయా కుమారుడగు యోవాబు సైన్యమునకు అధిపతియై యుండెను. అహీలూదు కుమారుడగు యెహోషాపాతు రాజ్యపు దస్తావేజులమీద నుండెను.

2samoo 8:16 serooyaa kumaaruDagu yOvaabu sainyamunaku adhipatiyai yuMDenu. aheeloodu kumaaruDagu yehOshaapaatu raajyapu dastaavaejulameeda nuMDenu.

2సమూ 8:17 అహీటూబు కుమారుడగు సాదోకును అబ్యాతారు కుమారుడగు అహీమెలెకును యాజకులు; శెరాయా లేఖికుడు;

2samoo 8:17 aheeToobu kumaaruDagu saadOkunu abyaataaru kumaaruDagu aheemelekunu yaajakulu; Seraayaa laekhikuDu;

2సమూ 8:18 యెహోయాదా కుమారుడగు బెనాయా కెరేతీయులకును పెలేతీయులకును అధిపతి; దావీదు కుమారులు సభా ముఖ్యులు.

2samoo 8:18 yehOyaadaa kumaaruDagu benaayaa keraeteeyulakunu pelaeteeyulakunu adhipati; daaveedu kumaarulu sabhaa mukhyulu.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 9

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 9:1 యోనాతానునుబట్టి నేను ఉపకారము చూపుటకు సౌలు కుటుంబములో ఎవడైన కలడాయని దావీదు అడిగెను.

2samoo 9:1 yOnaataanunubaTTi naenu upakaaramu choopuTaku saulu kuTuMbamulO evaDaina kalaDaayani daaveedu aDigenu.

2సమూ 9:2 సౌలు కుటుంబమునకు సేవకుడగు సీబాయను ఒకడుండగా వారు అతనిని దావీదునొద్దకు పిలువనంపిరి. రాజు సీబావు నీవేగదా అని అడుగగా అతడు నీ దాసుడనైన నేనే సీబాను అనెను.

2samoo 9:2 saulu kuTuMbamunaku saevakuDagu seebaayanu okaDuMDagaa vaaru atanini daaveedunoddaku piluvanaMpiri. raaju seebaavu neevaegadaa ani aDugagaa ataDu nee daasuDanaina naenae seebaanu anenu.

2సమూ 9:3 రాజు యెహోవా నాకు దయచూపినట్లుగా నేను ఉపకారము చేయుటకు సౌలు కుటుంబములో ఎవడైననొకడు శేషించియున్నాడా యని అతని నడుగగా సీబా యోనాతానుకు కుంటికాళ్లు గల కుమారుడొకడున్నాడని రాజుతో మనవిచేసెను.

2samoo 9:3 raaju yehOvaa naaku dayachoopinaTlugaa naenu upakaaramu chaeyuTaku saulu kuTuMbamulO evaDainanokaDu SaeshiMchiyunnaaDaa yani atani naDugagaa seebaa yOnaataanuku kuMTikaaLlu gala kumaaruDokaDunnaaDani raajutO manavichaesenu.

2సమూ 9:4 అతడెక్కడ ఉన్నాడని రాజు అడుగగా సీబా చిత్తగించుము, అతడు లోదెబారులో అమ్మీయేలు కుమారుడగు మాకీరు ఇంట నున్నాడని రాజుతో అనెను.

2samoo 9:4 ataDekkaDa unnaaDani raaju aDugagaa seebaa chittagiMchumu, ataDu lOdebaarulO ammeeyaelu kumaaruDagu maakeeru iMTa nunnaaDani raajutO anenu.

2సమూ 9:5 అప్పుడు రాజైన దావీదు మనుష్యులను పంపి లోదెబారులో నున్న అమ్మీయేలు కుమారుడగు మాకీరు ఇంటనుండి అతని రప్పించెను.

2samoo 9:5 appuDu raajaina daaveedu manushyulanu paMpi lOdebaarulO nunna ammeeyaelu kumaaruDagu maakeeru iMTanuMDi atani rappiMchenu.

2సమూ 9:6 సౌలు కుమారుడైన యోనాతానునకు పుట్టిన మెఫీబోషెతు దావీదునొద్దకు వచ్చి సాగిలపడి నమస్కారము చేయగా దావీదు మెఫీబోషెతూ అని అతని పిలిచినప్పుడు అతడు చిత్తము, నీ దాసుడనైన నేనున్నాననెను.

2samoo 9:6 saulu kumaaruDaina yOnaataanunaku puTTina mepheebOshetu daaveedunoddaku vachchi saagilapaDi namaskaaramu chaeyagaa daaveedu mepheebOshetoo ani atani pilichinappuDu ataDu chittamu, nee daasuDanaina naenunnaananenu.

2సమూ 9:7 అందుకు దావీదు నీవు భయపడవద్దు, నీ తండ్రియైన యోనాతాను నిమిత్తము నిజముగా నేను నీకు ఉపకారము చూపి, నీ పితరుడైన సౌలు భూమి అంతయు నీకు మరల ఇప్పింతును; మరియు నీవు సదాకాలము నా బల్లయొద్దనే భోజనము చేయుదువని సెలవియ్యగా

2samoo 9:7 aMduku daaveedu neevu bhayapaDavaddu, nee taMDriyaina yOnaataanu nimittamu nijamugaa naenu neeku upakaaramu choopi, nee pitaruDaina saulu bhoomi aMtayu neeku marala ippiMtunu; mariyu neevu sadaakaalamu naa ballayoddanae bhOjanamu chaeyuduvani selaviyyagaa

2సమూ 9:8 అతడు నమస్కరించి చచ్చిన కుక్కవంటివాడనైన నాయెడల నీవు దయ చూపుటకు నీ దాసుడనగు నేను ఎంతటివాడను? అనెను.

2samoo 9:8 ataDu namaskariMchi chachchina kukkavaMTivaaDanaina naayeDala neevu daya choopuTaku nee daasuDanagu naenu eMtaTivaaDanu? anenu.

2సమూ 9:9 అప్పుడు రాజు సౌలు సేవకుడైన సీబాను పిలువనంపి సౌలునకును అతని కుటుంబమునకును కలిగిన సొత్తంతటిని నీ యజమానుని కుమారునికి నేనిప్పించియున్నాను;

2samoo 9:9 appuDu raaju saulu saevakuDaina seebaanu piluvanaMpi saulunakunu atani kuTuMbamunakunu kaligina sottaMtaTini nee yajamaanuni kumaaruniki naenippiMchiyunnaanu;

2సమూ 9:10 కాబట్టి నీవును నీ కుమారులును నీ దాసులును అతనికొరకు ఆ భూమిని సాగుబడిజేసి, నీ యజమానుని కుమారునికి భోజనమునకై ఆహారము కలుగునట్లు నీవు దాని పంట తేవలెను; నీ యజమానుని కుమారుడైన మెఫీబోషెతు ఎల్లప్పుడును నా బల్లయొద్దనే భోజనము చేయునని సెలవిచ్చెను. ఈ సీబాకు పదునైదుమంది కుమారులును ఇరువదిమంది దాసులును ఉండిరి.

2samoo 9:10 kaabaTTi neevunu nee kumaarulunu nee daasulunu atanikoraku aa bhoomini saagubaDijaesi, nee yajamaanuni kumaaruniki

bhOjanamunakai aahaaramu kalugunaTlu neevu daani paMTa taevalenu; nee yajamaanuni kumaaruDaina mepheebOshetu ellappuDunu naa ballayoddanae bhOjanamu chaeyunani selavichchenu. ee seebaaku padunaidumaMdi kumaarulunu iruvadimaMdi daasulunu uMDiri.

2సమూ 9:11 నా యేలినవాడగు రాజు తన దాసునికిచ్చిన యాజ్ఞ అంతటి చొప్పున నీ దాసుడనైన నేను చేసెదనని సీబా రాజుతో చెప్పెను. కాగా మెఫీబోషెతు రాజకుమారులలో ఒకడైనట్టుగా రాజు బల్లయొద్దనే భోజనము చేయుచుండెను.

2samoo 9:11 naa yaelinavaaDagu raaju tana daasunikichchina yaaj~na aMtaTi choppuna nee daasuDanaina naenu chaesedanani seebaa raajutO cheppenu. kaagaa mepheebOshetu raajakumaarulalO okaDainaTTugaa raaju ballayoddanae bhOjanamu chaeyuchuMDenu.

2సమూ 9:12 మెఫీబోషెతునకు ఒక చిన్న కుమారుడుండెను, వాని పేరు మీకా. మరియు సీబా యింటిలో కాపురమున్న వారందరు మెఫీబోషెతునకు దాసులుగా ఉండిరి.

2samoo 9:12 mepheebOshetunaku oka chinna kumaaruDuMDenu, vaani paeru meekaa. mariyu seebaa yiMTilO kaapuramunna vaaraMdaru mepheebOshetunaku daasulugaa uMDiri.

2సమూ 9:13 మెఫీబోషెతు యెరూషలేములో కాపురముండి సదాకాలము రాజు బల్లయొద్ద భోజనము చేయుచుండెను. అతని కాళ్లు రెండును కుంటివి.

2samoo 9:13 mepheebOshetu yerooshalaemulO kaapuramuMDi sadaakaalamu raaju ballayodda bhOjanamu chaeyuchuMDenu. atani kaaLlu reMDunu kuMTivi.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 10

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 10:1 పిమ్మట అమ్మోను రాజు మృతినొందగా అతని కుమారుడగు హానూను అతని రాజ్యము నేలుచుండెను.

2samoo 10:1 pimmaTa ammOnu raaju mRtinoMdagaa atani kumaaruDagu haanoonu atani raajyamu naeluchuMDenu.

2సమూ 10:2 దావీదు హానూను తండ్రియైన నాహాషు నాకు చేసిన ఉపకారమునకు నేను హానూనునకు ప్రత్యుపకారము చేతుననుకొని, అతని తండ్రి నిమిత్తము అతని నోదార్చుటకై తన సేవకులచేత సమాచారము పంపించెను. దావీదు సేవకులు అమ్మోనీయుల దేశములోనికి రాగా

2samoo 10:2 daaveedu haanoonu taMDriyaina naahaashu naaku chaesina upakaaramunaku naenu haanoonunaku pratyupakaaramu chaetunanukoni, atani taMDri nimittamu atani nOdaarchuTakai tana saevakulachaeta samaachaaramu paMpiMchenu. daaveedu saevakulu ammOneeyula daeSamulOniki raagaa

2సమూ 10:3 అమ్మోనీయుల ఘనులు తమ రాజగు హానూనుతో ఈలాగు మనవిచేసిరి నీ తండ్రిని సన్మానించుటకే దావీదు నీయొద్దకు ఓదార్చువారిని పంపెనని నీవనుకొనుచున్నావా? ఈ పట్టణమును నాశము చేయవలెనని దాని శోధించుటకై వారిని అతడు వేగు నిమిత్తమే పంపించియున్నాడని నీకు తోచలేదా?

2samoo 10:3 ammOneeyula ghanulu tama raajagu haanoonutO eelaagu manavichaesiri nee taMDrini sanmaaniMchuTakae daaveedu neeyoddaku Odaarchuvaarini paMpenani neevanukonuchunnaavaa? ee paTTaNamunu naaSamu chaeyavalenani daani SOdhiMchuTakai vaarini ataDu vaegu nimittamae paMpiMchiyunnaaDani neeku tOchalaedaa?

2సమూ 10:4 అంతట హానూను దావీదు పంపించిన సేవకులను పట్టుకొని, సగము గడ్డము గొరిగించి, వారు తొడుగుకొనిన బట్టలను నడిమికి పిఱ్ఱలమట్టుకు కత్తిరించి వారిని వెళ్లగొట్టెను.

2samoo 10:4 aMtaTa haanoonu daaveedu paMpiMchina saevakulanu paTTukoni, sagamu gaDDamu gorigiMchi, vaaru toDugukonina baTTalanu naDimiki pi~r~ralamaTTuku kattiriMchi vaarini veLlagoTTenu.

2సమూ 10:5 ఈ సంగతి దావీదునకు వినబడినప్పుడు, ఆ మనుష్యులు బహు సిగ్గునొందిరని వారిని ఎదుర్కొనుటకై మనుష్యులను పంపించి మీ గడ్డములు పెరుగువరకు యెరికో పట్టణమందు ఆగి అటు తరువాత రండని వారితో చెప్పుడనెను.

2samoo 10:5 ee saMgati daaveedunaku vinabaDinappuDu, aa manushyulu bahu siggunoMdirani vaarini edurkonuTakai manushyulanu paMpiMchi mee gaDDamulu peruguvaraku yerikO paTTaNamaMdu aagi aTu taruvaata raMDani vaaritO cheppuDanenu.

2సమూ 10:6 దావీదు దృష్టికి మనలను మనము హేయపరచుకొంటిమని అమ్మోనీయులు గ్రహించి దూతలను పంపి, బేత్రెహోబుతోను అరాము సోబాతోను చేరిన సిరియనులలోనుండి యిరువదివేల మంది కాల్బలమును, మయకా రాజు నొద్దనుండి వెయ్యిమంది బంటులను, టోబులోనుండి పండ్రెండు వేలమంది బంటులను జీతమునకు పిలిపించుకొనిరి.

2samoo 10:6 daaveedu dRshTiki manalanu manamu haeyaparachukoMTimani ammOneeyulu grahiMchi dootalanu paMpi, baetrehObutOnu araamu sObaatOnu chaerina siriyanulalOnuMDi yiruvadivaela maMdi kaalbalamunu, mayakaa raaju noddanuMDi veyyimaMdi baMTulanu, TObulOnuMDi paMDreMDu vaelamaMdi baMTulanu jeetamunaku pilipiMchukoniri.

2సమూ 10:7 దావీదు ఈ సంగతి విని, యోవాబును శూరుల దండంతటిని పంపెను.

2samoo 10:7 daaveedu ee saMgati vini, yOvaabunu Soorula daMDaMtaTini paMpenu.

2సమూ 10:8 అమ్మోనీయులు బయలుదేరి గుమ్మమునకెదురుగా యుద్ధపంక్తులు తీర్చిరి. సోబా సిరియనులును రెహోబు సిరియనులును మయకావారును టోబువారును విడిగా పొలములో నిలిచిరి.

2samoo 10:8 ammOneeyulu bayaludaeri gummamunakedurugaa yuddhapaMktulu teerchiri. sObaa siriyanulunu rehObu siriyanulunu mayakaavaarunu TObuvaarunu viDigaa polamulO nilichiri.

2సమూ 10:9 యోవాబు తనకు వెనుకను ముందును వారు యుద్ధపంక్తులు తీర్చియుండుట చూచి, ఇశ్రాయేలీయులలో బలాఢ్యులను ఏర్పరచి పంక్తులు తీర్చి సిరియనులను ఎదుర్కొనబోయెను.

2samoo 10:9 yOvaabu tanaku venukanu muMdunu vaaru yuddhapaMktulu teerchiyuMDuTa choochi, iSraayaeleeyulalO balaaDhyulanu aerparachi paMktulu teerchi siriyanulanu edurkonabOyenu.

2సమూ 10:10 అమ్మోనీయులను ఎదుర్కొనుటకై మిగిలినవారిని తన సహోదరుడగు

2samoo 10:10 ammOneeyulanu edurkonuTakai migilinavaarini tana sahOdaruDagu

2సమూ 10:11 అబీషైకి అప్పగించి సిరియనుల బలము నాకు మించినయెడల నీవు నన్ను ఆదుకొనవలెను, అమ్మోనీయుల బలము నీకు మించినయెడల నేను వచ్చి నిన్ను ఆదుకొందునని చెప్పి అమ్మోనీయులను ఎదుర్కొనుటకై తనవారిని వ్యూహపరచెను.

2samoo 10:11 abeeshaiki appagiMchi siriyanula balamu naaku miMchinayeDala neevu nannu aadukonavalenu, ammOneeyula balamu neeku miMchinayeDala naenu vachchi ninnu aadukoMdunani cheppi ammOneeyulanu edurkonuTakai tanavaarini vyoohaparachenu.

2సమూ 10:12 అప్పుడు ధైర్యము తెచ్చుకొమ్ము, మన జనులను మన దేవుని పట్టణములను తలంచుకొని ధైర్యము తెచ్చుకొందము, తన దృష్టికి ఏది యనుకూలమో యెహోవా దానిని చేయును గాక అని అబీషైతో చెప్పి

2samoo 10:12 appuDu dhairyamu techchukommu, mana janulanu mana daevuni paTTaNamulanu talaMchukoni dhairyamu techchukoMdamu, tana dRshTiki aedi yanukoolamO yehOvaa daanini chaeyunu gaaka ani abeeshaitO cheppi

2సమూ 10:13 యోవాబును అతనితోకూడ నున్నవారును సిరియనులతో యుద్ధము చేయ బయలుదేరగానే వారు అతని యెదుట నిలువజాలక పారిపోయిరి.

2samoo 10:13 yOvaabunu atanitOkooDa nunnavaarunu siriyanulatO yuddhamu chaeya bayaludaeragaanae vaaru atani yeduTa niluvajaalaka paaripOyiri.

2సమూ 10:14 సిరియనులు పారిపోవుట అమ్మోనీయులు చూచి వారును అబీషై యెదుట నిలువలేక పారిపోయి పట్టణములో చొరబడగా, యోవాబు అమ్మోనీయులను విడిచి యెరూషలేమునకు వచ్చెను.

2samoo 10:14 siriyanulu paaripOvuTa ammOneeyulu choochi vaarunu abeeshai yeduTa niluvalaeka paaripOyi paTTaNamulO chorabaDagaa, yOvaabu ammOneeyulanu viDichi yerooshalaemunaku vachchenu.

2సమూ 10:15 అయితే సిరియనులు తాము ఇశ్రాయేలీయుల చేతిలో ఓడిపోతిమని తెలిసికొని గుంపుకూడిరి.

2samoo 10:15 ayitae siriyanulu taamu iSraayaeleeyula chaetilO ODipOtimani telisikoni guMpukooDiri.

2సమూ 10:16 హదదెజరు నదియవతలనున్న సిరియనులను పిలువనంపగా వారు హేలామునకు వచ్చిరి.

2samoo 10:16 hadadejaru nadiyavatalanunna siriyanulanu piluvanaMpagaa vaaru haelaamunaku vachchiri.

2సమూ 10:17 హదదెజరు సైన్యాధిపతియగు షోబకు వీరికి అధిపతిగా ఉండెను. దావీదునకు ఈ వార్త వినబడినప్పుడు అతడు ఇశ్రాయేలీయులనందరిని సమకూర్చి యొర్దానునది దాటి హేలామునకు వచ్చెను.

2samoo 10:17 hadadejaru sainyaadhipatiyagu shObaku veeriki adhipatigaa uMDenu. daaveedunaku ee vaarta vinabaDinappuDu ataDu iSraayaeleeyulanaMdarini samakoorchi yordaanunadi daaTi haelaamunaku vachchenu.

2సమూ 10:18 సిరియనులు సన్నద్ధులై దావీదును ఎదుర్కొనవచ్చి అతనితో యుద్ధము కలిపి ఇశ్రాయేలీయుల యెదుట నిలువజాలక పారిపోగా, దావీదు సిరియనులలో ఏడు వందలమంది రథికులను నలువదివేల మంది గుఱ్ఱపు రౌతులను హతము చేసెను. మరియు వారి సైన్యాధిపతియగు షోబకు దావీదు చేతిలో ఓడిపోయి అచ్చటనే చచ్చెను.

2samoo 10:18 siriyanulu sannaddhulai daaveedunu edurkonavachchi atanitO yuddhamu kalipi iSraayaeleeyula yeduTa niluvajaalaka paaripOgaa, daaveedu siriyanulalO aeDu vaMdalamaMdi rathikulanu naluvadivaela maMdi gu~r~rapu rautulanu hatamu chaesenu. mariyu vaari sainyaadhipatiyagu shObaku daaveedu chaetilO ODipOyi achchaTanae chachchenu.

2సమూ 10:19 హదదెజరునకు సేవకులగు రాజులందరు తాము ఇశ్రాయేలీయుల యెదుట నిలువలేకుండ కొట్టబడియుండుట చూచి ఇశ్రాయేలీయులతో సమాధానపడి వారికి లోబడిరి. సిరియనులు భయాక్రాంతులై అమ్మోనీయులకు ఇక సహాయము చేయుట మానిరి.

2samoo 10:19 hadadejarunaku saevakulagu raajulaMdaru taamu iSraayaeleeyula yeduTa niluvalaekuMDa koTTabaDiyuMDuTa choochi iSraayaeleeyulatO samaadhaanapaDi vaariki lObaDiri. siriyanulu bhayaakraaMtulai ammOneeyulaku ika sahaayamu chaeyuTa maaniri.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 11

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 11:1 వసంతకాలమున రాజులు యుద్ధమునకు బయలుదేరు సమయమున దావీదు యోవాబును అతనివారిని ఇశ్రాయేలీయులనందరిని పంపగా వారు అమ్మోనీయులను సంహరించి రబ్బా పట్టణమును ముట్టడివేసిరి; అయితే దావీదు యెరూషలేమునందు నిలిచెను.

2samoo 11:1 vasaMtakaalamuna raajulu yuddhamunaku bayaludaeru samayamuna daaveedu yOvaabunu atanivaarini iSraayaeleeyulanaMdarini paMpagaa vaaru ammOneeyulanu saMhariMchi rabbaa paTTaNamunu muTTaDivaesiri; ayitae daaveedu yerooshalaemunaMdu nilichenu.

2సమూ 11:2 ఒకానొక దినమున ప్రొద్దు గ్రుంకువేళ దావీదు పడకమీదనుండి లేచి రాజనగరి మిద్దెమీద నడుచుచు పైనుండి చూచుచుండగా స్నానముచేయు ఒక స్త్రీ కనబడెను.

2samoo 11:2 okaanoka dinamuna proddu gruMkuvaeLa daaveedu paDakameedanuMDi laechi raajanagari middemeeda naDuchuchu painuMDi choochuchuMDagaa snaanamuchaeyu oka stree kanabaDenu.

2సమూ 11:3 ఆమె బహు సౌందర్యవతియై యుండుట చూచి దావీదు దాని సమాచారము తెలిసికొనుటకై యొక దూతను పంపెను, అతడు వచ్చి ఆమె ఏలీయాము కుమార్తెయు హిత్తీయుడగు ఊరియాకు భార్యయునైన బత్షెబ అని తెలియజేయగా

2samoo 11:3 aame bahu sauMdaryavatiyai yuMDuTa choochi daaveedu daani samaachaaramu telisikonuTakai yoka dootanu paMpenu, ataDu vachchi aame aeleeyaamu kumaarteyu hitteeyuDagu ooriyaaku bhaaryayunaina batsheba ani teliyajaeyagaa

2సమూ 11:4 దావీదు దూతలచేత ఆమెను పిలువనంపెను. ఆమె అతనియొద్దకు రాగా అతడు ఆమెతో శయనించెను; కలిగిన అపవిత్రత పోగొట్టుకొని ఆమె తన యింటికి మరల వచ్చెను.

2samoo 11:4 daaveedu dootalachaeta aamenu piluvanaMpenu. aame ataniyoddaku raagaa ataDu aametO SayaniMchenu; kaligina apavitrata pOgoTTukoni aame tana yiMTiki marala vachchenu.

2సమూ 11:5 ఆ స్త్రీ గర్భవతియై నేను గర్భవతినైతినని దావీదునకు వర్తమానము పంపగా

2samoo 11:5 aa stree garbhavatiyai naenu garbhavatinaitinani daaveedunaku vartamaanamu paMpagaa

2సమూ 11:6 దావీదు హిత్తీయుడగు ఊరియాను నాయొద్దకు పంపుమని దూత ద్వారా యోవాబునకు ఆజ్ఞ ఇచ్చెను.

2samoo 11:6 daaveedu hitteeyuDagu ooriyaanu naayoddaku paMpumani doota dvaaraa yOvaabunaku aaj~na ichchenu.

2సమూ 11:7 ఊరియా దావీదు నొద్దకు రాగా దావీదు యోవాబు యోగక్షేమమును జనుల యోగక్షేమమును యుద్ధ సమాచారమును అడిగెను.

2samoo 11:7 ooriyaa daaveedu noddaku raagaa daaveedu yOvaabu yOgakshaemamunu janula yOgakshaemamunu yuddha samaachaaramunu aDigenu.

2సమూ 11:8 తరువాత దావీదు ఇంటికిపోయి శ్రమ తీర్చుకొనుమని ఊరియాకు సెలవియ్యగా, ఊరియా రాజనగరిలోనుండి బయలువెళ్లెను.

2samoo 11:8 taruvaata daaveedu iMTikipOyi Srama teerchukonumani ooriyaaku selaviyyagaa, ooriyaa raajanagarilOnuMDi bayaluveLlenu.

2సమూ 11:9 అతనివెనుక రాజు ఫలాహారము అతని యొద్దకు పంపించెను గాని ఊరియా తన యింటికి వెళ్లక తన యేలినవాని సేవకులతో కూడ రాజనగరి ద్వారమున పండుకొనెను.

2samoo 11:9 atanivenuka raaju phalaahaaramu atani yoddaku paMpiMchenu gaani ooriyaa tana yiMTiki veLlaka tana yaelinavaani saevakulatO kooDa raajanagari dvaaramuna paMDukonenu.

2సమూ 11:10 ఊరియా తన యింటికి పోలేదను మాట దావీదునకు వినబడినప్పుడు దావీదు ఊరియాను పిలిపించి నీవు ప్రయాణముచేసి వచ్చితివి గదా; యింటికి వెళ్లకపోతివేమని యడుగగా

2samoo 11:10 ooriyaa tana yiMTiki pOlaedanu maaTa daaveedunaku vinabaDinappuDu daaveedu ooriyaanu pilipiMchi neevu prayaaNamuchaesi vachchitivi gadaa; yiMTiki veLlakapOtivaemani yaDugagaa

2సమూ 11:11 ఊరియా మందసమును ఇశ్రాయేలు వారును యూదావారును గుడారములలో నివసించుచుండగను, నా యధిపతియగు యోవాబును నా యేలినవాడవగు నీ సేవకులును బయట దండులో నుండగను, భోజనపానములు చేయుటకును నా భార్యయొద్ద పరుండుటకును నేను ఇంటికిపోదునా? నీ తోడు నీ ప్రాణముతోడు నేనాలాగు చేయువాడను కానని దావీదుతో అనెను.

2samoo 11:11 ooriyaa maMdasamunu iSraayaelu vaarunu yoodaavaarunu guDaaramulalO nivasiMchuchuMDaganu, naa yadhipatiyagu yOvaabunu naa yaelinavaaDavagu nee saevakulunu bayaTa daMDulO nuMDaganu, bhOjanapaanamulu chaeyuTakunu naa bhaaryayodda paruMDuTakunu naenu iMTikipOdunaa? nee tODu nee praaNamutODu naenaalaagu chaeyuvaaDanu kaanani daaveedutO anenu.

2సమూ 11:12 దావీదు నేడును నీవిక్కడ నుండుము, రేపు నీకు సెలవిత్తునని ఊరియాతో అనగా ఊరియా నాడును మరునాడును యెరూషలేములో నిలిచెను.

2samoo 11:12 daaveedu naeDunu neevikkaDa nuMDumu, raepu neeku selavittunani ooriyaatO anagaa ooriyaa naaDunu marunaaDunu yerooshalaemulO nilichenu.

2సమూ 11:13 అంతలో దావీదు అతనిని భోజనమునకు పిలిపించెను; అతడు బాగుగా తిని త్రాగిన తరువాత దావీదు అతని మత్తునిగా చేసెను; సాయంత్రమున అతడు బయలువెళ్లి తన యింటికి పోక తన యేలినవాని సేవకుల మధ్య పడకమీద పండుకొనెను.

2samoo 11:13 aMtalO daaveedu atanini bhOjanamunaku pilipiMchenu; ataDu baagugaa tini traagina taruvaata daaveedu atani mattunigaa chaesenu; saayaMtramuna ataDu bayaluveLli tana yiMTiki pOka tana yaelinavaani saevakula madhya paDakameeda paMDukonenu.

2సమూ 11:14 ఉదయమున దావీదు యుద్ధము మోపుగా జరుగుచున్నచోట ఊరియాను ముందుపెట్టి అతడు కొట్టబడి హతమగునట్లు నీవు అతనియొద్దనుండి వెళ్లిపొమ్మని

2samoo 11:14 udayamuna daaveedu yuddhamu mOpugaa jaruguchunnachOTa ooriyaanu muMdupeTTi ataDu koTTabaDi hatamagunaTlu neevu ataniyoddanuMDi veLlipommani

2సమూ 11:15 యోవాబునకు ఉత్తరము వ్రాయించి ఊరియా చేత పంపించెను.

2samoo 11:15 yOvaabunaku uttaramu vraayiMchi ooriyaa chaeta paMpiMchenu.

2సమూ 11:16 యోవాబు పట్టణమును ముట్టడివేయుచుండగా, ధైర్యవంతులుండు స్థలమును గుర్తించి ఆ స్థలమునకు ఊరియాను పంపెను.

2samoo 11:16 yOvaabu paTTaNamunu muTTaDivaeyuchuMDagaa, dhairyavaMtuluMDu sthalamunu gurtiMchi aa sthalamunaku ooriyaanu paMpenu.

2సమూ 11:17 ఆ పట్టణపువారు బయలుదేరి యోవాబుతో యుద్ధమునకు రాగా దావీదు సేవకులలో కొందరు కూలిరి, హిత్తీయుడగు ఊరియాయును హతమాయెను.

2samoo 11:17 aa paTTaNapuvaaru bayaludaeri yOvaabutO yuddhamunaku raagaa daaveedu saevakulalO koMdaru kooliri, hitteeyuDagu ooriyaayunu hatamaayenu.

2సమూ 11:18 కాబట్టి యోవాబు యుద్ధ సమాచారమంతయు దావీదునొద్దకు పంపి దూతతో ఇట్లనెను

2samoo 11:18 kaabaTTi yOvaabu yuddha samaachaaramaMtayu daaveedunoddaku paMpi dootatO iTlanenu

2సమూ 11:19 యుద్ధ సమాచారము నీవు రాజుతో చెప్పి చాలించిన తరువాత రాజు కోపము తెచ్చుకొని యుద్ధము చేయునప్పుడు మీరెందుకు పట్టణము దగ్గరకు పోతిరి?

2samoo 11:19 yuddha samaachaaramu neevu raajutO cheppi chaaliMchina taruvaata raaju kOpamu techchukoni yuddhamu chaeyunappuDu meereMduku paTTaNamu daggaraku pOtiri?

2సమూ 11:20 గోడమీదనుండి వారు అంబులు వేయుదురని మీకు తెలియకపోయెనా?

2samoo 11:20 gODameedanuMDi vaaru aMbulu vaeyudurani meeku teliyakapOyenaa?

2సమూ 11:21 ఎరుబ్బెషెతు కుమారుడైన అబీమెలెకు ఏలాగు హతమాయెను? ఒక స్త్రీ తిరుగటిరాతి తునక ఎత్తి గోడమీదనుండి అతనిమీద వేసినందున అతడు తేబేసు దగ్గర హతమాయెను గదా? ప్రాకారము దగ్గరకు మీరెందుకు పోతిరని నిన్నడిగినయెడల నీవు తమరి సేవకుడగు ఊరియాయు హతమాయెనని చెప్పుమని బోధించి దూతను పంపెను.

2samoo 11:21 erubbeshetu kumaaruDaina abeemeleku aelaagu hatamaayenu? oka stree tirugaTiraati tunaka etti gODameedanuMDi atanimeeda vaesinaMduna ataDu taebaesu daggara hatamaayenu gadaa? praakaaramu daggaraku meereMduku pOtirani ninnaDiginayeDala neevu tamari saevakuDagu ooriyaayu hatamaayenani cheppumani bOdhiMchi dootanu paMpenu.

2సమూ 11:22 దూత పోయి యోవాబు పంపిన వర్తమానమంతయు దావీదునకు తెలియజేసెను.

2samoo 11:22 doota pOyi yOvaabu paMpina vartamaanamaMtayu daaveedunaku teliyajaesenu.

2సమూ 11:23 ఎట్లనగా ఆ మనుష్యులు మమ్మును ఓడించుచు పొలములోనికి మాకెదురు రాగా మేము వారిని గుమ్మమువరకు వెంటాడి గెలిచితివి.

2samoo 11:23 eTlanagaa aa manushyulu mammunu ODiMchuchu polamulOniki maakeduru raagaa maemu vaarini gummamuvaraku veMTaaDi gelichitiviu.

2సమూ 11:24 అప్పుడు ప్రాకారముమీదనుండి విలుకాండ్రు తమ సేవకులమీద అంబులువేయగా రాజు సేవకులలో కొందరు హతమైరి, తమరి సేవకుడైన హిత్తీయుడగు ఊరియాకూడ హతమాయెను.

2samoo 11:24 appuDu praakaaramumeedanuMDi vilukaaMDru tama saevakulameeda aMbuluvaeyagaa raaju saevakulalO koMdaru hatamairi, tamari saevakuDaina hitteeyuDagu ooriyaakooDa hatamaayenu.

2సమూ 11:25 అందుకు దావీదు నీవు యోవాబుతో ఈ మాట చెప్పుము ఆ సంగతినిబట్టి నీవు చింతపడకుము; ఖడ్గము ఒకప్పుడు ఒకనిమీదను ఒకప్పుడు మరియొకనిమీదను పడుట కద్దు; పట్టణముమీద యుద్ధము మరి బలముగా జరిపి దానిని పడగొట్టుమని చెప్పి, నీవు యోవాబును ధైర్యపరచి చెప్పుమని ఆ దూతకు ఆజ్ఞ ఇచ్చి పంపెను.

2samoo 11:25 aMduku daaveedu neevu yOvaabutO ee maaTa cheppumu aa saMgatinibaTTi neevu chiMtapaDakumu; khaDgamu okappuDu okanimeedanu okappuDu mariyokanimeedanu paDuTa kaddu; paTTaNamumeeda yuddhamu mari balamugaa jaripi daanini paDagoTTumani cheppi, neevu yOvaabunu dhairyaparachi cheppumani aa dootaku aaj~na ichchi paMpenu.

2సమూ 11:26 ఊరియా భార్య తన భర్తయగు ఊరియా హతమైన సంగతి విని తన భర్తకొరకు అంగలార్చెను.

2samoo 11:26 ooriyaa bhaarya tana bhartayagu ooriyaa hatamaina saMgati vini tana bhartakoraku aMgalaarchenu.

2సమూ 11:27 అంగలార్పు కాలము తీరిన తరువాత దావీదు దూతలను పంపి ఆమెను తన నగరికి తెప్పించుకొనగా ఆమె అతనికి భార్యయయి అతనికొక కుమారుని కనెను. అయితే దావీదు చేసినది యెహోవా దృష్టికి దుష్కార్యముగా ఉండెను.

2samoo 11:27 aMgalaarpu kaalamu teerina taruvaata daaveedu dootalanu paMpi aamenu tana nagariki teppiMchukonagaa aame ataniki bhaaryayayi atanikoka kumaaruni kanenu. ayitae daaveedu chaesinadi yehOvaa dRshTiki dushkaaryamugaa uMDenu.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 12

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 12:1 కావున యెహోవా నాతానును దావీదునొద్దకు పంపెను; అతడు వచ్చి దావీదుతో ఇట్లనెను ఒకానొక పట్టణమందు ఇద్దరు మనుష్యులు ఉండిరి.

2samoo 12:1 kaavuna yehOvaa naataanunu daaveedunoddaku paMpenu; ataDu vachchi daaveedutO iTlanenu okaanoka paTTaNamaMdu iddaru manushyulu uMDiri.

2సమూ 12:2 ఒకడు ఐశ్వర్యవంతుడు ఒకడు దరిద్రుడు. ఐశ్వర్యవంతునికి విస్తారమైన గొఱ్ఱలును గొడ్లును కలిగియుండెను.

2samoo 12:2 okaDu aiSvaryavaMtuDu okaDu daridruDu. aiSvaryavaMtuniki vistaaramaina go~r~ralunu goDlunu kaligiyuMDenu.

2సమూ 12:3 అయితే ఆ దరిద్రునికి తాను కొనుక్కొనిన యొక చిన్న ఆడు గొఱ్ఱపిల్ల తప్ప ఏమియు లేకపోయెను. వాడు దానిని పెంచుకొనుచుండగా అది వానియొద్దను వాని బిడ్డలయొద్దను ఉండి పెరిగి వాని చేతిముద్దలు తినుచు వాని గిన్నెలోనిది త్రాగుచు వాని కౌగిట పండుకొనుచు వానికి కుమార్తెవలె ఉండెను.

2samoo 12:3 ayitae aa daridruniki taanu konukkonina yoka chinna aaDu go~r~rapilla tappa aemiyu laekapOyenu. vaaDu daanini peMchukonuchuMDagaa adi vaaniyoddanu vaani biDDalayoddanu uMDi perigi vaani chaetimuddalu tinuchu vaani ginnelOnidi traaguchu vaani kaugiTa paMDukonuchu vaaniki kumaartevale uMDenu.

2సమూ 12:4 అట్లుండగా మార్గస్థుడొకడు ఐశ్వర్యవంతునియొద్దకు వచ్చెను. అతడు తనయొద్దకు వచ్చిన మార్గస్థునికి ఆయత్తము చేయుటకు తన గొఱ్ఱలలోగాని గొడ్లలోగాని దేనిని ముట్టనొల్లక, ఆ దరిద్రుని గొఱ్ఱపిల్లను పట్టుకొని, తనయొద్దకు వచ్చినవానికి ఆయత్తము చేసెను.

2samoo 12:4 aTluMDagaa maargasthuDokaDu aiSvaryavaMtuniyoddaku vachchenu. ataDu tanayoddaku vachchina maargasthuniki aayattamu chaeyuTaku tana go~r~ralalOgaani goDlalOgaani daenini muTTanollaka, aa daridruni go~r~rapillanu paTTukoni, tanayoddaku vachchinavaaniki aayattamu chaesenu.

2సమూ 12:5 దావీదు ఈ మాట విని ఆ మనుష్యునిమీద బహుగా కోపించు కొని యెహోవా జీవముతోడు నిశ్చయముగా ఈ కార్యము చేసినవాడు మరణపాత్రుడు.

2samoo 12:5 daaveedu ee maaTa vini aa manushyunimeeda bahugaa kOpiMchu koni yehOvaa jeevamutODu niSchayamugaa ee kaaryamu chaesinavaaDu maraNapaatruDu.

2సమూ 12:6 వాడు కనికరము లేక యీ కార్యము చేసెను గనుక ఆ గొఱ్ఱపిల్లకు ప్రతిగా నాలుగు గొఱ్ఱపిల్లల నియ్యవలెనని నాతానుతో అనెను.

2samoo 12:6 vaaDu kanikaramu laeka yee kaaryamu chaesenu ganuka aa go~r~rapillaku pratigaa naalugu go~r~rapillala niyyavalenani naataanutO anenu.

2సమూ 12:7 నాతాను దావీదును చూచి ఆ మనుష్యుడవు నీవే. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా ఇశ్రాయేలీయులమీద నేను నిన్ను రాజుగా పట్టాభిషేకముచేసి సౌలుచేతిలోనుండి నిన్ను విడిపించి నీ యజమానుని నగరిని నీకనుగ్రహించి

2samoo 12:7 naataanu daaveedunu choochi aa manushyuDavu neevae. iSraayaeleeyula daevuDaina yehOvaa selavichchunadaemanagaa iSraayaeleeyulameeda naenu ninnu raajugaa paTTaabhishaekamuchaesi sauluchaetilOnuMDi ninnu viDipiMchi nee yajamaanuni nagarini neekanugrahiMchi

2సమూ 12:8 నీ యజమానుని స్త్రీలను నీ కౌగిట చేర్చి ఇశ్రాయేలువారిని యూదావారిని నీ కప్పగించితిని. ఇది చాలదని నీవనుకొనినయెడల నేను మరి ఎక్కువగా నీకిచ్చియుందును.

2samoo 12:8 nee yajamaanuni streelanu nee kaugiTa chaerchi iSraayaeluvaarini yoodaavaarini nee kappagiMchitini. idi chaaladani neevanukoninayeDala naenu mari ekkuvagaa neekichchiyuMdunu.

2సమూ 12:9 నీవు యెహోవా మాటను తృణీకరించి ఆయన దృష్టికి చెడుతనము చేసితివేమి? హిత్తీయుడగు ఊరియాను కత్తిచేత చంపించి అతని భార్యను నీకు భార్యయగునట్లుగా నీవు పట్టుకొనియున్నావు; అమ్మోనీయులచేత నీవతని చంపించితివి గదా?

2samoo 12:9 neevu yehOvaa maaTanu tRNeekariMchi aayana dRshTiki cheDutanamu chaesitivaemi? hitteeyuDagu ooriyaanu katticheta chaMpiMchi atani bhaaryanu neeku bhaaryayagunaTlugaa neevu paTTukoniyunnaavu; ammOneeyulachaeta neevatani chaMpiMchitivi gadaa?

2సమూ 12:10 నీవు నన్ను లక్ష్యము చేయక హిత్తీయుడగు ఊరియా భార్యను నీకు భార్యయగునట్లు తీసికొనినందున నీ యింటివారికి సదాకాలము యుద్ధము కలుగును.

2samoo 12:10 neevu nannu lakshyamu chaeyaka hitteeyuDagu ooriyaa bhaaryanu neeku bhaaryayagunaTlu teesikoninaMduna nee yiMTivaariki sadaakaalamu yuddhamu kalugunu.

2సమూ 12:11 నా మాట ఆలకించుము; యెహోవానగు నేను సెలవిచ్చునదేమనగా నీ యింటివారి మూలముననే నేను నీకు అపాయము పుట్టింతును; నీవు చూచుచుండగా నేను నీ భార్యలను తీసి నీ చేరువవాని కప్పగించెదను.

2samoo 12:11 naa maaTa aalakiMchumu; yehOvaanagu naenu selavichchunadaemanagaa nee yiMTivaari moolamunanae naenu neeku apaayamu puTTiMtunu; neevu choochuchuMDagaa naenu nee bhaaryalanu teesi nee chaeruvavaani kappagiMchedanu.

2సమూ 12:12 పగటియందు వాడు వారితో శయనించును. నీవు ఈ కార్యము రహస్యముగా చేసితివిగాని ఇశ్రాయేలీయులందరు చూచుచుండగా పగటియందే నేను చెప్పినదానిని చేయింతును అనెను.

2samoo 12:12 pagaTiyaMdu vaaDu vaaritO SayaniMchunu. neevu ee kaaryamu rahasyamugaa chaesitivigaani iSraayaeleeyulaMdaru choochuchuMDagaa pagaTiyaMdae naenu cheppinadaanini chaeyiMtunu anenu.

2సమూ 12:13 నేను పాపము చేసితినని దావీదు నాతానుతో అనగా నాతాను నీవు చావకుండునట్లు యెహోవా నీ పాపమును పరిహరించెను.

2samoo 12:13 naenu paapamu chaesitinani daaveedu naataanutO anagaa naataanu neevu chaavakuMDunaTlu yehOvaa nee paapamunu parihariMchenu.

2సమూ 12:14 అయితే ఈ కార్యమువలన యెహోవాను దూషించుటకు ఆయన శత్రువులకు నీవు గొప్ప హేతువు కలుగజేసితివి

2samoo 12:14 ayitae ee kaaryamuvalana yehOvaanu dooshiMchuTaku aayana Satruvulaku neevu goppa haetuvu kalugajaesitivi

2సమూ 12:15 గనుక నీకు పుట్టిన బిడ్డ నిశ్చయముగా చచ్చునని దావీదుతో చెప్పి తన యింటికి వెళ్లెను.

2samoo 12:15 ganuka neeku puTTina biDDa niSchayamugaa chachchunani daaveedutO cheppi tana yiMTiki veLlenu.

2సమూ 12:16 యెహోవా ఊరియా భార్య దావీదునకు కనిన బిడ్డను మొత్తినందున అది బహు జబ్బుపడెను.

2samoo 12:16 yehOvaa ooriyaa bhaarya daaveedunaku kanina biDDanu mottinaMduna adi bahu jabbupaDenu.

2సమూ 12:17 దావీదు ఉపవాసముండి లోపలికిపోయి రాత్రి అంతయు నేల పడియుండి బిడ్డకొరకు దేవుని బతిమాలగా, ఇంటిలో ఎన్నికయైనవారు లేచి అతనిని నేలనుండి లేవనెత్తుటకు వచ్చిరిగాని అతడు సమ్మతింపక వారితోకూడ భోజనము చేయక యుండెను.

2samoo 12:17 daaveedu upavaasamuMDi lOpalikipOyi raatri aMtayu naela paDiyuMDi biDDakoraku daevuni batimaalagaa, iMTilO ennikayainavaaru laechi atanini naelanuMDi laevanettuTaku vachchirigaani ataDu sammatiMpaka vaaritOkooDa bhOjanamu chaeyaka yuMDenu.

2సమూ 12:18 ఏడవ దినమున బిడ్డ చావగా బిడ్డ ప్రాణముతో ఉండగా మేము అతనితో మాటిలాడినప్పుడు అతడు మా మాటలు వినక యుండెను.

2samoo 12:18 aeDava dinamuna biDDa chaavagaa biDDa praaNamutO uMDagaa maemu atanitO maaTilaaDinappuDu ataDu maa maaTalu vinaka yuMDenu.

2సమూ 12:19 ఇప్పుడు బిడ్డ చనిపోయెనని మనము అతనితో చెప్పినయెడల తనకుతాను హాని చేసికొనునేమో యనుకొని, దావీదు సేవకులు బిడ్డ చనిపోయెనను సంగతి అతనితో చెప్ప వెరచిరి. అయితే దావీదు తన సేవకులు గుసగుసలాడుట చూచి బిడ్డ చనిపోయెనను సంగతి గ్రహించి బిడ్డ చనిపోయెనా అని తన సేవకుల నడుగగా వారు చనిపోయెననిరి.

2samoo 12:19 ippuDu biDDa chanipOyenani manamu atanitO cheppinayeDala tanakutaanu haani chaesikonunaemO yanukoni, daaveedu saevakulu biDDa chanipOyenanu saMgati atanitO cheppa verachiri. ayitae daaveedu tana saevakulu gusagusalaaDuTa choochi biDDa chanipOyenanu saMgati grahiMchi biDDa chanipOyenaa ani tana saevakula naDugagaa vaaru chanipOyenaniri.

2సమూ 12:20 అప్పుడు దావీదు నేలనుండి లేచి స్నానము చేసి తైలము పూసికొని వేరు వస్త్రములు ధరించి యెహోవా మందిరములో ప్రవేశించి మ్రొక్కి తన యింటికి తిరిగివచ్చి భోజనము తెమ్మనగా వారు వడ్డించిరి; అప్పుడు అతడు భోజనము చేసెను.

2samoo 12:20 appuDu daaveedu naelanuMDi laechi snaanamu chaesi tailamu poosikoni vaeru vastramulu dhariMchi yehOvaa maMdiramulO pravaeSiMchi mrokki tana yiMTiki tirigivachchi bhOjanamu temmanagaa vaaru vaDDiMchiri; appuDu ataDu bhOjanamu chaesenu.

2సమూ 12:21 అతని సేవకులు బిడ్డ జీవముతో ఉండగా ఉపవాసముండి దానికొరకు ఏడ్చుచుంటివి గాని అది మరణమైనప్పుడు లేచి భోజనము చేసితివి. నీవీలాగున చేయుట ఏమని దావీదు నడుగగా

2samoo 12:21 atani saevakulu biDDa jeevamutO uMDagaa upavaasamuMDi daanikoraku aeDchuchuMTivi gaani adi maraNamainappuDu laechi bhOjanamu chaesitivi. neeveelaaguna chaeyuTa aemani daaveedu naDugagaa

2సమూ 12:22 అతడు బిడ్డ ప్రాణముతో ఉన్నప్పుడు దేవుడు నాయందు కనికరించి వాని బ్రదికించునేమో యనుకొని నేను ఉపవాసముండి యేడ్చుచుంటిని.

2samoo 12:22 ataDu biDDa praaNamutO unnappuDu daevuDu naayaMdu kanikariMchi vaani bradikiMchunaemO yanukoni naenu upavaasamuMDi yaeDchuchuMTini.

2సమూ 12:23 ఇప్పుడు చనిపోయెను గనుక నేనెందుకు ఉపవాసముండవలెను? వానిని తిరిగి రప్పించగలనా? నేను వానియొద్దకు పోవుదును గాని వాడు నాయొద్దకు మరల రాడని వారితో చెప్పెను.

2samoo 12:23 ippuDu chanipOyenu ganuka naeneMduku upavaasamuMDavalenu? vaanini tirigi rappiMchagalanaa? naenu vaaniyoddaku pOvudunu gaani vaaDu naayoddaku marala raaDani vaaritO cheppenu.

2సమూ 12:24 తరువాత దావీదు తన భార్యయైన బత్షెబను ఓదార్చి ఆమెయొద్దకు పోయి ఆమెను కూడగా ఆమె యొక కుమారుని కనెను. దావీదు అతనికి సొలొమోను అని పేరు పెట్టెను.

2samoo 12:24 taruvaata daaveedu tana bhaaryayaina batshebanu Odaarchi aameyoddaku pOyi aamenu kooDagaa aame yoka kumaaruni kanenu. daaveedu ataniki solomOnu ani paeru peTTenu.

2సమూ 12:25 యెహోవా అతనిని ప్రేమించి నాతాను అను ప్రవక్తను పంపగా అతడు యెహోవా ఆజ్ఞనుబట్టి యదీద్యా1 అని అతనికి పేరు పెట్టెను.

2samoo 12:25 yehOvaa atanini praemiMchi naataanu anu pravaktanu paMpagaa ataDu yehOvaa aaj~nanubaTTi yadeedyaa1 ani ataniki paeru peTTenu.

2సమూ 12:26 యోవాబు రబ్బా అను అమ్మోనీయుల పట్టణముమీద యుద్ధము చేసి రాజనగరిని పట్టుకొనెను.

2samoo 12:26 yOvaabu rabbaa anu ammOneeyula paTTaNamumeeda yuddhamu chaesi raajanagarini paTTukonenu.

2సమూ 12:27 దావీదునొద్దకు అతడు దూతలను పంపి నేను రబ్బామీద యుద్ధముచేసి జలములమీది పట్టణమును పట్టుకొంటిని;

2samoo 12:27 daaveedunoddaku ataDu dootalanu paMpi naenu rabbaameeda yuddhamuchaesi jalamulameedi paTTaNamunu paTTukoMTini;

2సమూ 12:28 నేను పట్టణమును పట్టుకొని నా పేరు దానికి పెట్టకుండునట్లు మిగిలిన దండువారిని సమకూర్చి నీవు పట్టణమును పట్టుకొనవలెనని వర్తమానము చేయగా

2samoo 12:28 naenu paTTaNamunu paTTukoni naa paeru daaniki peTTakuMDunaTlu migilina daMDuvaarini samakoorchi neevu paTTaNamunu paTTukonavalenani vartamaanamu chaeyagaa

2సమూ 12:29 దావీదు యోధులను సమకూర్చి రబ్బాకు వచ్చి దానిమీద యుద్ధముచేసి దానిని పట్టుకొని, వారి రాజు కిరీటమును అతని తలమీదనుండి తీయించగా అది దావీదు తలమీద పెట్టబడెను. అది విలువగల రత్నములు చెక్కినదై రెండు బంగారు మనుగులంత యెత్తుండెను.

2samoo 12:29 daaveedu yOdhulanu samakoorchi rabbaaku vachchi daanimeeda yuddhamuchaesi daanini paTTukoni, vaari raaju kireeTamunu atani talameedanuMDi teeyiMchagaa adi daaveedu talameeda peTTabaDenu. adi viluvagala ratnamulu chekkinadai reMDu baMgaaru manugulaMta yettuMDenu.

2సమూ 12:30 మరియు అతడు పట్టణములోనుండి బహు విస్తారమైన దోపుసొమ్ము పట్టుకొని పోయెను.

2samoo 12:30 mariyu ataDu paTTaNamulOnuMDi bahu vistaaramaina dOpusommu paTTukoni pOyenu.

2సమూ 12:31 పట్టణములో ఉన్నవారిని బయటికి తెప్పించి రంపములచేతను పదునుగల యినుప పనిముట్లచేతను ఇనుప గొడ్డండ్లచేతను వారిని తుత్తునియలుగా చేయించి వారిని ఇటుక ఆవములో వేసెను. అమ్మోనీయుల పట్టణములన్నిటికి అతడు ఈలాగు చేసెను. ఆ తరువాత దావీదును జనులందరును తిరిగి యెరూషలేమునకు వచ్చిరి.

2samoo 12:31 paTTaNamulO unnavaarini bayaTiki teppiMchi raMpamulachaetanu padunugala yinupa panimuTlachaetanu inupa goDDaMDlachaetanu vaarini tuttuniyalugaa chaeyiMchi vaarini iTuka aavamulO vaesenu. ammOneeyula paTTaNamulanniTiki ataDu eelaagu

chaesenu. aa taruvaata daaveedunu janulaMdarunu tirigi yerooshalaemunaku vachchiri.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 13

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 13:1 తరువాత దావీదు కుమారుడగు అబ్షాలోమునకు తామారను నొక సుందరవతియగు సహోదరి యుండగా దావీదు కుమారుడగు అమ్నోను ఆమెను మోహించెను.

2samoo 13:1 taruvaata daaveedu kumaaruDagu abshaalOmunaku taamaaranu noka suMdaravatiyagu sahOdari yuMDagaa daaveedu kumaaruDagu amnOnu aamenu mOhiMchenu.

2సమూ 13:2 తామారు కన్యయైనందున ఆమెకు ఏమి చేయవలెనన్నను దుర్లభమని అమ్నోను గ్రహించి చింతాక్రాంతుడై తన చెల్లెలైన తామారునుబట్టి చిక్కిపోయెను.

2samoo 13:2 taamaaru kanyayainaMduna aameku aemi chaeyavalenannanu durlabhamani amnOnu grahiMchi chiMtaakraaMtuDai tana chellelaina taamaarunubaTTi chikkipOyenu.

2సమూ 13:3 అమ్నోనునకు మిత్రుడొకడుండెను. అతడు దావీదు సహోదరుడైన షిమ్యా కుమారుడు, అతని పేరు యెహోనాదాబు. ఈ యెహోనాదాబు బహు కపటము గలవాడు. అతడు

2samoo 13:3 amnOnunaku mitruDokaDuMDenu. ataDu daaveedu sahOdaruDaina shimyaa kumaaruDu, atani paeru yehOnaadaabu. ee yehOnaadaabu bahu kapaTamu galavaaDu. ataDu

2సమూ 13:4 రాజకుమారుడవైన నీవు నానాటికి చిక్కిపోవుటకు హేతువేమి? సంగతి నాకు తెలియజెప్పవా అని అమ్నోనుతో అనగా అమ్నోను నా తమ్ముడగు అబ్షాలోము సహోదరియైన తామారును నేను మోహించియున్నానని అతనితో అనెను.

2samoo 13:4 raajakumaaruDavaina neevu naanaaTiki chikkipOvuTaku haetuvaemi? saMgati naaku teliyajeppavaa ani amnOnutO anagaa amnOnu naa tammuDagu abshaalOmu sahOdariyaina taamaarunu naenu mOhiMchiyunnaanani atanitO anenu.

2సమూ 13:5 యెహోనాదాబు నీవు రోగివైనట్టు వేషము వేసికొని నీ మంచముమీద పండుకొనియుండుము. నీ తండ్రి నిన్ను చూచుటకు వచ్చినప్పుడు నీవు నా చెల్లెలైన తామారుచేత సిద్ధపరచబడిన భోజనము నేను భుజించునట్లు ఆమె వచ్చి నేను చూచుచుండగా దానిని సిద్ధముచేసి నాకు పెట్టునట్లు సెలవిమ్మని అడుగుమని అతనికి బోధింపగా అమ్నోను పడకమీద పండుకొనెను.

2samoo 13:5 yehOnaadaabu neevu rOgivainaTTu vaeshamu vaesikoni nee maMchamumeeda paMDukoniyuMDumu. nee taMDri ninnu choochuTaku vachchinappuDu neevu naa chellelaina taamaaruchaeta siddhaparachabaDina bhOjanamu naenu bhujiMchunaTlu aame vachchi naenu choochuchuMDagaa daanini siddhamuchaesi naaku peTTunaTlu

selavimmani aDugumani ataniki bOdhiMpagaa amnOnu paDakameeda paMDukonenu.

2సమూ 13:6 అమ్నోను కాయిలాపడెనని రాజు అతని చూడ వచ్చినప్పుడు అమ్నోను నా చెల్లెలగు తామారు చేతి వంటకము నేను భుజించునట్లు ఆమె వచ్చి నేను చూచుచుండగా నాకొరకు రెండు అప్పములు చేయుటకు సెలవిమ్మని రాజుతో మనవిచేయగా

2samoo 13:6 amnOnu kaayilaapaDenani raaju atani chooDa vachchinappuDu amnOnu naa chellelagu taamaaru chaeti vaMTakamu naenu bhujiMchunaTlu aame vachchi naenu choochuchuMDagaa naakoraku reMDu appamulu chaeyuTaku selavimmani raajutO manavichaeyagaa

2సమూ 13:7 దావీదు నీ అన్నయగు అమ్నోను ఇంటికి పోయి అతని కొరకు భోజనము సిద్ధము చేయుమని తామారు ఇంటికి వర్తమానము పంపెను.

2samoo 13:7 daaveedu nee annayagu amnOnu iMTiki pOyi atani koraku bhOjanamu siddhamu chaeyumani taamaaru iMTiki vartamaanamu paMpenu.

2సమూ 13:8 కాబట్టి తామారు తన అన్నయగు అమ్నోను ఇంటికి పోయెను.

2samoo 13:8 kaabaTTi taamaaru tana annayagu amnOnu iMTiki pOyenu.

2సమూ 13:9 అతడు పండుకొనియుండగా ఆమె పిండితీసికొని కలిపి అతని యెదుట అప్పములు చేసి వాటిని కాల్చి బొరుసు పట్టుకొని అతనికి వడ్డింపగా అతడు నాకు వద్దని చెప్పి ఉన్నవారందరు నాయొద్ద నుండి అవతలకు పొండనెను.

2samoo 13:9 ataDu paMDukoniyuMDagaa aame piMDiteesikoni kalipi atani yeduTa appamulu chaesi vaaTini kaalchi borusu paTTukoni ataniki vaDDiMpagaa ataDu naaku vaddani cheppi unnavaaraMdaru naayodda nuMDi avatalaku poMDanenu.

2సమూ 13:10 వారందరు బయటికి పోయిన తరువాత అమ్నోను నీచేతి వంటకము నేను భుజించునట్లు దానిని గదిలోనికి తెమ్మనగా, తామారు తాను చేసిన అప్పములను తీసికొని గది లోపలనున్న తన అన్నయగు అమ్నోను నొద్దకు వచ్చెను.

2samoo 13:10 vaaraMdaru bayaTiki pOyina taruvaata amnOnu neechaeti vaMTakamu naenu bhujiMchunaTlu daanini gadilOniki temmanagaa, taamaaru taanu chaesina appamulanu teesikoni gadi lOpalanunna tana annayagu amnOnu noddaku vachchenu.

2సమూ 13:11 అయితే అతడు భుజింపవలెనని ఆమె వాటిని తీసికొనివచ్చినప్పుడు అతడు ఆమెను పట్టుకొని నా చెల్లీ రమ్ము, నాతో శయనించుము అని చెప్పగా

2samoo 13:11 ayitae ataDu bhujiMpavalenani aame vaaTini teesikonivachchinappuDu ataDu aamenu paTTukoni naa chellee rammu, naatO SayaniMchumu ani cheppagaa

2సమూ 13:12 ఆమె నా అన్నా, నన్ను అవమానపరచకుము; ఈలాగు చేయుట ఇశ్రాయేలీయులకు తగదు, ఇట్టి జారకార్యము నీవు చేయవద్దు, నా యవమానము నేనెక్కడ దాచుకొందును?

2samoo 13:12 aame naa annaa, nannu avamaanaparachakumu; eelaagu chaeyuTa iSraayaeleeyulaku tagadu, iTTi jaarakaaryamu neevu chaeyavaddu, naa yavamaanamu naenekkaDa daachukoMdunu?

2సమూ 13:13 నీవును ఇశ్రాయేలీయులలో దుర్మార్గుడవగుదువు; అయితే ఇందునుగూర్చి రాజుతో మాటలాడుము;

2samoo 13:13 neevunu iSraayaeleeyulalO durmaarguDavaguduvu; ayitae iMdunugoorchi raajutO maaTalaaDumu;

2సమూ 13:14 అతడు నన్ను నీకియ్యకపోడు అని చెప్పినను అతడు ఆమె మాట వినక ఆమెను బలవంతముచేసి అవమానపరచి ఆమెతో శయనించెను.

2samoo 13:14 ataDu nannu neekiyyakapODu ani cheppinanu ataDu aame maaTa vinaka aamenu balavaMtamuchaesi avamaanaparachi aametO SayaniMchenu.

2సమూ 13:15 అమ్నోను ఈలాగు చేసిన తరువాత ఆమె యెడల అత్యధికమైన ద్వేషము పుట్టి అదివరకు ఆమెను ప్రేమించినంతకంటె అతడు మరి యెక్కువగా ఆమెను ద్వేషించి లేచి పొమ్మని ఆమెతో చెప్పగా

2samoo 13:15 amnOnu eelaagu chaesina taruvaata aame yeDala atyadhikamaina dvaeshamu puTTi adivaraku aamenu praemiMchinaMtakaMTe ataDu mari yekkuvagaa aamenu dvaeshiMchi laechi pommani aametO cheppagaa

2సమూ 13:16 ఆమె నన్ను బయటకు తోసివేయుటవలన నాకు నీవిప్పుడు చేసిన కీడుకంటె మరి యెక్కువకీడు చేయకుమని చెప్పినను

2samoo 13:16 aame nannu bayaTaku tOsivaeyuTavalana naaku neevippuDu chaesina keeDukaMTe mari yekkuvakeeDu chaeyakumani cheppinanu

2సమూ 13:17 అతడు ఆమె మాట వినక తన పనివారిలో ఒకని పిలిచి దీనిని నాయొద్దనుండి వెళ్లగొట్టి తలుపు గడియవేయుమని చెప్పెను.

2samoo 13:17 ataDu aame maaTa vinaka tana panivaarilO okani pilichi deenini naayoddanuMDi veLlagoTTi talupu gaDiyavaeyumani cheppenu.

2సమూ 13:18 కన్యకలైన రాజకుమార్తెలు వివిధ వర్ణములుగల చీరలు ధరించువారు ఆమె యట్టి చీరయొకటి ధరించియుండెను. పనివాడు ఆమెను బయటికి వెళ్లగొట్టి మరల రాకుండునట్లు తలుపు గడియవేసెను.

2samoo 13:18 kanyakalaina raajakumaartelu vividha varNamulugala cheeralu dhariMchuvaaru aame yaTTi cheerayokaTi dhariMchiyuMDenu. panivaaDu aamenu bayaTiki veLlagoTTi marala raakuMDunaTlu talupu gaDiyavaesenu.

2సమూ 13:19 అప్పుడు తామారు నెత్తిమీద బుగ్గిపోసికొని తాను కట్టుకొనిన వివిధ వర్ణములుగల చీరను చింపి నెత్తిమీద చెయ్యిపెట్టుకొని యేడ్చుచు పోగా

2samoo 13:19 appuDu taamaaru nettimeeda buggipOsikoni taanu kaTTukonina vividha varNamulugala cheeranu chiMpi nettimeeda cheyyipeTTukoni yaeDchuchu pOgaa

2సమూ 13:20 ఆమె అన్నయగు అబ్షాలోము ఆమెను చూచి నీ అన్నయగు అమ్నోను నిన్ను కూడినాడు గదా? నా చెల్లీ నీవు ఊరకుండుము; అతడు నీ అన్నే గదా, యిందునుగూర్చి చింతపడవద్దనెను. కావున తామారు చెరుపబడినదై తన అన్నయగు అబ్షాలోము ఇంటనుండెను.

2samoo 13:20 aame annayagu abshaalOmu aamenu choochi nee annayagu amnOnu ninnu kooDinaaDu gadaa? naa chellee neevu oorakuMDumu; ataDu nee annae gadaa, yiMdunugoorchi chiMtapaDavaddanenu. kaavuna taamaaru cherupabaDinadai tana annayagu abshaalOmu iMTanuMDenu.

2సమూ 13:21 ఈ సంగతి రాజగు దావీదునకు వినబడినప్పుడు అతడు బహురౌద్రము తెచ్చుకొనెను.

2samoo 13:21 ee saMgati raajagu daaveedunaku vinabaDinappuDu ataDu bahuraudramu techchukonenu.

2సమూ 13:22 అబ్షాలోము తన అన్నయగు అమ్నోనుతో మంచిచెడ్డలేమియు మాటలాడక ఊరకుండెను గాని, తన సహోదరియగు తామారును బలవంతము చేసినందుకై అతనిమీద పగయుంచెను.

2samoo 13:22 abshaalOmu tana annayagu amnOnutO maMchicheDDalaemiyu maaTalaaDaka oorakuMDenu gaani, tana sahOdariyagu taamaarunu balavaMtamu chaesinaMdukai atanimeeda pagayuMchenu.

2సమూ 13:23 రెండు సంవత్సరములైన తరువాత ఎఫ్రాయిమునకు సమీపమందుండు బయల్దాసోరులో అబ్షాలోము గొఱ్ఱల బొచ్చు కత్తిరించుకాలము రాగా అబ్షాలోము రాజకుమారుల నందరిని విందునకు పిలిచెను.

2samoo 13:23 reMDu saMvatsaramulaina taruvaata ephraayimunaku sameepamaMduMDu bayaldaasOrulO abshaalOmu go~r~rala bochchu kattiriMchukaalamu raagaa abshaalOmu raajakumaarula naMdarini viMdunaku pilichenu.

2సమూ 13:24 అబ్షాలోము రాజునొద్దకు వచ్చి చిత్తగించుము, నీ దాసుడనైన నాకు గొఱ్ఱబొచ్చు కత్తిరించు కాలము వచ్చెను; రాజవైన నీవును నీ సేవకులును విందునకు రావలెనని నీ దాసుడనైన నేను కోరుచున్నానని మనవి చేయగా

2samoo 13:24 abshaalOmu raajunoddaku vachchi chittagiMchumu, nee daasuDanaina naaku go~r~rabochchu kattiriMchu kaalamu vachchenu; raajavaina neevunu nee saevakulunu viMdunaku raavalenani nee daasuDanaina naenu kOruchunnaanani manavi chaeyagaa

2సమూ 13:25 రాజు నా కుమారుడా, మమ్మును పిలువవద్దు; మేము నీకు అధిక భారముగా ఉందుము; మేమందరము రాతగదని చెప్పినను అబ్షాలోము రాజును బలవంతము చేసెను.

2samoo 13:25 raaju naa kumaaruDaa, mammunu piluvavaddu; maemu neeku adhika bhaaramugaa uMdumu; maemaMdaramu raatagadani cheppinanu abshaalOmu raajunu balavaMtamu chaesenu.

2సమూ 13:26 అయితే దావీదు వెళ్లనొల్లక అబ్షాలోమును దీవించి పంపగా అబ్షాలోము నీవు రాకపోయినయెడల నా అన్నయగు అమ్నోను మాతోకూడ వచ్చునట్లు సెలవిమ్మని రాజుతో మనవి చేసెను. అతడు నీయొద్దకు ఎందుకు రావలెనని రాజు అడుగగా

2samoo 13:26 ayitae daaveedu veLlanollaka abshaalOmunu deeviMchi paMpagaa abshaalOmu neevu raakapOyinayeDala naa annayagu amnOnu maatOkooDa vachchunaTlu selavimmani raajutO manavi chaesenu. ataDu neeyoddaku eMduku raavalenani raaju aDugagaa

2సమూ 13:27 అబ్షాలోము అతని బతిమాలినందున రాజు అమ్నోనును తన కుమారులందరును అతనియొద్దకు పోవచ్చునని సెలవిచ్చెను.

2samoo 13:27 abshaalOmu atani batimaalinaMduna raaju amnOnunu tana kumaarulaMdarunu ataniyoddaku pOvachchunani selavichchenu.

2సమూ 13:28 అంతలో అబ్షాలోము తన పనివారిని పిలిచి, అమ్నోను ద్రాక్షారసమువలన సంతోషియై యుండుట మీరు కనిపెట్టియుండి అమ్నోనును హతము చేయుడని నేను మీతో చెప్పునప్పుడు భయపడక అతని చంపుడి, నేను గదా మీకు ఆజ్ఞ ఇచ్చియున్నాను, ధైర్యము తెచ్చుకొని పౌరుషము చూపుడి అని గట్టిగా ఆజ్ఞ ఇచ్చెను.

2samoo 13:28 aMtalO abshaalOmu tana panivaarini pilichi, amnOnu draakshaarasamuvalana saMtOshiyai yuMDuTa meeru kanipeTTiyuMDi amnOnunu hatamu chaeyuDani naenu meetO cheppunappuDu bhayapaDaka atani chaMpuDi, naenu gadaa meeku aaj~na ichchiyunnaanu, dhairyamu techchukoni paurushamu choopuDi ani gaTTigaa aaj~na ichchenu.

2సమూ 13:29 అబ్షాలోము ఇచ్చిన ఆజ్ఞచొప్పున వారు చేయగా రాజకుమారులందరును లేచి తమ కంచరగాడిదల నెక్కి పారిపోయిరి.

2samoo 13:29 abshaalOmu ichchina aaj~nachoppuna vaaru chaeyagaa raajakumaarulaMdarunu laechi tama kaMcharagaaDidala nekki paaripOyiri.

2సమూ 13:30 వారు మార్గములో ఉండగానే యొకడును లేకుండ రాజకుమారులను అందరిని అబ్షాలోము హతముచేసెనని దావీదునకు వార్త రాగా

2samoo 13:30 vaaru maargamulO uMDagaanae yokaDunu laekuMDa raajakumaarulanu aMdarini abshaalOmu hatamuchaesenani daaveedunaku vaarta raagaa

2సమూ 13:31 అతడు లేచి వస్త్రములు చింపుకొని నేలపడియుండెను; మరియు అతని సేవకులందరు వస్త్రములు చింపుకొని దగ్గర నిలువబడియుండిరి.

2samoo 13:31 ataDu laechi vastramulu chiMpukoni naelapaDiyuMDenu; mariyu atani saevakulaMdaru vastramulu chiMpukoni daggara niluvabaDiyuMDiri.

2సమూ 13:32 దావీదు సహోదరుడైన షిమ్యాకు పుట్టిన యెహోనాదాబు దీనిని చూచి రాజకుమారులైన యౌవనులనందరిని వారు చంపిరని నా యేలినవాడవగు నీవు తలంచవద్దు; అమ్నోను మాత్రమే మరణమాయెను; ఏలయనగా అతడు అబ్షాలోము చెల్లెలైన తామారును బలవంతము చేసిన నాటనుండి అబ్షాలోము అతని చంపవలెనను తాత్పర్యముతో ఉండెనని అతని నోటి మాటనుబట్టి నిశ్చయించుకొనవచ్చును.

2samoo 13:32 daaveedu sahOdaruDaina shimyaaku puTTina yehOnaadaabu deenini choochi raajakumaarulaina yauvanulanaMdarini vaaru chaMpirani naa yaelinavaaDavagu neevu talaMchavaddu; amnOnu maatramae maraNamaayenu; aelayanagaa ataDu abshaalOmu chellelaina taamaarunu balavaMtamu chaesina naaTanuMDi abshaalOmu atani chaMpavalenanu taatparyamutO uMDenani atani nOTi maaTanubaTTi niSchayiMchukonavachchunu.

2సమూ 13:33 కాబట్టి నా యేలినవాడవగు నీవు రాజకుమారులందరును మరణమైరని తలచి విచారపడవద్దు; అమ్నోను మాత్రమే మరణమాయెననెను.

2samoo 13:33 kaabaTTi naa yaelinavaaDavagu neevu raajakumaarulaMdarunu maraNamairani talachi vichaarapaDavaddu; amnOnu maatramae maraNamaayenanenu.

2సమూ 13:34 అబ్షాలోము ఇంతకు ముందు పారిపోయియుండెను. కావలియున్న పనివాడు ఎదురుచూచుచున్నప్పుడు తన వెనుక కొండ ప్రక్కనున్న మార్గమున వచ్చుచున్న అనేక జనులు కనబడిరి.

2samoo 13:34 abshaalOmu iMtaku muMdu paaripOyiyuMDenu. kaavaliyunna panivaaDu eduruchoochuchunnappuDu tana venuka koMDa prakkanunna maargamuna vachchuchunna anaeka janulu kanabaDiri.

2సమూ 13:35 యెహోనాదాబు అదిగో రాజకుమారులు వచ్చియున్నారు; నీ దాసుడనైన నేను చెప్పిన ప్రకారముగానే ఆయెనని రాజుతో చెప్పెను.

2samoo 13:35 yehOnaadaabu adigO raajakumaarulu vachchiyunnaaru; nee daasuDanaina naenu cheppina prakaaramugaanae aayenani raajutO cheppenu.

2సమూ 13:36 అతడు ఆమాటలాడ చాలింపగానే రాజకుమారులు వచ్చి బిగ్గరగా ఏడ్వసాగిరి, రాజును అతని సేవకులందరును దీనిని చూచి బహుగా ఏడ్చిరి.

2samoo 13:36 ataDu aamaaTalaaDa chaaliMpagaanae raajakumaarulu vachchi biggaragaa aeDvasaagiri, raajunu atani saevakulaMdarunu deenini choochi bahugaa aeDchiri.

2సమూ 13:37 అయితే అబ్షాలోము పారిపోయి అమీహూదు కుమారుడైన తల్మయి అను గెషూరు రాజునొద్ద చేరెను. దావీదు అనుదినమును తన కుమారునికొరకు అంగలార్చుచుండెను.

2samoo 13:37 ayitae abshaalOmu paaripOyi ameehoodu kumaaruDaina talmayi anu geshooru raajunodda chaerenu. daaveedu anudinamunu tana kumaarunikoraku aMgalaarchuchuMDenu.

2సమూ 13:38 అబ్షాలోము పారిపోయి గెషూరునకు వచ్చి అక్కడ మూడు సంవత్సరములున్న తరువాత

2samoo 13:38 abshaalOmu paaripOyi geshoorunaku vachchi akkaDa mooDu saMvatsaramulunna taruvaata

2సమూ 13:39 రాజైన దావీదు అమ్నోను మరణమాయెననుకొని అతనినిగూర్చి యోదార్పు నొందినవాడై అబ్షాలోమును పట్టుకొనవలెనన్న ఆలోచన మానెను.

2samoo 13:39 raajaina daaveedu amnOnu maraNamaayenanukoni ataninigoorchi yOdaarpu noMdinavaaDai abshaalOmunu paTTukonavalenanna aalOchana maanenu.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 14

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 14:1 రాజు అబ్షాలోముమీద ప్రాణము పెట్టుకొని యున్నాడని2 సెరూయా కుమారుడైన యోవాబు గ్రహించి

2samoo 14:1 raaju abshaalOmumeeda praaNamu peTTukoni yunnaaDani2 serooyaa kumaaruDaina yOvaabu grahiMchi

2సమూ 14:2 తెకోవనుండి యుక్తిగల యొక స్త్రీని పిలువనంపించి ఏడ్చుచున్న దానవైనట్టు నటించి దుఃఖవస్త్రములు ధరించుకొని తైలము పూసికొనక బహు కాలము దుఃఖపడిన దానివలెనుండి

2samoo 14:2 tekOvanuMDi yuktigala yoka streeni piluvanaMpiMchi aeDchuchunna daanavainaTTu naTiMchi du@hkhavastramulu dhariMchukoni tailamu poosikonaka bahu kaalamu du@hkhapaDina daanivalenuMDi

2సమూ 14:3 నీవు రాజునొద్దకు వచ్చి యీ ప్రకారము మనవి చేయవలెనని దానికి బోధించెను.

2samoo 14:3 neevu raajunoddaku vachchi yee prakaaramu manavi chaeyavalenani daaniki bOdhiMchenu.

2సమూ 14:4 కాగా తెకోవ ఊరి స్త్రీ రాజునొద్దకువచ్చి సాగిలపడి సమస్కారము చేసి రాజా రక్షించుమనగా

2samoo 14:4 kaagaa tekOva oori stree raajunoddakuvachchi saagilapaDi samaskaaramu chaesi raajaa rakshiMchumanagaa

2సమూ 14:5 రాజు నీకేమి కష్టము వచ్చెనని అడిగెను. అందుకు ఆమె నేను నిజముగా విధవరాలను, నా పెనిమిటి చనిపోయెను;

2samoo 14:5 raaju neekaemi kashTamu vachchenani aDigenu. aMduku aame naenu nijamugaa vidhavaraalanu, naa penimiTi chanipOyenu;

2సమూ 14:6 నీ దాసినైన నాకు ఇద్దరు కుమారులు ఉండిరి, వారు పొలములో పెనుగులాడుచుండగా విడిపించు వాడెవడును లేకపోయినందున వారిలో నొకడు రెండవవాని కొట్టి చంపెను.

2samoo 14:6 nee daasinaina naaku iddaru kumaarulu uMDiri, vaaru polamulO penugulaaDuchuMDagaa viDipiMchu vaaDevaDunu laekapOyinaMduna vaarilO nokaDu reMDavavaani koTTi chaMpenu.

2సమూ 14:7 కాబట్టి నా యింటివారందరును నీ దాసినైన నామీదికి లేచి తన సహోదరుని చంపినవాని అప్పగించుము; తన సహోదరుని ప్రాణము తీసినందుకై మేము వానిని చంపి హక్కుదారుని నాశనముచేతు మనుచున్నారు. ఈలాగున వారు నా పెనిమిటికి భూమిమీద పేరైనను శేషమైనను లేకుండ మిగిలిన నిప్పురవను ఆర్పివేయబోవుచున్నారని రాజుతో చెప్పగా

2samoo 14:7 kaabaTTi naa yiMTivaaraMdarunu nee daasinaina naameediki laechi tana sahOdaruni chaMpinavaani appagiMchumu; tana sahOdaruni praaNamu teesinaMdukai maemu vaanini chaMpi hakkudaaruni naaSanamuchaetu manuchunnaaru. eelaaguna vaaru naa penimiTiki bhoomimeeda paerainanu Saeshamainanu laekuMDa migilina nippuravanu aarpivaeyabOvuchunnaarani raajutO cheppagaa

2సమూ 14:8 రాజు నీవు నీ యింటికి పొమ్ము, నిన్ను గురించి ఆజ్ఞ ఇత్తునని ఆమెతో చెప్పెను.

2samoo 14:8 raaju neevu nee yiMTiki pommu, ninnu guriMchi aaj~na ittunani aametO cheppenu.

2సమూ 14:9 అందుకు తెకోవ ఊరి స్త్రీనా యేలినవాడా రాజా, దోషము నామీదను నాతండ్రి ఇంటివారిమీదను నిలుచునుగాక, రాజునకును రాజు సింహాసనమునకును దోషము తగులకుండునుగాక అని రాజుతో అనగా

2samoo 14:9 aMduku tekOva oori streenaa yaelinavaaDaa raajaa, dOshamu naameedanu naataMDri iMTivaarimeedanu niluchunugaaka, raajunakunu raaju siMhaasanamunakunu dOshamu tagulakuMDunugaaka ani raajutO anagaa

2సమూ 14:10 రాజు ఎవడైనను దీనినిగూర్చి నిన్నేమైన అనినయెడల వానిని నాయొద్దకు తోడుకొనిరమ్ము; వాడికను నిన్ను ముట్టకయుండునని ఆమెతో చెప్పెను.

2samoo 14:10 raaju evaDainanu deeninigoorchi ninnaemaina aninayeDala vaanini naayoddaku tODukonirammu; vaaDikanu ninnu muTTakayuMDunani aametO cheppenu.

2సమూ 14:11 అప్పుడు ఆమె రాజవైన నీవు నీ దేవుడైన యెహోవాను స్మరించి హత్యకు ప్రతిహత్య చేయువారు నా కుమారుని నశింపజేయకుండ ఇకను నాశనము చేయుట మాన్పించుమని మనవిచేయగా రాజు యెహోవా జీవముతోడు నీ కుమారుని తల వెంద్రుకలలో ఒకటైనను నేల రాలకుండుననెను.

2samoo 14:11 appuDu aame raajavaina neevu nee daevuDaina yehOvaanu smariMchi hatyaku pratihatya chaeyuvaaru naa kumaaruni naSiMpajaeyakuMDa ikanu naaSanamu chaeyuTa maanpiMchumani manavichaeyagaa raaju yehOvaa jeevamutODu nee kumaaruni tala veMDrukalalO okaTainanu naela raalakuMDunanenu.

2సమూ 14:12 అప్పుడు ఆ స్త్రీనా యేలినవాడవగు నీతో ఇంకొక మాటచెప్పుకొనుట నీ దాసినగు నాకు దయచేసి సెలవిమ్మని మనవిచేయగా రాజు చెప్పుమనెను.

2samoo 14:12 appuDu aa streenaa yaelinavaaDavagu neetO iMkoka maaTacheppukonuTa nee daasinagu naaku dayachaesi selavimmani manavichaeyagaa raaju cheppumanenu.

2సమూ 14:13 అందుకు ఆ స్త్రీ దేవుని జనులైనవారికి విరోధముగా నీవెందుకు దీనిని తలపెట్టియున్నావు? రాజు ఆ మాట సెలవిచ్చుటచేత తాను వెళ్లగొట్టిన తనవాని రానియ్యక తానే దోషియగుచున్నాడు.

2samoo 14:13 aMduku aa stree daevuni janulainavaariki virOdhamugaa neeveMduku deenini talapeTTiyunnaavu? raaju aa maaTa selavichchuTachaeta taanu veLlagoTTina tanavaani raaniyyaka taanae dOshiyaguchunnaaDu.

2సమూ 14:14 మనమందరమును చనిపోదుము గదా, నేలను ఒలికినమీదట మరల ఎత్తలేని నీటివలె ఉన్నాము; దేవుడు ప్రాణముతీయక తోలివేయబడినవాడు తనకు దూరస్థుడు కాకయుండుటకు సాధనములు కల్పించుచున్నాడు.

2samoo 14:14 manamaMdaramunu chanipOdumu gadaa, naelanu olikinameedaTa marala ettalaeni neeTivale unnaamu; daevuDu praaNamuteeyaka tOlivaeyabaDinavaaDu tanaku doorasthuDu kaakayuMDuTaku saadhanamulu kalpiMchuchunnaaDu.

2సమూ 14:15 జనులు నన్ను భయపెట్టిరి గనుక నేను దీనినిగూర్చి నా యేలినవాడవగు నీతో మాటలాడవచ్చితిని. కాబట్టి నీ దాసురాలనగు నేను రాజు తన దాసినగు నా మనవి చొప్పున చేయునేమో

2samoo 14:15 janulu nannu bhayapeTTiri ganuka naenu deeninigoorchi naa yaelinavaaDavagu neetO maaTalaaDavachchitini. kaabaTTi nee daasuraalanagu naenu raaju tana daasinagu naa manavi choppuna chaeyunaemO

2సమూ 14:16 రాజు నా మనవి అంగీకరించి దేవుని స్వాస్థ్యము అనుభవింపకుండ నన్నును నా కుమారునిని నాశనము చేయదలచిన వాని చేతిలోనుండి తన దాసినగు నన్ను విడిపించునేమో అనుకొంటిని.

2samoo 14:16 raaju naa manavi aMgeekariMchi daevuni svaasthyamu anubhaviMpakuMDa nannunu naa kumaarunini naaSanamu chaeyadalachina vaani chaetilOnuMDi tana daasinagu nannu viDipiMchunaemO anukoMTini.

2సమూ 14:17 మరియు నీ దేవుడైన యెహోవా నీకు తోడైయున్నాడు గనుక నా యేలినవాడవును రాజవునగు నీవు దేవుని దూతవంటివాడవై మంచి చెడ్డలన్నియు విచారింప చాలియున్నావు; కాబట్టి నీ దాసినగు నేను నా యేలినవాడగు రాజు సెలవిచ్చిన మాట సమాధానకరమగునని అనుకొంటిననెను.

2samoo 14:17 mariyu nee daevuDaina yehOvaa neeku tODaiyunnaaDu ganuka naa yaelinavaaDavunu raajavunagu neevu daevuni dootavaMTivaaDavai maMchi cheDDalanniyu vichaariMpa chaaliyunnaavu; kaabaTTi nee daasinagu naenu naa yaelinavaaDagu raaju selavichchina maaTa samaadhaanakaramagunani anukoMTinanenu.

2సమూ 14:18 రాజునేను నిన్ను అడుగు సంగతి నీ వెంతమాత్రమును మరుగు చేయవద్దని ఆ స్త్రీతో అనగా ఆమె నా యేలినవాడవగు నీవు సెలవిమ్మనెను.

2samoo 14:18 raajunaenu ninnu aDugu saMgati nee veMtamaatramunu marugu chaeyavaddani aa streetO anagaa aame naa yaelinavaaDavagu neevu selavimmanenu.

2సమూ 14:19 అంతట రాజు యోవాబు నీకు బోధించెనా అని ఆమె నడిగినందుకు ఆమె యిట్లనెను నా యేలినవాడవైన రాజా, నీ ప్రాణముతోడు, చెప్పినదానిని తప్పక గ్రహించుటకు నా యేలినవాడవును రాజవునగు నీవంటివాడొకడును లేడు; నీ సేవకుడగు యోవాబు నాకు బోధించి యీ మాటలన్నిటిని నీ దాసినగు నాకు నేర్పెను

2samoo 14:19 aMtaTa raaju yOvaabu neeku bOdhiMchenaa ani aame naDiginaMduku aame yiTlanenu naa yaelinavaaDavaina raajaa, nee praaNamutODu, cheppinadaanini tappaka grahiMchuTaku naa yaelinavaaDavunu raajavunagu neevaMTivaaDokaDunu laeDu; nee saevakuDagu yOvaabu naaku bOdhiMchi yee maaTalanniTini nee daasinagu naaku naerpenu

2సమూ 14:20 సంగతిని రాజుతో మరుగుమాటలతో మనవి చేయుటకు నీ సేవకుడగు యోవాబు ఏర్పాటు చేసెను. ఈ లోకమందు సమస్తమును ఎరుగుటయందు నా యేలినవాడవగు నీవు దేవదూతల జ్ఞానమువంటి జ్ఞానము గలవాడవు.

2samoo 14:20 saMgatini raajutO marugumaaTalatO manavi chaeyuTaku nee saevakuDagu yOvaabu aerpaaTu chaesenu. ee lOkamaMdu samastamunu eruguTayaMdu naa yaelinavaaDavagu neevu daevadootala j~naanamuvaMTi j~naanamu galavaaDavu.

2సమూ 14:21 అప్పుడు రాజు యోవాబుతో ఈలాగున సెలవిచ్చెను. ఆలకించుము, నీవు మనవి చేసినదానిని నేను ఒప్పుకొనుచున్నాను.

2samoo 14:21 appuDu raaju yOvaabutO eelaaguna selavichchenu. aalakiMchumu, neevu manavi chaesinadaanini naenu oppukonuchunnaanu.

2సమూ 14:22 తరువాత యౌవనుడగు అబ్షాలోమును రప్పింపుమని అతడు సెలవియ్యగా యోవాబు సాష్టాంగ నమస్కారము చేసి రాజును స్తుతించి రాజవగు నీవు నీ దాసుడనైన నా మనవి అంగీకరించినందున నా యేలిన వాడవగు నీవలన నేను అనుగ్రహము నొందితినని నాకు తెలిసెనని చెప్పి లేచి గెషూరునకు పోయి

2samoo 14:22 taruvaata yauvanuDagu abshaalOmunu rappiMpumani ataDu selaviyyagaa yOvaabu saashTaaMga namaskaaramu chaesi raajunu stutiMchi raajavagu neevu nee daasuDanaina naa manavi aMgeekariMchinaMduna naa yaelina vaaDavagu neevalana naenu anugrahamu noMditinani naaku telisenani cheppi laechi geshoorunaku pOyi

2సమూ 14:23 అబ్షాలోమును యెరూషలేమునకు తోడుకొని వచ్చెను.

2samoo 14:23 abshaalOmunu yerooshalaemunaku tODukoni vachchenu.

2సమూ 14:24 అయితే రాజు అతడు నా దర్శనము చేయక తన ఇంటికి పోవలెనని ఉత్తరవు చేయగా అబ్షాలోము రాజదర్శనము చేయక తన ఇంటికి పోయెను.

2samoo 14:24 ayitae raaju ataDu naa darSanamu chaeyaka tana iMTiki pOvalenani uttaravu chaeyagaa abshaalOmu raajadarSanamu chaeyaka tana iMTiki pOyenu.

2సమూ 14:25 ఇశ్రాయేలీయులందరిలో అబ్షాలోమంత సౌందర్యము గలవాడు ఒకడును లేడు; అరికాలు మొదలుకొని తలవరకు ఏ లోపమును అతనియందు లేకపోయెను.

2samoo 14:25 iSraayaeleeyulaMdarilO abshaalOmaMta sauMdaryamu galavaaDu okaDunu laeDu; arikaalu modalukoni talavaraku ae lOpamunu ataniyaMdu laekapOyenu.

2సమూ 14:26 తన తల వెండ్రుకలు భారముగా నున్నందున ఏటేట అతడు వాటిని కత్తిరించుచు వచ్చెను; కత్తిరించునప్పుడెల్ల వాటి యెత్తు రాజు తూనికనుబట్టి రెండువందల తులములాయెను.

2samoo 14:26 tana tala veMDrukalu bhaaramugaa nunnaMduna aeTaeTa ataDu vaaTini kattiriMchuchu vachchenu; kattiriMchunappuDella vaaTi yettu raaju toonikanubaTTi reMDuvaMdala tulamulaayenu.

2సమూ 14:27 అబ్షాలోమునకు ముగ్గురు కుమారులును తామారు అనునొక కుమార్తెయు పుట్టిరి; ఆమె బహు సౌందర్యవతి.

2samoo 14:27 abshaalOmunaku mugguru kumaarulunu taamaaru anunoka kumaarteyu puTTiri; aame bahu sauMdaryavati.

2సమూ 14:28 అబ్షాలోము రెండు నిండు సంవత్సరములు యెరూషలేములోనుండియు రాజదర్శనము చేయక యుండగా

2samoo 14:28 abshaalOmu reMDu niMDu saMvatsaramulu yerooshalaemulOnuMDiyu raajadarSanamu chaeyaka yuMDagaa

2సమూ 14:29 యోవాబును రాజునొద్దకు పంపించుటకై అబ్షాలోము అతనిని పిలువనంపినప్పుడు యోవాబు రానొల్లక యుండెను. రెండవమారు అతని పిలువనంపినప్పుడు అతడు రానొల్లక పోగా

2samoo 14:29 yOvaabunu raajunoddaku paMpiMchuTakai abshaalOmu atanini piluvanaMpinappuDu yOvaabu raanollaka yuMDenu. reMDavamaaru atani piluvanaMpinappuDu ataDu raanollaka pOgaa

2సమూ 14:30 అబ్షాలోము తన పనివారిని పిలిచి యోవాబు పొలము నా పొలముదగ్గర నున్నది గదా, దానిలో యవల చేలు ఉన్నవి; మీరు పోయి వాటిని తగులబెట్టుడని వారితో చెప్పెను. అబ్షాలోము పనివారు ఆ చేలు తగులబెట్టగా

2samoo 14:30 abshaalOmu tana panivaarini pilichi yOvaabu polamu naa polamudaggara nunnadi gadaa, daanilO yavala chaelu unnavi; meeru pOyi vaaTini tagulabeTTuDani vaaritO cheppenu. abshaalOmu panivaaru aa chaelu tagulabeTTagaa

2సమూ 14:31 యావాబు చూచి లేచి అబ్షాలోము ఇంటికి వచ్చి నీ పనివారు నా చేలు తగులబెట్టిరేమని అడుగగా

2samoo 14:31 yaavaabu choochi laechi abshaalOmu iMTiki vachchi nee panivaaru naa chaelu tagulabeTTiraemani aDugagaa

2సమూ 14:32 అబ్షాలోము యోవాబుతో ఇట్లనెను గెషూరునుండి నేను వచ్చిన ఫలమేమి? నేనచ్చటనే యుండుట మేలని నీద్వారా రాజుతో చెప్పుకొనుటకై రాజునొద్దకు నిన్ను పంపవలెనని నేను

నిన్ను పిలిచితిని; రాజదర్శనము నేను చేయవలెను; నాయందు దోషము కనబడినయెడల రాజు నాకు మరణశిక్ష విధింపవచ్చును.

2samoo 14:32 abshaalOmu yOvaabutO iTlanenu geshoorunuMDi naenu vachchina phalamaemi? naenachchaTanae yuMDuTa maelani needvaaraa raajutO cheppukonuTakai raajunoddaku ninnu paMpavalenani naenu ninnu pilichitini; raajadarSanamu naenu chaeyavalenu; naayaMdu dOshamu kanabaDinayeDala raaju naaku maraNaSiksha vidhiMpavachchunu.

2సమూ 14:33 అంతట యోవాబు రాజునొద్దకు వచ్చి ఆ సమాచారము తెలుపగా, రాజు అబ్షాలోమును పిలువనంపించెను. అతడు రాజునొద్దకు వచ్చి రాజసన్నిధిని సాష్టాంగ నమస్కారము చేయగా రాజు అబ్షాలోమును ముద్దుపెట్టుకొనెను.

2samoo 14:33 aMtaTa yOvaabu raajunoddaku vachchi aa samaachaaramu telupagaa, raaju abshaalOmunu piluvanaMpiMchenu. ataDu raajunoddaku vachchi raajasannidhini saashTaaMga namaskaaramu chaeyagaa raaju abshaalOmunu muddupeTTukonenu.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 15

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 15:1 ఇదియైన తరువాత అబ్షాలోము ఒక రథమును గుఱ్ఱములను సిద్ధపరచి, తనయెదుట పరుగెత్తుటకై యేబదిమంది బంటులను ఏర్పరచుకొనెను.

2samoo 15:1 idiyaina taruvaata abshaalOmu oka rathamunu gu~r~ramulanu siddhaparachi, tanayeduTa parugettuTakai yaebadimaMdi baMTulanu aerparachukonenu.

2సమూ 15:2 ఉదయముననే లేచి బయలుదేరి పట్టణముయొక్క గుమ్మపు మార్గమందు ఒక తట్టున నిలిచి, రాజుచేత తీర్పునొందుటకై వ్యాజ్యెమాడు వారెవరైనను వచ్చియుండగా కనిపెట్టి వారిని పిలిచి నీవు ఏ ఊరివాడవని యడుగుచుండెను నీ దాసుడనైన నేను ఇశ్రాయేలీయుల గోత్రములలో ఫలానిదానికి చేరిన వాడనని వాడు చెప్పగా

2samoo 15:2 udayamunanae laechi bayaludaeri paTTaNamuyokka gummapu maargamaMdu oka taTTuna nilichi, raajuchaeta teerpunoMduTakai vyaajyemaaDu vaarevarainanu vachchiyuMDagaa kanipeTTi vaarini pilichi neevu ae oorivaaDavani yaDuguchuMDenu nee daasuDanaina naenu iSraayaeleeyula gOtramulalO phalaanidaaniki chaerina vaaDanani vaaDu cheppagaa

2సమూ 15:3 అబ్షాలోము నీ వ్యాజ్యెము సరిగాను న్యాయముగాను ఉన్నదిగాని దానిని విచారించుటకై నియమింపబడిన వాడు రాజునొద్ద ఒకడును లేడని చెప్పి

2samoo 15:3 abshaalOmu nee vyaajyemu sarigaanu nyaayamugaanu unnadigaani daanini vichaariMchuTakai niyamiMpabaDina vaaDu raajunodda okaDunu laeDani cheppi

2సమూ 15:4 నేను ఈ దేశమునకు న్యాయాధిపతినైయుండుట యెంత మేలు; అప్పుడు వ్యాజ్యెమాడువారు నాయొద్దకు వత్తురు, నేను వారికి న్యాయము తీర్చుదునని చెప్పుచు వచ్చెను.

2samoo 15:4 naenu ee daeSamunaku nyaayaadhipatinaiyuMDuTa yeMta maelu; appuDu vyaajyemaaDuvaaru naayoddaku vatturu, naenu vaariki nyaayamu teerchudunani cheppuchu vachchenu.

2సమూ 15:5 మరియు తనకు నమస్కారము చేయుటకై యెవడైనను తన దాపునకు వచ్చినప్పుడు అతడు తన చేయి చాపి అతని పట్టుకొని ముద్దుపెట్టుకొనుచు వచ్చెను.

2samoo 15:5 mariyu tanaku namaskaaramu chaeyuTakai yevaDainanu tana daapunaku vachchinappuDu ataDu tana chaeyi chaapi atani paTTukoni muddupeTTukonuchu vachchenu.

2సమూ 15:6 తీర్పునొందుటకై రాజునొద్దకు వచ్చిన ఇశ్రాయేలీయులకందరికి అబ్షాలోము ఈ ప్రకారము చేసి ఇశ్రాయేలీయులనందరిని తనతట్టు త్రిప్పుకొనెను.

2samoo 15:6 teerpunoMduTakai raajunoddaku vachchina iSraayaeleeyulakaMdariki abshaalOmu ee prakaaramu chaesi iSraayaeleeyulanaMdarini tanataTTu trippukonenu.

2సమూ 15:7 నాలుగు1 సంవత్సరములు జరిగినమీదట అబ్షాలోము రాజునొద్దకు వచ్చినీ దాసుడనైన నేను సిరియ దేశమునందలి గెషూరునందుండగా యెహోవా నన్ను యెరూషలేమునకు తిరిగి రప్పించినయెడల నేను ఆయనను సేవించెదనని మ్రొక్కు కొంటిని గనుక,

2samoo 15:7 naalugu1 saMvatsaramulu jariginameedaTa abshaalOmu raajunoddaku vachchinee daasuDanaina naenu siriya daeSamunaMdali geshoorunaMduMDagaa yehOvaa nannu yerooshalaemunaku tirigi rappiMchinayeDala naenu aayananu saeviMchedanani mrokku koMTini ganuka,

2సమూ 15:8 నేను హెబ్రోనునకు పోయి యెహోవాకు నేను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి తీర్చుకొనుటకు నాకు సెలవిమ్మని మనవిచేయగా

2samoo 15:8 naenu hebrOnunaku pOyi yehOvaaku naenu mrokkukonina mrokkubaDi teerchukonuTaku naaku selavimmani manavichaeyagaa

2సమూ 15:9 రాజు సుఖముగా పొమ్మని సెలవిచ్చెను గనుక అతడు లేచి హెబ్రోనునకు పోయెను.

2samoo 15:9 raaju sukhamugaa pommani selavichchenu ganuka ataDu laechi hebrOnunaku pOyenu.

2సమూ 15:10 అబ్షాలోము మీరు బాకానాదము వినునప్పుడు అబ్షాలోము హెబ్రోనులో ఏలుచున్నాడని కేకలు వేయుడని చెప్పుటకై ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటియొద్దకు వేగులవారిని పంపెను.

2samoo 15:10 abshaalOmu meeru baakaanaadamu vinunappuDu abshaalOmu hebrOnulO aeluchunnaaDani kaekalu vaeyuDani cheppuTakai iSraayaeleeyula gOtramulanniTiyoddaku vaegulavaarini paMpenu.

2సమూ 15:11 విందునకు పిలువబడియుండి రెండువందల మంది యెరూషలేములోనుండి అబ్షాలోముతో కూడ బయలుదేరియుండిరి, వీరు ఏమియు తెలియక యథార్థమైన మనస్సుతో వెళ్లియుండిరి.

2samoo 15:11 viMdunaku piluvabaDiyuMDi reMDuvaMdala maMdi yerooshalaemulOnuMDi abshaalOmutO kooDa bayaludaeriyuMDiri, veeru aemiyu teliyaka yathaarthamaina manassutO veLliyuMDiri.

2సమూ 15:12 మరియు బలి అర్పింపవలెననియుండి అబ్షాలోము గీలోనీయుడైన అహీతోపెలు అను దావీదుయొక్క మంత్రిని గీలో అను అతని ఊరినుండి పిలిపించి యుండెను. అబ్షాలోము దగ్గరకు వచ్చిన జనము మరి మరి యెక్కువగుటచేత కుట్ర బహు బలమాయెను.

2samoo 15:12 mariyu bali arpiMpavalenaniyuMDi abshaalOmu geelOneeyuDaina aheetOpelu anu daaveeduyokka maMtrini geelO anu atani oorinuMDi pilipiMchi yuMDenu. abshaalOmu daggaraku vachchina janamu mari mari yekkuvaguTachaeta kuTra bahu balamaayenu.

2సమూ 15:13 ఇశ్రాయేలీయులు అబ్షాలోము పక్షము వహించిరని దావీదునకు వర్తమానము రాగా

2samoo 15:13 iSraayaeleeyulu abshaalOmu pakshamu vahiMchirani daaveedunaku vartamaanamu raagaa

2సమూ 15:14 దావీదు యెరూషలేమునందున్న తన సేవకులకందరికి ఈలాగు ఆజ్ఞ ఇచ్చెను అబ్షాలోము చేతిలోనుండి మనము తప్పించుకొని రక్షణ నొందలేము; మనము పారిపోదము రండి, అతడు హఠాత్తుగా వచ్చి మనలను పట్టుకొనకను, మనకు కీడుచేయకను, పట్టణమును కత్తివాత హతము చేయకను ఉండునట్లు మనము త్వరగా వెళ్లిపోదము రండి.

2samoo 15:14 daaveedu yerooshalaemunaMdunna tana saevakulakaMdariki eelaagu aaj~na ichchenu abshaalOmu chaetilOnuMDi manamu tappiMchukoni rakshaNa noMdalaemu; manamu paaripOdamu raMDi, ataDu haThaattugaa vachchi manalanu paTTukonakanu, manaku keeDuchaeyakanu, paTTaNamunu kattivaata hatamu chaeyakanu uMDunaTlu manamu tvaragaa veLlipOdamu raMDi.

2సమూ 15:15 అందుకు రాజు సేవకులు ఈలాగు మనవి చేసిరి చిత్తగించుము; నీ దాసులమైన మేము మా యేలినవాడవును రాజవునగు నీవు సెలవిచ్చినట్లు చేయుటకు సిద్ధముగా నున్నాము.

2samoo 15:15 aMduku raaju saevakulu eelaagu manavi chaesiri chittagiMchumu; nee daasulamaina maemu maa yaelinavaaDavunu raajavunagu neevu selavichchinaTlu chaeyuTaku siddhamugaa nunnaamu.

2సమూ 15:16 అప్పుడు రాజు నగరిని కనిపెట్టుటకై ఉపపత్నులగు పదిమందిని ఉంచిన మీదట తన యింటివారినందరిని వెంటబెట్టుకొని కాలినడకను బయలుదేరెను.

2samoo 15:16 appuDu raaju nagarini kanipeTTuTakai upapatnulagu padimaMdini uMchina meedaTa tana yiMTivaarinaMdarini veMTabeTTukoni kaalinaDakanu bayaludaerenu.

2సమూ 15:17 రాజును అతని యింటివారును బయలుదేరి బెత్మెర్హాకుకు వచ్చి బసచేసిరి.

2samoo 15:17 raajunu atani yiMTivaarunu bayaludaeri betmerhaakuku vachchi basachaesiri.

2సమూ 15:18 అతని సేవకులందరును అతని యిరుపార్శ్వముల నడిచిరి; కెరేతీయులందరును పెలేతీయులందరును గాతునుండి వచ్చిన ఆరువందల మంది గిత్తీయులును రాజునకు ముందుగా నడచుచుండిరి.

2samoo 15:18 atani saevakulaMdarunu atani yirupaarSvamula naDichiri; keraeteeyulaMdarunu pelaeteeyulaMdarunu gaatunuMDi vachchina aaruvaMdala maMdi gitteeyulunu raajunaku muMdugaa naDachuchuMDiri.

2సమూ 15:19 రాజు గిత్తీయుడగు ఇత్తయిని కనుగొని నీవు నివాసస్థలము కోరు పరదేశివై యున్నావు; నీవెందుకు మాతో కూడ వచ్చుచున్నావు? నీవు తిరిగిపోయి రాజున్న స్థలమున ఉండుము.

2samoo 15:19 raaju gitteeyuDagu ittayini kanugoni neevu nivaasasthalamu kOru paradaeSivai yunnaavu; neeveMduku maatO kooDa vachchuchunnaavu? neevu tirigipOyi raajunna sthalamuna uMDumu.

2సమూ 15:20 నిన్ననే వచ్చిన నీకు, ఎక్కడికి పోవుదుమో తెలియకయున్న మాతోకూడ ఈ తిరుగులాట యెందుకు? నీవు తిరిగి నీ సహోదరులను తోడుకొనిపొమ్ము; కృపాసత్యములు నీకు తోడుగా ఉండును గాక యని చెప్పగా

2samoo 15:20 ninnanae vachchina neeku, ekkaDiki pOvudumO teliyakayunna maatOkooDa ee tirugulaaTa yeMduku? neevu tirigi nee sahOdarulanu tODukonipommu; kRpaasatyamulu neeku tODugaa uMDunu gaaka yani cheppagaa

2సమూ 15:21 ఇత్తయి నేను చచ్చినను బ్రదికినను, యెహోవా జీవముతోడు నా యేలినవాడవును రాజవునగు నీ జీవముతోడు, ఏ స్థలమందు నా యేలినవాడవును రాజవునగు నీవుందువో ఆ స్థలమందే నీ దాసుడనైన నేనుందునని రాజుతో మనవిచేసెను.

2samoo 15:21 ittayi naenu chachchinanu bradikinanu, yehOvaa jeevamutODu naa yaelinavaaDavunu raajavunagu nee jeevamutODu, ae sthalamaMdu naa yaelinavaaDavunu raajavunagu neevuMduvO aa

sthalamaMdae nee daasuDanaina naenuMdunani raajutO manavichaesenu.

2సమూ 15:22 అందుకు దావీదు ఆలాగైతే నీవు రావచ్చునని ఇత్తయితో సెలవిచ్చెను గనుక గిత్తీయుడగు ఇత్తయియును అతని వారందరును అతని కుటుంబికులందరును సాగిపోయిరి.

2samoo 15:22 aMduku daaveedu aalaagaitae neevu raavachchunani ittayitO selavichchenu ganuka gitteeyuDagu ittayiyunu atani vaaraMdarunu atani kuTuMbikulaMdarunu saagipOyiri.

2సమూ 15:23 వారు సాగిపోవుచుండగా జనులందరు బహుగా ఏడ్చుచుండిరి, ఈ ప్రకారము వారందరు రాజుతోకూడ కిద్రోనువాగు దాటి అరణ్యమార్గమున ప్రయాణమైపోయిరి.

2samoo 15:23 vaaru saagipOvuchuMDagaa janulaMdaru bahugaa aeDchuchuMDiri, ee prakaaramu vaaraMdaru raajutOkooDa kidrOnuvaagu daaTi araNyamaargamuna prayaaNamaipOyiri.

2సమూ 15:24 సాదోకును లేవీయులందరును దేవుని నిబంధన మందసమును మోయుచు అతనియొద్ద ఉండిరి. వారు దేవుని మందసమును దింపగా అబ్యాతారు వచ్చి పట్టణములోనుండి జనులందరును దాటిపోవువరకు నిలిచెను.

2samoo 15:24 saadOkunu laeveeyulaMdarunu daevuni nibaMdhana maMdasamunu mOyuchu ataniyodda uMDiri. vaaru daevuni maMdasamunu diMpagaa abyaataaru vachchi paTTaNamulOnuMDi janulaMdarunu daaTipOvuvaraku nilichenu.

2సమూ 15:25 అప్పుడు రాజు సాదోకును పిలిచి దేవుని మందసమును పట్టణములోనికి తిరిగి తీసికొనిపొమ్ము; యెహోవా దృష్టికి నేను అనుగ్రహము పొందినయెడల ఆయన నన్ను తిరిగి రప్పించి

2samoo 15:25 appuDu raaju saadOkunu pilichi daevuni maMdasamunu paTTaNamulOniki tirigi teesikonipommu; yehOvaa dRshTiki naenu anugrahamu poMdinayeDala aayana nannu tirigi rappiMchi

2సమూ 15:26 దానిని తన నివాసస్థానమును నాకు చూపించును; నీయందు నాకిష్టము లేదని ఆయన సెలవిచ్చినయెడల ఆయన చిత్తము, నీ దృష్టికి అనుకూలమైనట్టు నాయెడల జరిగించుమని నేను చెప్పుదునని పలికి

2samoo 15:26 daanini tana nivaasasthaanamunu naaku choopiMchunu; neeyaMdu naakishTamu laedani aayana selavichchinayeDala aayana chittamu, nee dRshTiki anukoolamainaTTu naayeDala jarigiMchumani naenu cheppudunani paliki

2సమూ 15:27 యాజకుడైన సాదోకుతో ఇట్లనెను సాదోకూ, నీవు దీర్ఘదర్శివి కావా? శుభమొంది నీవును నీ కుమారుడగు అహిమయస్సు అబ్యాతారునకు పుట్టిన యోనాతాను అను మీ యిద్దరు కుమారులును పట్టణమునకు పోవలెను.

2samoo 15:27 yaajakuDaina saadOkutO iTlanenu saadOkoo, neevu deerghadarSivi kaavaa? SubhamoMdi neevunu nee kumaaruDagu ahimayassu abyaataarunaku puTTina yOnaataanu anu mee yiddaru kumaarulunu paTTaNamunaku pOvalenu.

2సమూ 15:28 ఆలకించుము; నీయొద్దనుండి నాకు రూఢియైన వర్తమానము వచ్చువరకు నేను అరణ్యమందలి రేవులదగ్గర నిలిచియుందును.

2samoo 15:28 aalakiMchumu; neeyoddanuMDi naaku rooDhiyaina vartamaanamu vachchuvaraku naenu araNyamaMdali raevuladaggara nilichiyuMdunu.

2సమూ 15:29 కాబట్టి సాదోకును అబ్యాతారును దేవుని మందసమును యెరూషలేమునకు తిరిగి తీసికొనిపోయి అక్కడ నిలిచిరి.

2samoo 15:29 kaabaTTi saadOkunu abyaataarunu daevuni maMdasamunu yerooshalaemunaku tirigi teesikonipOyi akkaDa nilichiri.

2సమూ 15:30 అయితే దావీదు ఒలీవచెట్ల కొండ యెక్కుచు ఏడ్చుచు, తల కప్పుకొని పాదరక్షలు లేకుండ కాలినడకను వెళ్ళెను; అతనియొద్దనున్న జనులందరును తలలు కప్పుకొని యేడ్చుచు కొండ యెక్కిరి.

2samoo 15:30 ayitae daaveedu oleevacheTla koMDa yekkuchu aeDchuchu, tala kappukoni paadarakshalu laekuMDa kaalinaDakanu veLLenu; ataniyoddanunna janulaMdarunu talalu kappukoni yaeDchuchu koMDa yekkiri.

2సమూ 15:31 అంతలో ఒకడు వచ్చి, అబ్షాలోము చేసిన కుట్రలో అహీతోపెలు చేరియున్నాడని దావీదునకు తెలియజేయగా దావీదు యెహోవా అహీతోపెలు యొక్క ఆలోచనను చెడగొట్టుమని ప్రార్థన చేసెను.

2samoo 15:31 aMtalO okaDu vachchi, abshaalOmu chaesina kuTralO aheetOpelu chaeriyunnaaDani daaveedunaku teliyajaeyagaa daaveedu yehOvaa aheetOpelu yokka aalOchananu cheDagoTTumani praarthana chaesenu.

2సమూ 15:32 దేవుని ఆరాధించు స్థలమొకటి ఆ కొండమీద ఉండెను. వారు అచ్చటికి రాగా అర్కీయుడైన హూషై పై వస్త్రములు చింపుకొని తలమీద ధూళి పోసికొనివచ్చి రాజును దర్శనము చేసెను.

2samoo 15:32 daevuni aaraadhiMchu sthalamokaTi aa koMDameeda uMDenu. vaaru achchaTiki raagaa arkeeyuDaina hooshai pai vastramulu chiMpukoni talameeda dhooLi pOsikonivachchi raajunu darSanamu chaesenu.

2సమూ 15:33 రాజు నీవు నాతో కూడ వచ్చినయెడల నాకు భారముగా ఉందువు;

2samoo 15:33 raaju neevu naatO kooDa vachchinayeDala naaku bhaaramugaa uMduvu;

2సమూ 15:34 నీవు పట్టణమునకు తిరిగిపోయి రాజా, యింతవరకు నీ తండ్రికి నేను సేవచేసినట్లు ఇకను నీకు సేవచేసెదనని అబ్షాలోముతో చెప్పినయెడల నీవు నా పక్షపువాడవై యుండి అహీతోపెలుయొక్క ఆలోచనను చెడగొట్టగలవు.

2samoo 15:34 neevu paTTaNamunaku tirigipOyi raajaa, yiMtavaraku nee taMDriki naenu saevachaesinaTlu ikanu neeku saevachaesedanani abshaalOmutO cheppinayeDala neevu naa pakshapuvaaDavai yuMDi aheetOpeluyokka aalOchananu cheDagoTTagalavu.

2సమూ 15:35 అక్కడ యాజకులైన సాదోకును అబ్యాతారును నీకు సహాయకులుగా నుందురు; కాబట్టి రాజనగరియందు ఏదైనను జరుగుట నీకు వినబడినయెడల యాజకుడైన సాదోకుతోను అబ్యాతారుతోను దాని చెప్పవలెను.

2samoo 15:35 akkaDa yaajakulaina saadOkunu abyaataarunu neeku sahaayakulugaa nuMduru; kaabaTTi raajanagariyaMdu aedainanu jaruguTa neeku vinabaDinayeDala yaajakuDaina saadOkutOnu abyaataarutOnu daani cheppavalenu.

2సమూ 15:36 సాదోకు కుమారుడైన అహిమయస్సు అబ్యాతారు కుమారుడైన యోనాతాను అనువారి ఇద్దరు కుమారులు అచ్చట నున్నారు. నీకు వినబడినదంతయు వారిచేత నాయొద్దకు వర్తమానము చేయుమని చెప్పి అతనిని పంపివేసెను.

2samoo 15:36 saadOku kumaaruDaina ahimayassu abyaataaru kumaaruDaina yOnaataanu anuvaari iddaru kumaarulu achchaTa nunnaaru. neeku vinabaDinadaMtayu vaarichaeta naayoddaku vartamaanamu chaeyumani cheppi atanini paMpivaesenu.

2సమూ 15:37 దావీదు స్నేహితుడైన హూషై పట్టణమునకు వచ్చుచుండగా అబ్షాలోము యెరూషలేము చేరెను.

2samoo 15:37 daaveedu snaehituDaina hooshai paTTaNamunaku vachchuchuMDagaa abshaalOmunu yerooshalaemu chaerenu.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 16

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 16:1 దావీదు కొండ శిఖరము అవతల కొంచెము దూరము వెళ్లిన తరువాత మెఫీబోషెతు సేవకుడైన సీబా గంతలు కట్టిన రెండు గాడిదలను తీసికొనివచ్చెను; రెండు వందల రొట్టెలును నూరు ద్రాక్ష గెలలును నూరు అంజూరపు అడలును ద్రాక్షారసపు తిత్తి ఒకటియు వాటిమీద వేసియుండెను.

2samoo 16:1 daaveedu koMDa Sikharamu avatala koMchemu dooramu veLlina taruvaata mepheebOshetu saevakuDaina seebaa gaMtalu kaTTina reMDu gaaDidalanu teesikonivachchenu; reMDu vaMdala roTTelunu nooru draaksha gelalunu nooru aMjoorapu aDalunu draakshaarasapu titti okaTiyu vaaTimeeda vaesiyuMDenu.

2సమూ 16:2 రాజు ఇవి ఎందుకు తెచ్చితివని సీబాను అడుగగా సీబా గాడిదలు రాజు ఇంటివారు ఎక్కుటకును, రొట్టెలును అంజూరపు అడలును పనివారు తినుటకును, ద్రాక్షారసము అరణ్యమందు అలసటనొందినవారు త్రాగుటకును తెచ్చితిననగా

2samoo 16:2 raaju ivi eMduku techchitivani seebaanu aDugagaa seebaa gaaDidalu raaju iMTivaaru ekkuTakunu, roTTelunu aMjoorapu aDalunu panivaaru tinuTakunu, draakshaarasamu araNyamaMdu alasaTanoMdinavaaru traaguTakunu techchitinanagaa

2సమూ 16:3 రాజు నీ యజమానుని కుమారుడు ఎక్కడనున్నాడని అడిగెను. అందుకు సీబా చిత్తగించుము, ఈవేళ ఇశ్రాయేలీయులు తన తండ్రి రాజ్యమును తనకు తిరిగి యిప్పింతురనుకొని అతడు యెరూషలేములో నిలిచియున్నాడనెను.

2samoo 16:3 raaju nee yajamaanuni kumaaruDu ekkaDanunnaaDani aDigenu. aMduku seebaa chittagiMchumu, eevaeLa iSraayaeleeyulu tana taMDri raajyamunu tanaku tirigi yippiMturanukoni ataDu yerooshalaemulO nilichiyunnaaDanenu.

2సమూ 16:4 అందుకు రాజు మెఫీబోషెతునకు కలిగినదంతయు నీదేయని సీబాతో చెప్పగా సీబా నా యేలినవాడా రాజా, నీ దృష్టియందు నేను అనుగ్రహము పొందుదునుగాక, నేను నీకు నమస్కారము చేయుచున్నాననెను.

2samoo 16:4 aMduku raaju mepheebOshetunaku kaliginadaMtayu needaeyani seebaatO cheppagaa seebaa naa yaelinavaaDaa raajaa, nee dRshTiyaMdu naenu anugrahamu poMdudunugaaka, naenu neeku namaskaaramu chaeyuchunnaananenu.

2సమూ 16:5 రాజైన దావీదు బహూరీము దాపునకు వచ్చినప్పుడు సౌలు కుటుంబికుడగు గెరా కుమారుడైన షిమీ అనునొకడు అచ్చటనుండి బయలుదేరి వచ్చెను; అతడు వెంట వెంట నడుచుచు దావీదును శపించుచు

2samoo 16:5 raajaina daaveedu bahooreemu daapunaku vachchinappuDu saulu kuTuMbikuDagu geraa kumaaruDaina shimee anunokaDu achchaTanuMDi bayaludaeri vachchenu; ataDu veMTa veMTa naDuchuchu daaveedunu SapiMchuchu

2సమూ 16:6 జనులందరును బలాఢ్యులందరును దావీదు ఇరు పార్శ్వములనుండగా రాజైన దావీదు మీదను అతని సేవకులందరి మీదను రాళ్లు రువ్వుచు వచ్చెను.

2samoo 16:6 janulaMdarunu balaaDhyulaMdarunu daaveedu iru paarSvamulanuMDagaa raajaina daaveedu meedanu atani saevakulaMdari meedanu raaLlu ruvvuchu vachchenu.

2సమూ 16:7 ఈ షిమీ నరహంతకుడా, దుర్మార్గుడా

2samoo 16:7 ee shimee narahaMtakuDaa, durmaarguDaa

2సమూ 16:8 ఛీ పో, ఛీ పో,నీవేలవలెనని నీవు వెళ్లగొట్టిన సౌలు ఇంటివారి హత్యను యెహోవా నీ మీదికి రప్పించి, యెహోవా నీ కుమారుడైన అబ్షాలోము చేతికి రాజ్యమును అప్పగించియున్నాడు; నీవు నరహంతకుడవు గనుకనే నీ మోసములో నీవు చిక్కుబడియున్నావని చెప్పి రాజును శపింపగా

2samoo 16:8 Chee pO, Chee pO,neevaelavalenani neevu veLlagoTTina saulu iMTivaari hatyanu yehOvaa nee meediki rappiMchi, yehOvaa nee kumaaruDaina abshaalOmu chaetiki raajyamunu appagiMchiyunnaaDu; neevu narahaMtakuDavu ganukanae nee mOsamulO neevu chikkubaDiyunnaavani cheppi raajunu SapiMpagaa

2సమూ 16:9 సెరూయా కుమారుడైన అబీషై ఈ చచ్చిన కుక్క నా యేలినవాడవును రాజవునగు నిన్ను శపింపనేల? నీ చిత్తమైతే నేను వానిని చేరబోయి వాని తల ఛేదించి వచ్చెదననెను.

2samoo 16:9 serooyaa kumaaruDaina abeeshai ee chachchina kukka naa yaelinavaaDavunu raajavunagu ninnu SapiMpanaela? nee chittamaitae naenu vaanini chaerabOyi vaani tala ChaediMchi vachchedananenu.

2సమూ 16:10 అందుకు రాజుసెరూయా కుమారులారా, మీకును నాకును ఏమి పొందు? వానిని శపింపనియ్యుడు, దావీదును శపింపుమని యెహోవా వానికి సెలవియ్యగా నీవు ఈలాగున నెందుకు చేయుచున్నావని ఆక్షేపణ చేయగలవాడెవడని చెప్పి

2samoo 16:10 aMduku raajuserooyaa kumaarulaaraa, meekunu naakunu aemi poMdu? vaanini SapiMpaniyyuDu, daaveedunu SapiMpumani yehOvaa vaaniki selaviyyagaa neevu eelaaguna neMduku chaeyuchunnaavani aakshaepaNa chaeyagalavaaDevaDani cheppi

2సమూ 16:11 అబీషైతోను తన సేవకులందరితోను పలికినదేమనగానా కడుపున బుట్టిన నా కుమారుడే నా ప్రాణము తీయ చూచుచుండగా ఈ బెన్యామీనీయుడు ఈ ప్రకారము చేయుట ఏమి ఆశ్చర్యము? వానిజోలి మానుడి, యెహోవా వానికి సెలవిచ్చియున్నాడు గనుక వానిని శపింపనియ్యుడి.

2samoo 16:11 abeeshaitOnu tana saevakulaMdaritOnu palikinadaemanagaanaa kaDupuna buTTina naa kumaaruDae naa praaNamu teeya choochuchuMDagaa ee benyaameeneeyuDu ee prakaaramu chaeyuTa aemi aaScharyamu? vaanijOli maanuDi, yehOvaa vaaniki selavichchiyunnaaDu ganuka vaanini SapiMpaniyyuDi.

2సమూ 16:12 యెహోవా నా శ్రమను లక్ష్యపెట్టునేమో, వాడు పలికిన శాపమునకు బదులుగా యెహోవా నాకు మేలు చేయునేమో.

2samoo 16:12 yehOvaa naa Sramanu lakshyapeTTunaemO, vaaDu palikina Saapamunaku badulugaa yehOvaa naaku maelu chaeyunaemO.

2సమూ 16:13 అంతట దావీదును అతని వారును మార్గమున వెళ్లిపోయిరి. వారు వెళ్లిపోవుచుండగా షిమీ అతని కెదురుగా కొండప్రక్కను పోవుచు అతని మీదికి రాళ్లు విసరుచు ధూళి యెగరగొట్టుచునుండెను.

2samoo 16:13 aMtaTa daaveedunu atani vaarunu maargamuna veLlipOyiri. vaaru veLlipOvuchuMDagaa shimee atani kedurugaa koMDaprakkanu pOvuchu atani meediki raaLlu visaruchu dhooLi yegaragoTTuchunuMDenu.

2సమూ 16:14 రాజును అతనితోకూడనున్న జనులందరును బడలినవారై యొకానొక చోటికి వచ్చి అలసట తీర్చుకొనిరి.

2samoo 16:14 raajunu atanitOkooDanunna janulaMdarunu baDalinavaarai yokaanoka chOTiki vachchi alasaTa teerchukoniri.

2సమూ 16:15 అబ్షాలోమును ఇశ్రాయేలువారందరును అహీతోపెలును యెరూషలేమునకు వచ్చియుండిరి.

2samoo 16:15 abshaalOmunu iSraayaeluvaaraMdarunu aheetOpelunu yerooshalaemunaku vachchiyuMDiri.

2సమూ 16:16 దావీదుతో స్నేహముగానున్న అర్కీయుడైన హూషైయనునతడు అబ్షాలోమునొద్దకువచ్చి అతని దర్శించి రాజు చిరంజీవియగును గాక రాజు చిరంజీవియగును గాక అని పలుకగా

2samoo 16:16 daaveedutO snaehamugaanunna arkeeyuDaina hooshaiyanunataDu abshaalOmunoddakuvachchi atani darSiMchi raaju chiraMjeeviyagunu gaaka raaju chiraMjeeviyagunu gaaka ani palukagaa

2సమూ 16:17 అబ్షాలోము నీ స్నేహితునికి నీవు చేయు ఉపకారమింతేనా నీ స్నేహితునితో కూడ నీవు వెళ్లకపోతివేమని అతని నడుగగా

2samoo 16:17 abshaalOmu nee snaehituniki neevu chaeyu upakaaramiMtaenaa nee snaehitunitO kooDa neevu veLlakapOtivaemani atani naDugagaa

2సమూ 16:18 హూషై యెహోవాయును ఈ జనులును ఇశ్రాయేలీయులందరును ఎవని కోరుకొందురో నేను అతని వాడనగుదును, అతనియొద్దనే యుందును.

2samoo 16:18 hooshai yehOvaayunu ee janulunu iSraayaeleeyulaMdarunu evani kOrukoMdurO naenu atani vaaDanagudunu, ataniyoddanae yuMdunu.

2సమూ 16:19 మరియు నేనెవనికి సేవ చేయవలెను? అతని కుమారుని సన్నిధిని నేను సేవచేయవలెను గదా? నీ తండ్రి సన్నిధిని నేను సేవచేసినట్లు నీ సన్నిధిని నేను సేవ చేయుదునని అబ్షాలోమునొద్ద మనవి చేసెను.

2samoo 16:19 mariyu naenevaniki saeva chaeyavalenu? atani kumaaruni sannidhini naenu saevachaeyavalenu gadaa? nee taMDri sannidhini naenu saevachaesinaTlu nee sannidhini naenu saeva chaeyudunani abshaalOmunodda manavi chaesenu.

2సమూ 16:20 అబ్షాలోము అహీతోపెలుతో మనము చేయవలసిన పని ఏదో తెలిసికొనుటకై ఆలోచన చేతము రమ్ము అనగా

2samoo 16:20 abshaalOmu aheetOpelutO manamu chaeyavalasina pani aedO telisikonuTakai aalOchana chaetamu rammu anagaa

2సమూ 16:21 అహీతోపెలు నీ తండ్రిచేత ఇంటికి కావలియుంచబడిన ఉపపత్నులయొద్దకు నీవు పోయినయెడల నీవు నీ తండ్రికి అసహ్యుడవైతివని ఇశ్రాయేలీయులందరు తెలిసికొందురు, అప్పుడు నీ పక్షమున నున్నవారందరు ధైర్యము తెచ్చుకొందురని చెప్పెను.

2samoo 16:21 aheetOpelu nee taMDrichaeta iMTiki kaavaliyuMchabaDina upapatnulayoddaku neevu pOyinayeDala neevu nee taMDriki asahyuDavaitivani iSraayaeleeyulaMdaru telisikoMduru, appuDu nee pakshamuna nunnavaaraMdaru dhairyamu techchukoMdurani cheppenu.

2సమూ 16:22 కాబట్టి మేడమీద వారు అబ్షాలోమునకు గుడారము వేయగా ఇశ్రాయేలీయులకందరికి తెలియునట్లుగా అతడు తన తండ్రి ఉపపత్నులను కూడెను.

2samoo 16:22 kaabaTTi maeDameeda vaaru abshaalOmunaku guDaaramu vaeyagaa iSraayaeleeyulakaMdariki teliyunaTlugaa ataDu tana taMDri upapatnulanu kooDenu.

2సమూ 16:23 ఆ దినములలో అహీతోపెలు చెప్పిన యే యాలోచనయైనను ఒకడు దేవునియొద్ద విచారణచేసి పొందిన ఆలోచనయైనట్టుగా ఉండెను; దావీదును అబ్షాలోమును దానిని అట్లే యెంచుచుండిరి.

2samoo 16:23 aa dinamulalO aheetOpelu cheppina yae yaalOchanayainanu okaDu daevuniyodda vichaaraNachaesi poMdina aalOchanayainaTTugaa uMDenu; daaveedunu abshaalOmunu daanini aTlae yeMchuchuMDiri.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 17

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 17:1 దావీదు అలసటనొంది బలహీనముగా నున్నాడు గనుక

2samoo 17:1 daaveedu alasaTanoMdi balaheenamugaa nunnaaDu ganuka

2సమూ 17:2 నేను అతనిమీద పడి అతని బెదరించినయెడల అతనియొద్దనున్న జనులందరు పారిపోదురు; రాజును మాత్రము హతముచేసి జనులందరిని నీతట్టు త్రిప్పెదను;

2samoo 17:2 naenu atanimeeda paDi atani bedariMchinayeDala ataniyoddanunna janulaMdaru paaripOduru; raajunu maatramu hatamuchaesi janulaMdarini neetaTTu trippedanu;

2సమూ 17:3 నీవు వెదకు మనిషిని నేను పట్టుకొనగా జనులందరు వచ్చి నీతో సమాధానపడుదురు గనుక నీ చిత్తమైతే నేను పండ్రెండు వేలమందిని ఏర్పరచుకొనిపోయి యీ రాత్రి దావీదును తరిమి పట్టుకొందునని అహీతోపెలు అబ్షాలోముతో చెప్పగా

2samoo 17:3 neevu vedaku manishini naenu paTTukonagaa janulaMdaru vachchi neetO samaadhaanapaDuduru ganuka nee chittamaitae naenu paMDreMDu vaelamaMdini aerparachukonipOyi yee raatri daaveedunu tarimi paTTukoMdunani aheetOpelu abshaalOmutO cheppagaa

2సమూ 17:4 ఈ బోధ అబ్షాలోమునకును ఇశ్రాయేలువారి పెద్దలకందరికిని యుక్తముగా కనబడెను.

2samoo 17:4 ee bOdha abshaalOmunakunu iSraayaeluvaari peddalakaMdarikini yuktamugaa kanabaDenu.

2సమూ 17:5 అంతట అర్కీయుడైన హూషై యేమి చెప్పునో మనము వినునట్లు అతని పిలువనంపుడని అబ్షాలోము ఆజ్ఞ ఇయ్యగా, హూషై అబ్షాలోమునొద్దకు వచ్చెను.

2samoo 17:5 aMtaTa arkeeyuDaina hooshai yaemi cheppunO manamu vinunaTlu atani piluvanaMpuDani abshaalOmu aaj~na iyyagaa, hooshai abshaalOmunoddaku vachchenu.

2సమూ 17:6 అబ్షాలోము అహీతోపెలు చెప్పిన ఆలోచన అతనికి తెలియజేసి అతని మాటచొప్పున మనము చేయుదమా చేయకుందుమా? నీ యాలోచన యేమైనది చెప్పుమని అతని నడుగగా

2samoo 17:6 abshaalOmu aheetOpelu cheppina aalOchana ataniki teliyajaesi atani maaTachoppuna manamu chaeyudamaa chaeyakuMdumaa? nee yaalOchana yaemainadi cheppumani atani naDugagaa

2సమూ 17:7 హూషై అబ్షాలోముతో ఇట్లనెను. ఈసారి అహీతోపెలు చెప్పిన ఆలోచన మంచిదికాదు.

2samoo 17:7 hooshai abshaalOmutO iTlanenu. eesaari aheetOpelu cheppina aalOchana maMchidikaadu.

2సమూ 17:8 నీ తండ్రియు అతని పక్షమున నున్నవారును మహా బలాఢ్యులనియు, అడవిలో పిల్లలను పోగొట్టుకొనిన యెలుగుబంట్ల వంటివారై రేగిన మనస్సుతో ఉన్నారనియు నీకు తెలియును. మరియు నీ తండ్రి యుద్ధమునందు ప్రవీణుడు, అతడు జనులతో కూడ బసచేయడు.

2samoo 17:8 nee taMDriyu atani pakshamuna nunnavaarunu mahaa balaaDhyulaniyu, aDavilO pillalanu pOgoTTukonina yelugubaMTla vaMTivaarai raegina manassutO unnaaraniyu neeku teliyunu. mariyu nee taMDri yuddhamunaMdu praveeNuDu, ataDu janulatO kooDa basachaeyaDu.

2సమూ 17:9 అతడేదో యొక గుహయందో మరి ఏ స్థలమందో దాగియుండును. కాబట్టి నీవారిలో కొందరు యుద్ధారంభమందు కూలగా చూచి జనులు వెంటనే ఆ సంగతినిబట్టి అబ్షాలోము పక్షమున నున్నవారు ఓడిపోయిరని చెప్పుకొందురు.

2samoo 17:9 ataDaedO yoka guhayaMdO mari ae sthalamaMdO daagiyuMDunu. kaabaTTi neevaarilO koMdaru yuddhaaraMbhamaMdu koolagaa choochi janulu veMTanae aa saMgatinibaTTi abshaalOmu pakshamuna nunnavaaru ODipOyirani cheppukoMduru.

2సమూ 17:10 నీ తండ్రి మహా బలాఢ్యుడనియు, అతని పక్షపువారు ధైర్యవంతులనియు ఇశ్రాయేలీయులందరును ఎరుగుదురు గనుక సింహపుగుండెవంటి గుండెగలవారు సయితము దిగులొందుదురు.

2samoo 17:10 nee taMDri mahaa balaaDhyuDaniyu, atani pakshapuvaaru dhairyavaMtulaniyu iSraayaeleeyulaMdarunu eruguduru ganuka siMhapuguMDevaMTi guMDegalavaaru sayitamu diguloMduduru.

2సమూ 17:11 కాబట్టి నా ఆలోచన యేమనగా, దానునుండి బెయేర్షెబావరకు లెక్కకు సముద్రపు ఇసుక రేణువులంత విస్తారముగా ఇశ్రాయేలీయులనందరిని నలుదిశలనుండి నీయొద్దకు సమకూర్చి నీవు స్వయముగా యుద్ధమునకు పోవలెను.

2samoo 17:11 kaabaTTi naa aalOchana yaemanagaa, daanunuMDi beyaershebaavaraku lekkaku samudrapu isuka raeNuvulaMta vistaaramugaa iSraayaeleeyulanaMdarini naludiSalanuMDi neeyoddaku samakoorchi neevu svayamugaa yuddhamunaku pOvalenu.

2సమూ 17:12 అప్పుడు మనము అతడు కనబడిన స్థలములలో ఏదో యొకదానియందు అతనిమీద పడుదుము; నేలమీద మంచుపడురీతిగా మనము అతనిమీదికి వచ్చినయెడల అతని పక్షపువారిలో ఒకడును తప్పించుకొనజాలడు.

2samoo 17:12 appuDu manamu ataDu kanabaDina sthalamulalO aedO yokadaaniyaMdu atanimeeda paDudumu; naelameeda maMchupaDureetigaa manamu atanimeediki vachchinayeDala atani pakshapuvaarilO okaDunu tappiMchukonajaalaDu.

2సమూ 17:13 అతడు ఒక పట్టణములో చొచ్చినయెడల ఇశ్రాయేలీయులందరును ఆ పట్టణమునకు త్రాళ్లు తీసికొనివచ్చి యొక చిన్న రాయి అచ్చట కనబడకుండ దానిని నదిలోనికి లాగుదురు.

2samoo 17:13 ataDu oka paTTaNamulO chochchinayeDala iSraayaeleeyulaMdarunu aa paTTaNamunaku traaLlu teesikonivachchi yoka chinna raayi achchaTa kanabaDakuMDa daanini nadilOniki laaguduru.

2సమూ 17:14 అబ్షాలోమును ఇశ్రాయేలువారందరును ఈ మాట విని అర్కీయుడగు హూషై చెప్పిన ఆలోచన అహీతోపెలు చెప్పినదానికంటె యుక్తమని యొప్పుకొనిరి; ఏలయనగా యెహోవా అబ్షాలోముమీదికి ఉపద్రవమును రప్పింపగలందులకై అహీతోపెలు చెప్పిన యుక్తిగల ఆలోచనను వ్యర్థముచేయ నిశ్చయించియుండెను.

2samoo 17:14 abshaalOmunu iSraayaeluvaaraMdarunu ee maaTa vini arkeeyuDagu hooshai cheppina aalOchana aheetOpelu cheppinadaanikaMTe yuktamani yoppukoniri; aelayanagaa yehOvaa abshaalOmumeediki upadravamunu rappiMpagalaMdulakai aheetOpelu cheppina yuktigala aalOchananu vyarthamuchaeya niSchayiMchiyuMDenu.

2సమూ 17:15 కాబట్టి హూషై అబ్షాలోమునకును ఇశ్రాయేలువారి పెద్దలకందరికిని అహీతోపెలు చెప్పిన ఆలోచనను తాను చెప్పిన ఆలోచనను యాజకులగు సాదోకుతోను అబ్యాతారుతోను తెలియజెప్పి

2samoo 17:15 kaabaTTi hooshai abshaalOmunakunu iSraayaeluvaari peddalakaMdarikini aheetOpelu cheppina aalOchananu taanu cheppina aalOchananu yaajakulagu saadOkutOnu abyaataarutOnu teliyajeppi

2సమూ 17:16 మీరు త్వరపడి ఈ రాత్రి అరణ్యమందు ఏరు దాటు స్థలములలో ఉండవద్దనియు, రాజును అతని సమక్షమందున్న జనులందరును నశింపకుండునట్లు శీఘ్రముగా వెళ్లిపోవుడనియు దావీదునకు వర్తమానము పంపుడని చెప్పెను.

2samoo 17:16 meeru tvarapaDi ee raatri araNyamaMdu aeru daaTu sthalamulalO uMDavaddaniyu, raajunu atani samakshamaMdunna janulaMdarunu naSiMpakuMDunaTlu Seeghramugaa veLlipOvuDaniyu daaveedunaku vartamaanamu paMpuDani cheppenu.

2సమూ 17:17 తాము పట్టణముతట్టు వచ్చిన సంగతి తెలియబడక యుండునట్లు యోనాతానును అహిమయస్సును ఏన్‌రోగేలు దగ్గర నిలిచియుండగా పనికత్తె యొకతెవచ్చి, హూషై చెప్పిన సంగతిని వారికి తెలియజేయగా వారు వచ్చి రాజైన దావీదుతో దాని తెలియజెప్పిరి.

2samoo 17:17 taamu paTTaNamutaTTu vachchina saMgati teliyabaDaka yuMDunaTlu yOnaataanunu ahimayassunu aen^rOgaelu daggara nilichiyuMDagaa panikatte yokatevachchi, hooshai cheppina saMgatini vaariki teliyajaeyagaa vaaru vachchi raajaina daaveedutO daani teliyajeppiri.

2సమూ 17:18 తాను వారిని కనుగొనిన సంగతి పనివాడు ఒకడు అబ్షాలోమునకు తెలిపెను గాని వారిద్దరు వేగిరముగా పోయి బహూరీములో ఒకని యిల్లు చేరి అతని యింటి ముంగిట ఒక బావి యుండగా దానిలో దిగి దాగియుండిరి.

2samoo 17:18 taanu vaarini kanugonina saMgati panivaaDu okaDu abshaalOmunaku telipenu gaani vaariddaru vaegiramugaa pOyi bahooreemulO okani yillu chaeri atani yiMTi muMgiTa oka baavi yuMDagaa daanilO digi daagiyuMDiri.

2సమూ 17:19 ఆ యింటి యిల్లాలు ముతక గుడ్డ యొకటి తీసికొనివచ్చి బావిమీద పరచి దానిపైన గోధుమపిండి ఆరబోసెను గనుక వారు దాగిన సంగతి యెవరికిని తెలియకపోయెను.

2samoo 17:19 aa yiMTi yillaalu mutaka guDDa yokaTi teesikonivachchi baavimeeda parachi daanipaina gOdhumapiMDi aarabOsenu ganuka vaaru daagina saMgati yevarikini teliyakapOyenu.

2సమూ 17:20 అబ్షాలోము సేవకులు ఆ యింటి ఆమెయొద్దకు వచ్చి అహిమయస్సును యోనాతానును ఎక్కడ ఉన్నారని అడుగగా ఆమె వారు ఏరుదాటి పోయిరని వారితో చెప్పెను గనుక వారు పోయి వెదకి వారిని కానక యెరూషలేమునకు తిరిగివచ్చిరి.

2samoo 17:20 abshaalOmu saevakulu aa yiMTi aameyoddaku vachchi ahimayassunu yOnaataanunu ekkaDa unnaarani aDugagaa aame vaaru aerudaaTi pOyirani vaaritO cheppenu ganuka vaaru pOyi vedaki vaarini kaanaka yerooshalaemunaku tirigivachchiri.

2సమూ 17:21 వారు వెళ్లిన తరువాత యోనాతానును అహిమయస్సును బావిలోనుండి బయటికి వచ్చి దావీదునొద్దకు పోయి అహీతోపెలు అతనిమీద చేసిన ఆలోచన తెలియజేసి నీవు లేచి త్వరగా నది దాటవలసినదని అతనితో చెప్పగా

2samoo 17:21 vaaru veLlina taruvaata yOnaataanunu ahimayassunu baavilOnuMDi bayaTiki vachchi daaveedunoddaku pOyi aheetOpelu atanimeeda chaesina aalOchana teliyajaesi neevu laechi tvaragaa nadi daaTavalasinadani atanitO cheppagaa

2సమూ 17:22 దావీదును అతనియొద్దనున్న జనులందరును లేచి యొర్దానునది దాటిరి, తెల్లవారునప్పటికి నది దాటక యుండినవాడు ఒకడును లేకపోయెను.

2samoo 17:22 daaveedunu ataniyoddanunna janulaMdarunu laechi yordaanunadi daaTiri, tellavaarunappaTiki nadi daaTaka yuMDinavaaDu okaDunu laekapOyenu.

2సమూ 17:23 అహీతోపెలు తాను చెప్పిన ఆలోచన జరుగకపోవుట చూచి, గాడిదకు గంతకట్టి యెక్కి తన ఊరనున్న తన యింటికి పోయి తన యిల్లు చక్కబెట్టుకొని ఉరిపోసికొని చనిపోయెను; జనులు అతని తండ్రి సమాధియందు అతనిని పాతిపెట్టిరి.

2samoo 17:23 aheetOpelu taanu cheppina aalOchana jarugakapOvuTa choochi, gaaDidaku gaMtakaTTi yekki tana ooranunna tana yiMTiki pOyi tana yillu chakkabeTTukoni uripOsikoni chanipOyenu; janulu atani taMDri samaadhiyaMdu atanini paatipeTTiri.

2సమూ 17:24 దావీదు మహనయీమునకు రాగా అబ్షాలోమును ఇశ్రాయేలీయులందరును యొర్దాను నది దాటి వచ్చిరి.

2samoo 17:24 daaveedu mahanayeemunaku raagaa abshaalOmunu iSraayaeleeyulaMdarunu yordaanu nadi daaTi vachchiri.

2సమూ 17:25 అబ్షాలోము యోవాబునకు మారుగా అమాశాను సైన్యాధిపతిగా నియమించెను. ఈ అమాశా ఇత్రా అను ఇశ్రాయేలీయుడు యోవాబు తల్లియైన సెరూయా సహోదరియగు నాహాషు కుమార్తెయైన అబీగయీలు నొద్దకు పోయినందున పుట్టినవాడు

2samoo 17:25 abshaalOmu yOvaabunaku maarugaa amaaSaanu sainyaadhipatigaa niyamiMchenu. ee amaaSaa itraa anu iSraayaeleeyuDu yOvaabu talliyaina serooyaa sahOdariyagu naahaashu kumaarteyaina abeegayeelu noddaku pOyinaMduna puTTinavaaDu

2సమూ 17:26 అబ్షాలోమును ఇశ్రాయేలీయులును గిలాదు దేశములో దిగియుండిరి.

2samoo 17:26 abshaalOmunu iSraayaeleeyulunu gilaadu daeSamulO digiyuMDiri.

2సమూ 17:27 దావీదు మహనయీమునకు వచ్చినప్పుడు అమ్మోనీయుల రబ్బా పట్టణపువాడైన నాహాషు కుమారుడగు షోబీయును, లోదెబారు ఊరివాడగు అమ్మీయేలు కుమారుడైన మాకీరును, రోగెలీము ఊరివాడును గిలాదీయుడునైన బర్జిల్లయియు

2samoo 17:27 daaveedu mahanayeemunaku vachchinappuDu ammOneeyula rabbaa paTTaNapuvaaDaina naahaashu kumaaruDagu shObeeyunu, lOdebaaru oorivaaDagu ammeeyaelu kumaaruDaina maakeerunu, rOgeleemu oorivaaDunu gilaadeeyuDunaina barjillayiyu

2సమూ 17:28 అరణ్యమందు జనులు అలసినవారై ఆకలిగొని దప్పిగొనియుందురని తలంచి, పరుపులు పాత్రలు కుండలు గోధుమలు యవలుపిండి వేచిన గోధుమలు కాయధాన్యములు చిక్కుడుకాయలు పేలాలు

2samoo 17:28 araNyamaMdu janulu alasinavaarai aakaligoni dappigoniyuMdurani talaMchi, parupulu paatralu kuMDalu gOdhumalu yavalupiMDi vaechina gOdhumalu kaayadhaanyamulu chikkuDukaayalu paelaalu

2సమూ 17:29 తేనె వెన్న గొఱ్ఱలు జున్నుముద్దలు దావీదును అతనియొద్దనున్న జనులును భోజనము చేయుటకై తీసికొనివచ్చిరి.

2samoo 17:29 taene venna go~r~ralu junnumuddalu daaveedunu ataniyoddanunna janulunu bhOjanamu chaeyuTakai teesikonivachchiri.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 18

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 18:1 దావీదు తనయొద్దనున్న జనులను లెక్కించి వారి మీద సహస్రాధిపతులను శతాధిపతులను నిర్ణయించి

2samoo 18:1 daaveedu tanayoddanunna janulanu lekkiMchi vaari meeda sahasraadhipatulanu Sataadhipatulanu nirNayiMchi

2సమూ 18:2 జనులను మూడు భాగములుగా చేసి యోవాబు చేతిక్రింద ఒక భాగమును సెరూయా కుమారుడగు అబీషై అను యోవాబు సహోదరుని చేతిక్రింద ఒక భాగమును, గిత్తీయుడైన ఇత్తయి చేతిక్రింద ఒక భాగమును ఉంచెను. దావీదు నేను మీతోకూడ బయలుదేరుదునని జనులతో చెప్పగా

2samoo 18:2 janulanu mooDu bhaagamulugaa chaesi yOvaabu chaetikriMda oka bhaagamunu serooyaa kumaaruDagu abeeshai anu yOvaabu sahOdaruni chaetikriMda oka bhaagamunu, gitteeyuDaina ittayi chaetikriMda oka bhaagamunu uMchenu. daaveedu naenu meetOkooDa bayaludaerudunani janulatO cheppagaa

2సమూ 18:3 జనులు నీవు రాకూడదు, మేము పారిపోయినను జనులు దానిని లక్ష్యపెట్టరు, మాలో సగముమంది చనిపోయినను జనులు దానిని లక్ష్యపెట్టరు, మావంటి పదివేల మందితో నీవు సాటి; కాబట్టి నీవు పట్టణమందు నిలిచి మాకు సహాయము చేయవలెనని అతనితో చెప్పిరి.

2samoo 18:3 janulu neevu raakooDadu, maemu paaripOyinanu janulu daanini lakshyapeTTaru, maalO sagamumaMdi chanipOyinanu janulu daanini lakshyapeTTaru, maavaMTi padivaela maMditO neevu saaTi; kaabaTTi neevu paTTaNamaMdu nilichi maaku sahaayamu chaeyavalenani atanitO cheppiri.

2సమూ 18:4 అందుకు రాజు మీ దృష్టికేది మంచిదో దాని చేసెదనని చెప్పి గుమ్మపు ప్రక్కను నిలిచియుండగా జనులందరును గుంపులై వందల కొలదిగాను వేల కొలదిగాను బయలుదేరిరి.

2samoo 18:4 aMduku raaju mee dRshTikaedi maMchidO daani chaesedanani cheppi gummapu prakkanu nilichiyuMDagaa janulaMdarunu guMpulai vaMdala koladigaanu vaela koladigaanu bayaludaeriri.

2సమూ 18:5 అప్పుడు రాజు యోవాబును అబీషైని ఇత్తయిని పిలిచి నా నిమిత్తమై యౌవనుడైన అబ్షాలోమునకు దయజూపుడని ఆజ్ఞాపించెను. జనులందరు వినుచుండగా రాజు అబ్షాలోమునుగూర్చి అధిపతులకందరికి ఆజ్ఞ ఇచ్చెను.

2samoo 18:5 appuDu raaju yOvaabunu abeeshaini ittayini pilichi naa nimittamai yauvanuDaina abshaalOmunaku dayajoopuDani

aaj~naapiMchenu. janulaMdaru vinuchuMDagaa raaju abshaalOmunugoorchi adhipatulakaMdariki aaj~na ichchenu.

2సమూ 18:6 జనులు ఇశ్రాయేలువారిని ఎదిరించుటకై పొలములోనికి బయలుదేరిన మీదట యుద్ధము ఎఫ్రాయిము వనములో జరుగగా

2samoo 18:6 janulu iSraayaeluvaarini ediriMchuTakai polamulOniki bayaludaerina meedaTa yuddhamu ephraayimu vanamulO jarugagaa

2సమూ 18:7 ఇశ్రాయేలువారు దావీదు సేవకుల యెదుట నిలువలేక ఓడిపోయిరి; ఆ దినమున ఇరువది వేలమంది అక్కడ హతులైరి.

2samoo 18:7 iSraayaeluvaaru daaveedu saevakula yeduTa niluvalaeka ODipOyiri; aa dinamuna iruvadi vaelamaMdi akkaDa hatulairi.

2సమూ 18:8 యుద్ధము ఆ ప్రదేశమంతటను వ్యాపించెను; మరియు నాటి దినమున కత్తిచేత కూలినవారి కంటె ఎక్కువమంది అడవిలో చిక్కుబడి నాశనమైరి.

2samoo 18:8 yuddhamu aa pradaeSamaMtaTanu vyaapiMchenu; mariyu naaTi dinamuna kattichaeta koolinavaari kaMTe ekkuvamaMdi aDavilO chikkubaDi naaSanamairi.

2సమూ 18:9 అబ్షాలోము కంచరగాడిదమీద ఎక్కిపోవుచు దావీదు సేవకులకు ఎదురాయెను; ఆ కంచరగాడిద యొక గొప్పమస్తకి వృక్షముయొక్క చిక్కుకొమ్మల క్రిందికి పోయినప్పుడు అతని తల చెట్టుకు తగులుకొనినందున అతడు ఎత్తబడి ఆకాశమునకును భూమికిని మధ్యను వ్రేలాడుచుండగా అతని క్రిందనున్న కంచరగాడిద సాగిపోయెను.

2samoo 18:9 abshaalOmu kaMcharagaaDidameeda ekkipOvuchu daaveedu saevakulaku eduraayenu; aa kaMcharagaaDida yoka goppamastaki vRkshamuyokka chikkukommala kriMdiki pOyinappuDu atani tala cheTTuku tagulukoninaMduna ataDu ettabaDi aakaaSamunakunu bhoomikini madhyanu vraelaaDuchuMDagaa atani kriMdanunna kaMcharagaaDida saagipOyenu.

2సమూ 18:10 ఒకడు దానిని చూచి వచ్చి అబ్షాలోము మస్తకివృక్షమున వ్రేలాడుచుండుట నేను చూచితినని యోవాబుతో చెప్పినప్పుడు

2samoo 18:10 okaDu daanini choochi vachchi abshaalOmu mastakivRkshamuna vraelaaDuchuMDuTa naenu choochitinani yOvaabutO cheppinappuDu

2సమూ 18:11 యోవాబు నీవు చూచి యుంటివే, నేల కూలునట్లు నీవతని కొట్టకపోతివేమి? నీవతని చంపినయెడల పది తులముల వెండియు ఒక నడికట్టును నీకిచ్చియుందునని తనకు సమాచారము చెప్పినవానితో అనెను.

2samoo 18:11 yOvaabu neevu choochi yuMTivae, naela koolunaTlu neevatani koTTakapOtivaemi? neevatani chaMpinayeDala padi tulamula veMDiyu oka naDikaTTunu neekichchiyuMdunani tanaku samaachaaramu cheppinavaanitO anenu.

2సమూ 18:12 అందుకు వాడు యౌవనుడైన అబ్షాలోమును ఎవడును ముట్టకుండ జాగ్రత్తపడుడని రాజు నీకును అబీషైకిని ఇత్తయికిని ఆజ్ఞ నిచ్చుచుండగా నేను వింటిని; వెయ్యి తులముల వెండి నాచేతిలో పెట్టినను రాజు కుమారుని నేను చంపను.

2samoo 18:12 aMduku vaaDu yauvanuDaina abshaalOmunu evaDunu muTTakuMDa jaagrattapaDuDani raaju neekunu abeeshaikini ittayikini aaj~na nichchuchuMDagaa naenu viMTini; veyyi tulamula veMDi naachaetilO peTTinanu raaju kumaaruni naenu chaMpanu.

2సమూ 18:13 మోసము చేసి నేను అతని ప్రాణమునకు ముప్పు తెచ్చినయెడల అది రాజునకు తెలియకపోదు, రాజు సన్నిధిని నీవే నాకు విరోధివగుదువు గదా అని యోవాబుతో అనగా

2samoo 18:13 mOsamu chaesi naenu atani praaNamunaku muppu techchinayeDala adi raajunaku teliyakapOdu, raaju sannidhini neevae naaku virOdhivaguduvu gadaa ani yOvaabutO anagaa

2సమూ 18:14 యోవాబు నీవు చేయువరకు నేను కాచుకొని యుందునా? అని చెప్పి మూడు బాణములు చేతపట్టుకొని పోయి మస్తకివృక్షమున వ్రేలాడుచు ఇంకను ప్రాణముతోనున్న అబ్షాలోముయొక్క గుండెకు గురిపెట్టి

2samoo 18:14 yOvaabu neevu chaeyuvaraku naenu kaachukoni yuMdunaa? ani cheppi mooDu baaNamulu chaetapaTTukoni pOyi mastakivRkshamuna vraelaaDuchu iMkanu praaNamutOnunna abshaalOmuyokka guMDeku guripeTTi

2సమూ 18:15 తన ఆయుధములను మోయువారు పదిమంది చుట్టు చుట్టుకొని యుండగా అబ్షాలోమును కొట్టి చంపెను.

2samoo 18:15 tana aayudhamulanu mOyuvaaru padimaMdi chuTTu chuTTukoni yuMDagaa abshaalOmunu koTTi chaMpenu.

2సమూ 18:16 అప్పుడు జనులను ఇక హతము చేయక విడువవలసినదని యోవాబు బాకా ఊదింపగా ఇశ్రాయేలీయులను తరుముకొని పోయిన జనులు తిరిగివచ్చిరి.

2samoo 18:16 appuDu janulanu ika hatamu chaeyaka viDuvavalasinadani yOvaabu baakaa oodiMpagaa iSraayaeleeyulanu tarumukoni pOyina janulu tirigivachchiri.

2సమూ 18:17 జనులు అబ్షాలోము యొక్క కళేబరమును ఎత్తి అడవిలో ఉన్న పెద్దగోతిలో పడవేసి పెద్దరాళ్లకుప్ప దానిమీద పేర్చిన తరువాత ఇశ్రాయేలీయులందరును తమ తమ యిండ్లకు పోయిరి.

2samoo 18:17 janulu abshaalOmu yokka kaLaebaramunu etti aDavilO unna peddagOtilO paDavaesi peddaraaLlakuppa daanimeeda paerchina taruvaata iSraayaeleeyulaMdarunu tama tama yiMDlaku pOyiri.

2సమూ 18:18 తన పేరు నిలుపుటకు తనకు కుమారులు లేరనుకొని, అబ్షాలోము తాను బ్రదికియుండగా ఒక స్తంభము తెచ్చి దానిని రాజు లోయలో తన పేరట నిలువబెట్టి, అతడు ఆ స్తంభమునకు తన పేరు పెట్టియుండెను. నేటివరకు అబ్షాలోము స్తంభమని దానికి పేరు.

2samoo 18:18 tana paeru nilupuTaku tanaku kumaarulu laeranukoni, abshaalOmu taanu bradikiyuMDagaa oka staMbhamu techchi daanini raaju lOyalO tana paeraTa niluvabeTTi, ataDu aa staMbhamunaku tana paeru peTTiyuMDenu. naeTivaraku abshaalOmu staMbhamani daaniki paeru.

2సమూ 18:19 సాదోకు కుమారుడైన అహిమయస్సునేను పరుగెత్తికొని పోయి యెహోవా తన శత్రువులను ఓడించి తనకు న్యాయము తీర్చిన వర్తమానము రాజుతో చెప్పెదననగా

2samoo 18:19 saadOku kumaaruDaina ahimayassunaenu parugettikoni pOyi yehOvaa tana Satruvulanu ODiMchi tanaku nyaayamu teerchina vartamaanamu raajutO cheppedananagaa

2సమూ 18:20 యోవాబు ఈ దినమున ఈ వర్తమానము చెప్ప తగదు, మరియొక దినమున చెప్పవచ్చును; రాజు కుమారుడు మరణమాయెను గనుక ఈ దినమున వర్తమానము తీసికొని పోతగదని అతనితో చెప్పెను.

2samoo 18:20 yOvaabu ee dinamuna ee vartamaanamu cheppa tagadu, mariyoka dinamuna cheppavachchunu; raaju kumaaruDu maraNamaayenu ganuka ee dinamuna vartamaanamu teesikoni pOtagadani atanitO cheppenu.

2సమూ 18:21 తరువాత కూషీని పిలిచి నీవు పోయి నీవు చూచిన దానిని రాజునకు తెలియజేయుమనగా కూషీ యోవాబునకు నమస్కారము చేసి పరుగెత్తికొనిపోయెను.

2samoo 18:21 taruvaata koosheeni pilichi neevu pOyi neevu choochina daanini raajunaku teliyajaeyumanagaa kooshee yOvaabunaku namaskaaramu chaesi parugettikonipOyenu.

2సమూ 18:22 అయితే సాదోకు కుమారుడైన అహిమయస్సు కూషీతోకూడ నేనును పరుగెత్తికొని పోవుటకు సెలవిమ్మని యోవాబుతో మనవిచేయగా యోవాబు నాయనా నీవెందుకు పోవలెను? చెప్పుటకు నీకు బహుమానము తెచ్చు విశేషమైన సమాచార మేదియు లేదు గదా అని అతనితో అనగా

2samoo 18:22 ayitae saadOku kumaaruDaina ahimayassu koosheetOkooDa naenunu parugettikoni pOvuTaku selavimmani yOvaabutO manavichaeyagaa yOvaabu naayanaa neeveMduku pOvalenu? cheppuTaku neeku bahumaanamu techchu viSaeshamaina samaachaara maediyu laedu gadaa ani atanitO anagaa

2సమూ 18:23 అతడు ఏమైనను సరే నేను పరుగెత్తికొని పోవుదుననెను. అందుకు యోవాబు పొమ్మని సెలవియ్యగా అహిమయస్సు మైదానపు మార్గమున పరుగెత్తికొని కూషీకంటె ముందుగా చేరెను.

2samoo 18:23 ataDu aemainanu sarae naenu parugettikoni pOvudunanenu. aMduku yOvaabu pommani selaviyyagaa ahimayassu maidaanapu maargamuna parugettikoni koosheekaMTe muMdugaa chaerenu.

2సమూ 18:24 దావీదు రెండు గుమ్మముల మధ్యను నడవలో కూర్చొనియుండెను; కావలికాడు గుమ్మముపైనున్న గోడమీదికి ఎక్కి పారచూడగా ఒంటరిగా పరుగెత్తికొని వచ్చుచున్న యొకడు కనబడెను. వాడు అరచి రాజునకు ఈ సంగతి తెలియజేయగా

2samoo 18:24 daaveedu reMDu gummamula madhyanu naDavalO koorchoniyuMDenu; kaavalikaaDu gummamupainunna gODameediki ekki paarachooDagaa oMTarigaa parugettikoni vachchuchunna yokaDu kanabaDenu. vaaDu arachi raajunaku ee saMgati teliyajaeyagaa

2సమూ 18:25 రాజు వాడు ఒంటరిగా ఉండినయెడల ఏదో వర్తమానము తెచ్చుచున్నాడనెను. అంతలో వాడు పరుగుమీద వచ్చుచుండగా

2samoo 18:25 raaju vaaDu oMTarigaa uMDinayeDala aedO vartamaanamu techchuchunnaaDanenu. aMtalO vaaDu parugumeeda vachchuchuMDagaa

2సమూ 18:26 కావలికాడు పరుగెత్తికొని వచ్చు మరియొకని కనుగొని అదిగో మరియొకడు ఒంటరిగానే పరుగెత్తికొని వచ్చుచున్నాడని ద్వారపుతట్టు తిరిగి చెప్పగా రాజు వాడును వర్తమానము తెచ్చుచున్నాడనెను.

2samoo 18:26 kaavalikaaDu parugettikoni vachchu mariyokani kanugoni adigO mariyokaDu oMTarigaanae parugettikoni vachchuchunnaaDani dvaaraputaTTu tirigi cheppagaa raaju vaaDunu vartamaanamu techchuchunnaaDanenu.

2సమూ 18:27 కావలికాడు మొదటివాడు పరుగెత్తుట చూడగా వాడు సాదోకు కుమారుడైన అహిమయస్సు అని నాకు తోచుచున్నది అనినప్పుడు రాజు వాడు మంచివాడు, శుభవర్తమానము తెచ్చుచున్నాడని చెప్పెను. అంతలో

2samoo 18:27 kaavalikaaDu modaTivaaDu parugettuTa chooDagaa vaaDu saadOku kumaaruDaina ahimayassu ani naaku tOchuchunnadi aninappuDu raaju vaaDu maMchivaaDu, Subhavartamaanamu techchuchunnaaDani cheppenu. aMtalo

2సమూ 18:28 అహిమయస్సు జయమని బిగ్గరగా రాజుతో చెప్పి రాజు ముందర సాష్టాంగ నమస్కారము చేసి నా యేలినవాడవును రాజవునగు నిన్ను చంపచూచిన వారిని అప్పగించిన నీ దేవుడైన యెహోవాకు స్తోత్రము అని చెప్పెను.

2samoo 18:28 ahimayassu jayamani biggaragaa raajutO cheppi raaju muMdara saashTaaMga namaskaaramu chaesi naa yaelinavaaDavunu raajavunagu ninnu chaMpachoochina vaarini appagiMchina nee daevuDaina yehOvaaku stOtramu ani cheppenu.

2సమూ 18:29 రాజు బాలుడగు అబ్షాలోము క్షేమముగా ఉన్నాడా? అని యడుగగా అహిమయస్సు యోవాబు రాజసేవకుడనైన నీ దాసుడనగు నన్ను పంపినప్పుడు గొప్ప అల్లరి జరుగుట నేను చూచితిని గాని అది ఏమైనది నాకు తెలిసినది కాదని చెప్పెను.

2samoo 18:29 raaju baaluDagu abshaalOmu kshaemamugaa unnaaDaa? ani yaDugagaa ahimayassu yOvaabu raajasaevakuDanaina nee daasuDanagu nannu paMpinappuDu goppa allari jaruguTa naenu choochitini gaani adi aemainadi naaku telisinadi kaadani cheppenu.

2సమూ 18:30 అప్పుడు రాజు నీవు ప్రక్కకు తొలగి నిలిచియుండుమని వానికాజ్ఞనియ్యగా వాడు తొలగి నిలిచెను.

2samoo 18:30 appuDu raaju neevu prakkaku tolagi nilichiyuMDumani vaanikaaj~naniyyagaa vaaDu tolagi nilichenu.

2సమూ 18:31 అంతలో కూషీ వచ్చి నా యేలినవాడా రాజా, నేను నీకు శుభసమాచారము తెచ్చితిని; యీ దినమున యెహోవా నీ మీదికి వచ్చినవారినందరిని ఓడించి నీకు న్యాయము తీర్చెనని చెప్పినప్పుడు

2samoo 18:31 aMtalO kooshee vachchi naa yaelinavaaDaa raajaa, naenu neeku Subhasamaachaaramu techchitini; yee dinamuna yehOvaa nee meediki vachchinavaarinaMdarini ODiMchi neeku nyaayamu teerchenani cheppinappuDu

2సమూ 18:32 రాజు బాలుడగు అబ్షాలోము క్షేమముగా ఉన్నాడా? అని యడిగెను. అందుకు కూషీ చెప్పినదేమనగా నా యేలినవాడవును రాజవునగు నీ శత్రువులును నీకు హాని చేయవలెనని నీ మీదికి వచ్చినవారందరును ఆ బాలుడున్నట్టుగానే యుందురు గాక.

2samoo 18:32 raaju baaluDagu abshaalOmu kshaemamugaa unnaaDaa? ani yaDigenu. aMduku kooshee cheppinadaemanagaa naa yaelinavaaDavunu raajavunagu nee Satruvulunu neeku haani chaeyavalenani nee meediki vachchinavaaraMdarunu aa baaluDunnaTTugaanae yuMduru gaaka.

2సమూ 18:33 అప్పుడు రాజు బహు కలతపడి గుమ్మమునకు పైగా నున్న గదికి ఎక్కిపోయి యేడ్చుచు, సంచరించుచు నా కుమారుడా అబ్షాలోమా, నా కుమారుడా అబ్షాలోమా, అని కేకలు వేయుచు, అయ్యో నా కుమారుడా, నీకు బదులుగా నేను చనిపోయినయెడల ఎంత బాగుండును; నా కుమారుడా అబ్షాలోమా నా కుమారుడా, అని యేడ్చుచు వచ్చెను.

2samoo 18:33 appuDu raaju bahu kalatapaDi gummamunaku paigaa nunna gadiki ekkipOyi yaeDchuchu, saMchariMchuchu naa kumaaruDaa abshaalOmaa, naa kumaaruDaa abshaalOmaa, ani kaekalu vaeyuchu, ayyO naa kumaaruDaa, neeku badulugaa naenu chanipOyinayeDala eMta baaguMDunu; naa kumaaruDaa abshaalOmaa naa kumaaruDaa, ani yaeDchuchu vachchenu.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 19

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 19:1 రాజు తన కుమారునిగూర్చి దుఃఖించుచు ఏడ్చుచున్నాడను సంగతి ఆ దినమున జనులందరు విని,

2samoo 19:1 raaju tana kumaarunigoorchi du@hkhiMchuchu aeDchuchunnaaDanu saMgati aa dinamuna janulaMdaru vini,

2సమూ 19:2 యుద్ధమందు సిగ్గుతో పారిపోయిన జనులవలె వారు నాడు దొంగనడకలతో వచ్చి పట్టణములో ప్రవేశించిరి;

2samoo 19:2 yuddhamaMdu siggutO paaripOyina janulavale vaaru naaDu doMganaDakalatO vachchi paTTaNamulO pravaeSiMchiri;

2సమూ 19:3 నాటి విజయము జనులకందరికి దుఃఖమునకు కారణమాయెను.

2samoo 19:3 naaTi vijayamu janulakaMdariki du@hkhamunaku kaaraNamaayenu.

2సమూ 19:4 రాజు ముఖము కప్పుకొని అబ్షాలోమా నా కుమాడుడా అబ్షాలోమా నా కుమారుడా నా కుమారుడా, అని కేకలు వేయుచు ఏడ్చుచుండగా,

2samoo 19:4 raaju mukhamu kappukoni abshaalOmaa naa kumaaDuDaa abshaalOmaa naa kumaaruDaa naa kumaaruDaa, ani kaekalu vaeyuchu aeDchuchuMDagaa,

2సమూ 19:5 రాజు అబ్షాలోమునుగూర్చి దుఃఖించుచు ఏడ్చుచున్నాడను సంగతి యోవాబు విని నగరియందున్న రాజునొద్దకు వచ్చి నీ ప్రాణమును నీ కుమారుల ప్రాణములను నీ కుమార్తెల ప్రాణములను నీ భార్యల ప్రాణములను నీ ఉపపత్నుల ప్రాణములను ఈ దినమున రక్షించిన నీ సేవకులనందరిని నేడు సిగ్గుపరచి

2samoo 19:5 raaju abshaalOmunugoorchi du@hkhiMchuchu aeDchuchunnaaDanu saMgati yOvaabu vini nagariyaMdunna raajunoddaku vachchi nee praaNamunu nee kumaarula praaNamulanu nee kumaartela praaNamulanu nee bhaaryala praaNamulanu nee upapatnula praaNamulanu ee dinamuna rakshiMchina nee saevakulanaMdarini naeDu sigguparachi

2సమూ 19:6 నీ స్నేహితులయెడల ప్రేమ చూపక నీ శత్రువులయెడల ప్రేమ చూపుచు, ఈ దినమున అధిపతులును సేవకులును నీకు ఇష్టజనులు కారని నీవు కనుపరచితివి. మేమందరము చనిపోయి అబ్షాలోము బ్రదికియుండినయెడల అది నీకు ఇష్టమగునన్న మాట యీ దినమున నేను తెలిసికొనుచున్నాను. ఇప్పుడు లేచి బయటికివచ్చి నీ సేవకులను ధైర్యపరచుము.

2samoo 19:6 nee snaehitulayeDala praema choopaka nee SatruvulayeDala praema choopuchu, ee dinamuna adhipatulunu saevakulunu neeku ishTajanulu kaarani neevu kanuparachitivi. maemaMdaramu chanipOyi abshaalOmu bradikiyuMDinayeDala adi neeku ishTamagunanna maaTa yee dinamuna naenu telisikonuchunnaanu. ippuDu laechi bayaTikivachchi nee saevakulanu dhairyaparachumu.

2సమూ 19:7 నీవు బయటికి రాకయుండినయెడల ఈ రాత్రి యొకడును నీయొద్ద నిలువడని యెహోవా నామమునుబట్టి ప్రమాణము చేసి చెప్పుచున్నాను; నీ బాల్యమునుండి నేటివరకు నీకు ప్రాప్తించిన అపాయములన్నిటికంటె అది నీకు కష్టతరముగా ఉండునని రాజుతో మనవిచేయగా రాజు లేచి వచ్చి గుమ్మములో కూర్చుండెను.

2samoo 19:7 neevu bayaTiki raakayuMDinayeDala ee raatri yokaDunu neeyodda niluvaDani yehOvaa naamamunubaTTi pramaaNamu chaesi cheppuchunnaanu; nee baalyamunuMDi naeTivaraku neeku praaptiMchina apaayamulanniTikaMTe adi neeku kashTataramugaa uMDunani raajutO manavichaeyagaa raaju laechi vachchi gummamulO koorchuMDenu.

2సమూ 19:8 రాజు గుమ్మములో కూర్చున్నాడను మాట జనులందరు విని రాజును దర్శింప వచ్చిరిగాని ఇశ్రాయేలువారు తమ తమ యిండ్లకు పారిపోయిరి.

2samoo 19:8 raaju gummamulO koorchunnaaDanu maaTa janulaMdaru vini raajunu darSiMpa vachchirigaani iSraayaeluvaaru tama tama yiMDlaku paaripOyiri.

2సమూ 19:9 అంతట ఇశ్రాయేలువారి గోత్రములకు చేరికైన జనులందరు ఇట్లనుకొనిరి మన శత్రువుల చేతిలోనుండియు, ఫిలిష్తీయుల చేతిలోనుండియు మనలను విడిపించిన రాజు అబ్షాలోమునకు భయపడి దేశములోనుండి పారిపోయెను.

2samoo 19:9 aMtaTa iSraayaeluvaari gOtramulaku chaerikaina janulaMdaru iTlanukoniri mana Satruvula chaetilOnuMDiyu, philishteeyula chaetilOnuMDiyu manalanu viDipiMchina raaju abshaalOmunaku bhayapaDi daeSamulOnuMDi paaripOyenu.

2సమూ 19:10 మనమీద మనము రాజుగా పట్టాభిషేకము చేసిన అబ్షాలోము యుద్ధమందు మరణమాయెను. కాబట్టి మనము రాజును మరల తోడుకొని వచ్చుటనుగూర్చి ఏల మాట్లాడకపోతివిు?

2samoo 19:10 manameeda manamu raajugaa paTTaabhishaekamu chaesina abshaalOmu yuddamaMdu maraNamaayenu. kaabaTTi manamu raajunu marala tODukoni vachchuTanugoorchi aela maaTlaaDakapOtiviu?

2సమూ 19:11 రాజైన దావీదు ఇది విని యాజకులగు సాదోకునకును అబ్యాతారునకును వర్తమానము పంపి ఇశ్రాయేలువారందరు మాటలాడుకొను సంగతి నగరిలోనున్న రాజునకు వినబడెను గనుక రాజును నగరికి మరల తోడుకొని రాకుండ మీరెందుకు ఆలస్యము చేయుచున్నారు?

2samoo 19:11 raajaina daaveedu idi vini yaajakulagu saadOkunakunu abyaataarunakunu vartamaanamu paMpi iSraayaeluvaaraMdaru maaTalaaDukonu saMgati nagarilOnunna raajunaku vinabaDenu ganuka raajunu nagariki marala tODukoni raakuMDa meereMduku aalasyamu chaeyuchunnaaru?

2సమూ 19:12 మీరు నాకు ఎముక నంటినట్టియు మాంసము నంటినట్టియు సహోదరులైయుండగా రాజును తోడుకొని రాకుండ మీరెందుకు ఆలస్యము చేయుచున్నారని యూదావారి పెద్దలతో చెప్పుమని ఆజ్ఞ ఇచ్చెను.

2samoo 19:12 meeru naaku emuka naMTinaTTiyu maaMsamu naMTinaTTiyu sahOdarulaiyuMDagaa raajunu tODukoni raakuMDa meereMduku aalasyamu chaeyuchunnaarani yoodaavaari peddalatO cheppumani aaj~na ichchenu.

2సమూ 19:13 మరియు అమాశాయొద్దకు దూతలను పంపినీవు నాకు ఎముక నంటిన బంధువుడవు మాంసము నంటిన బంధువుడవు కావా? యోవాబునకు బదులు నిన్ను సైన్యాధిపతిగా నేను ఖాయ పరచనియెడల దేవుడు గొప్ప అపాయము నాకు కలుగ జేయును గాకని చెప్పుడనెను.

2samoo 19:13 mariyu amaaSaayoddaku dootalanu paMpineevu naaku emuka naMTina baMdhuvuDavu maaMsamu naMTina baMdhuvuDavu kaavaa? yOvaabunaku badulu ninnu sainyaadhipatigaa naenu khaaya parachaniyeDala daevuDu goppa apaayamu naaku kaluga jaeyunu gaakani cheppuDanenu.

2సమూ 19:14 అతడు పోయి యెవరును తప్పకుండ యూదావారినందరిని రాజునకు ఇష్టపూర్వకముగా లోబడునట్లు చేయగా నీవును నీ సేవకులందరును మరల రావలెనన్న వర్తమానము వారు రాజునొద్దకు పంపిరి. రాజు తిరిగి యొర్దాను నదియొద్దకు రాగా

2samoo 19:14 ataDu pOyi yevarunu tappakuMDa yoodaavaarinaMdarini raajunaku ishTapoorvakamugaa lObaDunaTlu chaeyagaa neevunu nee

saevakulaMdarunu marala raavalenanna vartamaanamu vaaru raajunoddaku paMpiri. raaju tirigi yordaanu nadiyoddaku raagaa

2సమూ 19:15 యూదావారు రాజును ఎదుర్కొనుటకును రాజును నది యివతలకు తోడుకొని వచ్చుటకును గిల్గాలునకు వచ్చిరి.

2samoo 19:15 yoodaavaaru raajunu edurkonuTakunu raajunu nadi yivatalaku tODukoni vachchuTakunu gilgaalunaku vachchiri.

2సమూ 19:16 అంతలో బహూరీమునందున్న బెన్యామీనీయుడగు గెరా కుమారుడైన షిమీ త్వరపడి రాజైన దావీదును ఎదుర్కొనుటకై యూదావారితో కూడ వచ్చెను.

2samoo 19:16 aMtalO bahooreemunaMdunna benyaameeneeyuDagu geraa kumaaruDaina shimee tvarapaDi raajaina daaveedunu edurkonuTakai yoodaavaaritO kooDa vachchenu.

2సమూ 19:17 అతనియొద్ద వెయ్యిమంది బెన్యామీనీయులు ఉండిరి. మరియు సౌలు కుటుంబమునకు సేవకుడగు సీబాయును అతని పదునయిదుగురు కుమారులును అతని యిరువదిమంది దాసులును వచ్చి

2samoo 19:17 ataniyodda veyyimaMdi benyaameeneeyulu uMDiri. mariyu saulu kuTuMbamunaku saevakuDagu seebaayunu atani padunayiduguru kumaarulunu atani yiruvadimaMdi daasulunu vachchi

2సమూ 19:18 రాజు ఎదుట నది దాటిరి; రాజు ఇంటివారిని అవతలకు దాటించుటకును రాజు దృష్టికి అనుకూలమైన దానిని చేయుటకును రేవు పడవను ఇవతలకు తెచ్చియుండిరి. అంతట గెరా కుమారుడగు షిమీ వచ్చి రాజు యొర్దానునది దాటి పోగానే అతనికి సాష్టాంగపడి

2samoo 19:18 raaju eduTa nadi daaTiri; raaju iMTivaarini avatalaku daaTiMchuTakunu raaju dRshTiki anukoolamaina daanini chaeyuTakunu raevu paDavanu ivatalaku techchiyuMDiri. aMtaTa geraa kumaaruDagu shimee vachchi raaju yordaanunadi daaTi pOgaanae ataniki saashTaaMgapaDi

2సమూ 19:19 నా యేలినవాడా, నేను చేసిన ద్రోహము నామీద మోపకుము; నా యేలినవాడవును రాజవునగు నీవు యెరూషలేమును విడిచిన వేళ నీ దాసుడనగు నేను మూర్ఖించి చేసిన దోషమును జ్ఞాపకమందుంచకుము, మనస్సునందుంచు కొనకుము.

2samoo 19:19 naa yaelinavaaDaa, naenu chaesina drOhamu naameeda mOpakumu; naa yaelinavaaDavunu raajavunagu neevu yerooshalaemunu viDichina vaeLa nee daasuDanagu naenu moorkhiMchi chaesina

dOshamunu j~naapakamaMduMchakumu, manassunaMduMchu konakumu.

2సమూ 19:20 నేను పాపము చేసితినని నాకు తెలిసినది గనుక యోసేపు వారందరితో కూడ నా యేలినవాడవును రాజవునగు నిన్ను ఎదుర్కొనుటకై నేను ముందుగా వచ్చియున్నాననెను.

2samoo 19:20 naenu paapamu chaesitinani naaku telisinadi ganuka yOsaepu vaaraMdaritO kooDa naa yaelinavaaDavunu raajavunagu ninnu edurkonuTakai naenu muMdugaa vachchiyunnaananenu.

2సమూ 19:21 అంతట సెరూయా కుమారుడగు అబీషై యెహోవా అభిషేకించినవానిని శపించిన యీ షిమీ మరణమునకు పాత్రుడు కాడా అని యనగా

2samoo 19:21 aMtaTa serooyaa kumaaruDagu abeeshai yehOvaa abhishaekiMchinavaanini SapiMchina yee shimee maraNamunaku paatruDu kaaDaa ani yanagaa

2సమూ 19:22 దావీదుసెరూయా కుమారులారా, మీకును నాకును ఏమి పొందు? ఇట్టి సమయమున మీరు నాకు విరోధులగుదురా? ఇశ్రాయేలువారిలో ఎవరైనను ఈ దినమున మరణశిక్ష నొందుదురా? యిప్పుడు నేను ఇశ్రాయేలువారిమీద రాజు నైతినను సంగతి నాకు తెలిసేయున్నదని చెప్పి ప్రమాణముచేసి

2samoo 19:22 daaveeduserooyaa kumaarulaaraa, meekunu naakunu aemi poMdu? iTTi samayamuna meeru naaku virOdhulaguduraa? iSraayaeluvaarilO evarainanu ee dinamuna maraNaSiksha noMduduraa? yippuDu naenu iSraayaeluvaarimeeda raaju naitinanu saMgati naaku telisaeyunnadani cheppi pramaaNamuchaesi

2సమూ 19:23 నీకు మరణశిక్ష విధింపనని షిమీతో సెలవిచ్చెను.

2samoo 19:23 neeku maraNaSiksha vidhiMpanani shimeetO selavichchenu.

2సమూ 19:24 మరియు సౌలు కుమారుడగు మెఫీబోషెతు రాజును నెదుర్కొనుటకు వచ్చెను. రాజు పారిపోయిన దినము మొదలుకొని అతడు సుఖముగా తిరిగివచ్చిన నాటివరకు అతడు కాళ్లు కడుగుకొనకయు, గడ్డము కత్తిరించుకొనకయు బట్టలు ఉదుకుకొనకయు నుండెను.

2samoo 19:24 mariyu saulu kumaaruDagu mepheebOshetu raajunu nedurkonuTaku vachchenu. raaju paaripOyina dinamu modalukoni ataDu sukhamugaa tirigivachchina naaTivaraku ataDu kaaLlu kaDugukonakayu, gaDDamu kattiriMchukonakayu baTTalu udukukonakayu nuMDenu.

2సమూ 19:25 రాజును ఎదుర్కొనుటకై అతడు యెరూషలేమునకు రాగా రాజు మెఫీబోషెతూ, నీవు నాతో కూడ రాకపోతివేమని అతని నడిగెను

2samoo 19:25 raajunu edurkonuTakai ataDu yerooshalaemunaku raagaa raaju mepheebOshetoo, neevu naatO kooDa raakapOtivaemani atani naDigenu

2సమూ 19:26 అందుకతడు నా యేలినవాడా రాజా, నీ దాసుడనైన నేను కుంటివాడను గనుక గాడిదమీద గంత కట్టించి యెక్కి రాజుతో కూడ వెళ్లిపోదునని నేననుకొనగా నా పనివాడు నన్ను మోసము చేసెను.

2samoo 19:26 aMdukataDu naa yaelinavaaDaa raajaa, nee daasuDanaina naenu kuMTivaaDanu ganuka gaaDidameeda gaMta kaTTiMchi yekki raajutO kooDa veLlipOdunani naenanukonagaa naa panivaaDu nannu mOsamu chaesenu.

2సమూ 19:27 సీబా నీ దాసుడనైన నన్నుగూర్చి నా యేలినవాడవును రాజవునగు నీతో అబద్ధమాడెను. అయితే నా యేలినవాడవును రాజవునగు నీవు దేవదూత వంటివాడవు, నీ దృష్టికి ఏది యనుకూలమో దాని చేయుము.

2samoo 19:27 seebaa nee daasuDanaina nannugoorchi naa yaelinavaaDavunu raajavunagu neetO abaddhamaaDenu. ayitae naa yaelinavaaDavunu raajavunagu neevu daevadoota vaMTivaaDavu, nee dRshTiki aedi yanukoolamO daani chaeyumu.

2సమూ 19:28 నా తండ్రి యింటివారందరు నా యేలినవాడవును రాజవునగు నీ దృష్టికి మృతులవంటివారై యుండగా, నీవు నీ బల్లయొద్ద భోజనము చేయువారిలో నీ దాసుడనైన నన్ను చేర్చితివి. కాబట్టి ఇకను రాజవైన నీకు మొఱ్ఱపెట్టుటకు నాకేమి న్యాయమని అనగా

2samoo 19:28 naa taMDri yiMTivaaraMdaru naa yaelinavaaDavunu raajavunagu nee dRshTiki mRtulavaMTivaarai yuMDagaa, neevu nee ballayodda bhOjanamu chaeyuvaarilO nee daasuDanaina nannu chaerchitivi. kaabaTTi ikanu raajavaina neeku mo~r~rapeTTuTaku naakaemi nyaayamani anagaa

2సమూ 19:29 రాజు నీ సంగతులను నీవిక ఎందులకు ఎత్తెదవు? నీవును సీబాయును భూమిని పంచుకొనుడని నేనాజ్ఞ ఇచ్చితిని గదా అనెను.

2samoo 19:29 raaju nee saMgatulanu neevika eMdulaku ettedavu? neevunu seebaayunu bhoomini paMchukonuDani naenaaj~na ichchitini gadaa anenu.

2సమూ 19:30 అందుకు మెఫీబోషెతు నా యేలినవాడవగు నీవు నీ నగరికి తిరిగి క్షేమముగా వచ్చియున్నావు గనుక అతడు అంతయు తీసికొన వచ్చుననెను.

2samoo 19:30 aMduku mepheebOshetu naa yaelinavaaDavagu neevu nee nagariki tirigi kshaemamugaa vachchiyunnaavu ganuka ataDu aMtayu teesikona vachchunanenu.

2సమూ 19:31 మరియు గిలాదీయుడగు బర్జిల్లయి రోగెలీమునుండి యొర్దాను అద్దరికి వచ్చి రాజుతోకూడ నది దాటెను.

2samoo 19:31 mariyu gilaadeeyuDagu barjillayi rOgeleemunuMDi yordaanu addariki vachchi raajutOkooDa nadi daaTenu.

2సమూ 19:32 బర్జిల్లయి యెనుబది సంవత్సరముల వయస్సుకలిగి బహు ముసలివాడై యుండెను. అతడు అధిక ఐశ్వర్యవంతుడు గనుక రాజు మహనయీములో నుండగా అతనికి భోజన పదార్థములను పంపించుచు వచ్చెను.

2samoo 19:32 barjillayi yenubadi saMvatsaramula vayassukaligi bahu musalivaaDai yuMDenu. ataDu adhika aiSvaryavaMtuDu ganuka raaju mahanayeemulO nuMDagaa ataniki bhOjana padaarthamulanu paMpiMchuchu vachchenu.

2సమూ 19:33 యెరూషలేములో నాయొద్ద నిన్ను నిలిపి పోషించెదను, నీవు నాతోకూడ నది దాటవలెనని రాజు బర్జిల్లయితో సెలవియ్యగా

2samoo 19:33 yerooshalaemulO naayodda ninnu nilipi pOshiMchedanu, neevu naatOkooDa nadi daaTavalenani raaju barjillayitO selaviyyagaa

2సమూ 19:34 బర్జిల్లయి రాజవగు నీతోకూడ యెరూషలేమునకు వచ్చుటకు ఇక నేనెన్ని దినములు బ్రతుకబోవుదును?

2samoo 19:34 barjillayi raajavagu neetOkooDa yerooshalaemunaku vachchuTaku ika naenenni dinamulu bratukabOvudunu?

2సమూ 19:35 నేటికి నాకు ఎనుబది యేండ్లాయెను. సుఖదుఃఖములకున్న భేదమును నేను గుర్తింపగలనా? అన్నపానముల రుచి నీ దాసుడనైన నేను తెలిసికొనగలనా? గాయకుల యొక్కయు

గాయకురాండ్ర యొక్కయు స్వరము నాకు వినబడునా? కావున నీ దాసుడనగు నేను నా యేలిన వాడవును రాజవునగు నీకు ఎందుకు భారముగా నుండవలెను?

2samoo 19:35 naeTiki naaku enubadi yaeMDlaayenu. sukhadu@hkhamulakunna bhaedamunu naenu gurtiMpagalanaa? annapaanamula ruchi nee daasuDanaina naenu telisikonagalanaa? gaayakula yokkayu gaayakuraaMDra yokkayu svaramu naaku vinabaDunaa? kaavuna nee daasuDanagu naenu naa yaelina vaaDavunu raajavunagu neeku eMduku bhaaramugaa nuMDavalenu?

2సమూ 19:36 నీ దాసుడనైన నేను నీతోకూడ నది దాటి అవతలకు కొంచెము దూరము వచ్చెదను గాని రాజవగు నీవు నాకంత ప్రత్యుపకారము చేయనేల?

2samoo 19:36 nee daasuDanaina naenu neetOkooDa nadi daaTi avatalaku koMchemu dooramu vachchedanu gaani raajavagu neevu naakaMta pratyupakaaramu chaeyanaela?

2సమూ 19:37 నేను నా ఊరి యందుండి మరణమై నా తలిదండ్రుల సమాధియందు పాతిపెట్టబడుటకై అచ్చటికి తిరిగిపోవునట్లు నాకు సెలవిమ్ము, చిత్తగించుము, నీ దాసుడగు కింహాము నా యేలినవాడవును రాజవునగు నీతోకూడ వచ్చుటకు సెలవిమ్ము; నీ దృష్టికి ఏది యనుకూలమో దానిని అతనికి చేయుమని మనవిచేయగా

2samoo 19:37 naenu naa oori yaMduMDi maraNamai naa talidaMDrula samaadhiyaMdu paatipeTTabaDuTakai achchaTiki tirigipOvunaTlu naaku selavimmu, chittagiMchumu, nee daasuDagu kiMhaamu naa yaelinavaaDavunu raajavunagu neetOkooDa vachchuTaku selavimmu; nee dRshTiki aedi yanukoolamO daanini ataniki chaeyumani manavichaeyagaa

2సమూ 19:38 రాజు కింహాము నాతోకూడ రావచ్చును, నీ దృష్టికి అనుకూలమైన దానిని నేను అతనికి చేసెదను, మరియు నావలన నీవు కోరునదంతయు నేను చేసెదనని సెలవిచ్చెను.

2samoo 19:38 raaju kiMhaamu naatOkooDa raavachchunu, nee dRshTiki anukoolamaina daanini naenu ataniki chaesedanu, mariyu naavalana neevu kOrunadaMtayu naenu chaesedanani selavichchenu.

2సమూ 19:39 జనులందరును రాజును నది యవతలకు రాగా రాజు బర్జిల్లయిని ముద్దుపెట్టుకొని దీవించెను; తరువాత బర్జిల్లయి తన స్థలమునకు వెళ్లిపోయెను.

2samoo 19:39 janulaMdarunu raajunu nadi yavatalaku raagaa raaju barjillayini muddupeTTukoni deeviMchenu; taruvaata barjillayi tana sthalamunaku veLlipOyenu.

2సమూ 19:40 యూదా వారందరును ఇశ్రాయేలువారిలో సగము మందియు రాజును తోడుకొనిరాగా రాజు కింహామును వెంటబెట్టుకొని గిల్గాలునకు వచ్చెను.

2samoo 19:40 yoodaa vaaraMdarunu iSraayaeluvaarilO sagamu maMdiyu raajunu tODukoniraagaa raaju kiMhaamunu veMTabeTTukoni gilgaalunaku vachchenu.

2సమూ 19:41 ఇట్లుండగా ఇశ్రాయేలు వారందరును రాజునొద్దకు వచ్చి మా సహోదరులగు యూదావారు ఎందుకు నిన్ను దొంగిలించుకొని నీ యింటివారిని నీవారిని యొర్దాను ఇవతలకు తోడుకొని వచ్చిరని యడుగగా

2samoo 19:41 iTluMDagaa iSraayaelu vaaraMdarunu raajunoddaku vachchi maa sahOdarulagu yoodaavaaru eMduku ninnu doMgiliMchukoni nee yiMTivaarini neevaarini yordaanu ivatalaku tODukoni vachchirani yaDugagaa

2సమూ 19:42 యూదా వారందరు రాజు మీకు సమీపబంధువుడై యున్నాడు గదా, మీకు కోపమెందుకు? ఆలాగుండినను మాలో ఎవరమైనను రాజు సొమ్ము ఏమైనను తింటిమా? మాకు యినాము ఏమైన ఇచ్చెనా? అని ఇశ్రాయేలువారితో అనిరి.

2samoo 19:42 yoodaa vaaraMdaru raaju meeku sameepabaMdhuvuDai yunnaaDu gadaa, meeku kOpameMduku? aalaaguMDinanu maalO evaramainanu raaju sommu aemainanu tiMTimaa? maaku yinaamu aemaina ichchenaa? ani iSraayaeluvaaritO aniri.

2సమూ 19:43 అందుకు ఇశ్రాయేలు వారు రాజులో మాకు పది భాగములున్నవి; మీకంటె మేము దావీదునందు అధిక స్వాతంత్ర్యము గలవారము; రాజును తోడుకొని వచ్చుటను గురించి మీతో ముందుగా మాటలాడినవారము మేమే గదా మీరు మమ్మును నిర్లక్ష్యము చేసితిరేమి? అని యూదావారితో పలికిరి. యూదావారి మాటలు ఇశ్రాయేలు వారి మాటలకంటె కఠినముగా ఉండెను.

2samoo 19:43 aMduku iSraayaelu vaaru raajulO maaku padi bhaagamulunnavi; meekaMTe maemu daaveedunaMdu adhika svaataMtryamu galavaaramu; raajunu tODukoni vachchuTanu guriMchi meetO muMdugaa maaTalaaDinavaaramu maemae gadaa meeru mammunu nirlakshyamu chaesitiraemi? ani yoodaavaaritO palikiri. yoodaavaari maaTalu iSraayaelu vaari maaTalakaMTe kaThinamugaa uMDenu.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 20

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 20:1 బెన్యామీనీయుడగు బిక్రి కుమారుడైన షెబయను పనికిమాలినవాడొకడు అచ్చటనుండెను. వాడు దావీదునందు మనకు భాగము లేదు, యెష్షయి కుమారునియందు మనకు స్వాస్థ్యము ఎంతమాత్రమును లేదు; ఇశ్రాయేలు వారలారా, మీరందరు మీ మీ గుడారములకు పొండని బాకా ఊది ప్రకటన చేయగా

2samoo 20:1 benyaameeneeyuDagu bikri kumaaruDaina shebayanu panikimaalinavaaDokaDu achchaTanuMDenu. vaaDu daaveedunaMdu manaku bhaagamu laedu, yeshshayi kumaaruniyaMdu manaku svaasthyamu eMtamaatramunu laedu; iSraayaelu vaaralaaraa, meeraMdaru mee mee guDaaramulaku poMDani baakaa oodi prakaTana chaeyagaa

2సమూ 20:2 ఇశ్రాయేలు వారందరు దావీదును విడిచి బిక్రి కుమారుడైన షెబను వెంబడించిరి. అయితే యొర్దాను నదినుండి యెరూషలేమువరకు యూదావారు రాజును హత్తుకొనిరి.

2samoo 20:2 iSraayaelu vaaraMdaru daaveedunu viDichi bikri kumaaruDaina shebanu veMbaDiMchiri. ayitae yordaanu nadinuMDi yerooshalaemuvaraku yoodaavaaru raajunu hattukoniri.

2సమూ 20:3 దావీదు యెరూషలేములోని తన నగరికి వచ్చి, తన యింటికి తాను కాపుగా నుంచిన తన ఉపపత్నులైన పదిమంది స్త్రీలను తీసికొని వారిని కావలిలో ఉంచి వారిని పోషించుచుండెను గాని వారియొద్దకు పోకుండెను; వారు కావలియందుంచబడిన వారై బ్రతికినంతకాలము విధవరాండ్రవలె ఉండిరి.

2samoo 20:3 daaveedu yerooshalaemulOni tana nagariki vachchi, tana yiMTiki taanu kaapugaa nuMchina tana upapatnulaina padimaMdi streelanu teesikoni vaarini kaavalilO uMchi vaarini pOshiMchuchuMDenu gaani vaariyoddaku pOkuMDenu; vaaru kaavaliyaMduMchabaDina vaarai bratikinaMtakaalamu vidhavaraaMDravale uMDiri.

2సమూ 20:4 తరువాత రాజు అమాశాను పిలువనంపి మూడు దినములలోగా నీవు నా దగ్గరకు యూదావారినందరిని సమకూర్చి యిక్కడ హాజరుకమ్మని ఆజ్ఞాపించగా

2samoo 20:4 taruvaata raaju amaaSaanu piluvanaMpi mooDu dinamulalOgaa neevu naa daggaraku yoodaavaarinaMdarini samakoorchi yikkaDa haajarukammani aaj~naapiMchagaa

2సమూ 20:5 అమాశా యూదావారిని సమకూర్చుటకై వెళ్లిపోయెను. అతడు ఆలస్యము చేసినందున అతనికి నిర్ణయించిన కాలము మీరిపోయినప్పుడు

2samoo 20:5 amaaSaa yoodaavaarini samakoorchuTakai veLlipOyenu. ataDu aalasyamu chaesinaMduna ataniki nirNayiMchina kaalamu meeripOyinappuDu

2సమూ 20:6 దావీదు అబీషైని పిలువనంపి బిక్రి కుమారుడైన షెబ అబ్షాలోముకంటె మనకు ఎక్కువ కీడు చేయును; వాడు ప్రాకారములుగల పట్టణములలో చొచ్చి మనకు దొరకక పోవునేమో గనుక నీవు నీ యేలినవాని సేవకులను వెంటబెట్టుకొని పోయి వాని తరిమి పట్టుకొనుమని ఆజ్ఞాపించెను.

2samoo 20:6 daaveedu abeeshaini piluvanaMpi bikri kumaaruDaina sheba abshaalOmukaMTe manaku ekkuva keeDu chaeyunu; vaaDu praakaaramulugala paTTaNamulalO chochchi manaku dorakaka pOvunaemO ganuka neevu nee yaelinavaani saevakulanu veMTabeTTukoni pOyi vaani tarimi paTTukonumani aaj~naapiMchenu.

2సమూ 20:7 కాబట్టి యోవాబు వారును కెరేతీయులును పెలేతీయులును బలాఢ్యులందరును అతనితో కూడ యెరూషలేములోనుండి బయలుదేరి బిక్రి కుమారుడగు షెబను తరుమబోయిరి.

2samoo 20:7 kaabaTTi yOvaabu vaarunu keraeteeyulunu pelaeteeyulunu balaaDhyulaMdarunu atanitO kooDa yerooshalaemulOnuMDi bayaludaeri bikri kumaaruDagu shebanu tarumabOyiri.

2సమూ 20:8 వారు గిబియోనులో ఉన్న పెద్ద బండదగ్గరకు రాగా అమాశా వారిని కలియవచ్చెను; యోవాబు తాను తొడుగుకొనిన చొక్కాయకు పైన బిగించియున్న నడికట్టుకు వరగల కత్తి కట్టుకొనియుండగా ఆ వర వదులై కత్తి నేలపడెను.

2samoo 20:8 vaaru gibiyOnulO unna pedda baMDadaggaraku raagaa amaaSaa vaarini kaliyavachchenu; yOvaabu taanu toDugukonina chokkaayaku paina bigiMchiyunna naDikaTTuku varagala katti kaTTukoniyuMDagaa aa vara vadulai katti naelapaDenu.

2సమూ 20:9 అప్పుడు యోవాబు అమాశాతో నా సహోదరా, నీవు క్షేమముగా ఉన్నావా అనుచు, అమాశాను ముద్దుపెట్టుకొనునట్లుగా కుడిచేత అతని గడ్డము పట్టుకొని

2samoo 20:9 appuDu yOvaabu amaaSaatO naa sahOdaraa, neevu kshaemamugaa unnaavaa anuchu, amaaSaanu muddupeTTukonunaTlugaa kuDichaeta atani gaDDamu paTTukoni

2సమూ 20:10 అమాశా యోవాబు చేతిలోనున్న కత్తిని చూడకను తన్ను కాపాడుకొనకను ఉండగా యోవాబు అతని కడుపులో దాని గుచ్చెను; గుచ్చినతోడనే అతని పేగులు నేలకు జారి ఆ దెబ్బతోనే అతడు చనిపోయెను. యోవాబును అతని సహోదరుడగు అబీషైయును బిక్రి కుమారుడగు షెబను తరుముటకు సాగిపోగా

2samoo 20:10 amaaSaa yOvaabu chaetilOnunna kattini chooDakanu tannu kaapaaDukonakanu uMDagaa yOvaabu atani kaDupulO daani guchchenu; guchchinatODanae atani paegulu naelaku jaari aa debbatOnae ataDu chanipOyenu. yOvaabunu atani sahOdaruDagu abeeshaiyunu bikri kumaaruDagu shebanu tarumuTaku saagipOgaa

2సమూ 20:11 యోవాబు బంటులలో ఒకడు అతనిదగ్గర నిలిచి యోవాబును ఇష్టులైన దావీదు పక్షమున నున్నవారందరు యోవాబును వెంబడించుడని ప్రకటన చేసెను.

2samoo 20:11 yOvaabu baMTulalO okaDu atanidaggara nilichi yOvaabunu ishTulaina daaveedu pakshamuna nunnavaaraMdaru yOvaabunu veMbaDiMchuDani prakaTana chaesenu.

2సమూ 20:12 అమాశా రక్తములో పొర్లుచు మార్గమున పడియుండగా అచ్చోటికి వచ్చిన జనులందరు నిలిచియుండుట ఆ మనుష్యుడు చూచి అమాశాను మార్గమునుండి చేనిలోనికి లాగి, మార్గస్థులందరు నిలిచి తేరిచూడకుండ శవముమీద బట్ట కప్పెను.

2samoo 20:12 amaaSaa raktamulO porluchu maargamuna paDiyuMDagaa achchOTiki vachchina janulaMdaru nilichiyuMDuTa aa manushyuDu choochi amaaSaanu maargamunuMDi chaenilOniki laagi, maargasthulaMdaru nilichi taerichooDakuMDa Savamumeeda baTTa kappenu.

2సమూ 20:13 శవము మార్గమునుండి తీయబడిన తరువాత జనులందరు బిక్రి కుమారుడగు షెబను తరుముటకై యోవాబు వెంబడి వెళ్లిరి.

2samoo 20:13 Savamu maargamunuMDi teeyabaDina taruvaata janulaMdaru bikri kumaaruDagu shebanu tarumuTakai yOvaabu veMbaDi veLliri.

2సమూ 20:14 అతడు ఇశ్రాయేలు గోత్రపు వారందరియొద్దకును ఆబేలువారి యొద్దకును బేత్మయకావారి యొద్దకును బెరీయులందరి యొద్దకును రాగా వారు కూడుకొని అతని వెంబడించిరి.

2samoo 20:14 ataDu iSraayaelu gOtrapu vaaraMdariyoddakunu aabaeluvaari yoddakunu baetmayakaavaari yoddakunu bereeyulaMdari yoddakunu raagaa vaaru kooDukoni atani veMbaDiMchiri.

2సమూ 20:15 ఈ ప్రకారము వారు వచ్చి ఆబేలు బేత్మయకాయందు బిక్రిని ముట్టడివేసి పట్టణపు ప్రాకారము ఎదుట బురుజు కట్టగా యోవాబు వారందరు ప్రాకారమును పడవేయుటకు దానిని కొట్టిరి.

2samoo 20:15 ee prakaaramu vaaru vachchi aabaelu baetmayakaayaMdu bikrini muTTaDivaesi paTTaNapu praakaaramu eduTa buruju kaTTagaa yOvaabu vaaraMdaru praakaaramunu paDavaeyuTaku daanini koTTiri.

2సమూ 20:16 అప్పుడు యుక్తిగల యొక స్త్రీ ప్రాకారము ఎక్కి ఓహో ఆలకించుడి, ఆలకించుడి, నేను అతనితో మాటలాడునట్లు యోవాబును ఇక్కడికి రమ్మని చెప్పుడని కేకవేయగా యోవాబు ఆమె దగ్గరకు వచ్చెను.

2samoo 20:16 appuDu yuktigala yoka stree praakaaramu ekki OhO aalakiMchuDi, aalakiMchuDi, naenu atanitO maaTalaaDunaTlu yOvaabunu ikkaDiki rammani cheppuDani kaekavaeyagaa yOvaabu aame daggaraku vachchenu.

2సమూ 20:17 అంతట ఆమె యోవాబువు నీవేనా అని అతని నడుగగా అతడు నేనే అనెను. అందుకామె నీ దాసురాలనగు నేను నీతో మాటలాడుదునా అని అడుగగా అతడు మాటలాడవచ్చుననెను.

2samoo 20:17 aMtaTa aame yOvaabuvu neevaenaa ani atani naDugagaa ataDu naenae anenu. aMdukaame nee daasuraalanagu naenu neetO maaTalaaDudunaa ani aDugagaa ataDu maaTalaaDavachchunanenu.

2సమూ 20:18 అంతట ఆమె పూర్వకాలమున జనులు ఆబేలునందు సంగతి విచారింపవలెనని చెప్పుట కద్దు; ఆలాగున చేసి కార్యములు ముగించుచు వచ్చిరి.

2samoo 20:18 aMtaTa aame poorvakaalamuna janulu aabaelunaMdu saMgati vichaariMpavalenani cheppuTa kaddu; aalaaguna chaesi kaaryamulu mugiMchuchu vachchiri.

2సమూ 20:19 నేను ఇశ్రాయేలునందు నిమ్మళస్థులలోను యథార్థవంతులలోను చేరికయైనదానను; ఇశ్రాయేలీయుల పట్టణములలో ప్రధానమగు ఒక పట్టణమును లయము చేయవలెనని నీవు ఉద్దేశించుచున్నావు; యెహోవా స్వాస్థ్యమును నీవెందుకు నిర్మూలము చేయుదువని చెప్పగా

2samoo 20:19 naenu iSraayaelunaMdu nimmaLasthulalOnu yadhaarthavaMtulalOnu chaerikayainadaananu; iSraayaeleeyula

paTTaNamulalO pradhaanamagu oka paTTaNamunu layamu chaeyavalenani neevu uddaeSiMchuchunnaavu; yehOvaa svaasthyamunu neeveMduku nirmoolamu chaeyuduvani cheppagaa

2సమూ 20:20 యోవాబు నిర్మూలము చేయను, లయపరచను, ఆలాగున చేయనే చేయను, సంగతి అది కానే కాదు.

2samoo 20:20 yOvaabu nirmoolamu chaeyanu, layaparachanu, aalaaguna chaeyanae chaeyanu, saMgati adi kaanae kaadu.

2సమూ 20:21 బిక్రి కుమారుడగు షెబ అను ఎఫ్రాయిము మన్యపువాడు ఒకడు రాజైన దావీదుమీద ద్రోహము చేసియున్నాడు; మీరు వానిని మాత్రము అప్పగించుడి; తోడనే నేను ఈ పట్టణము విడిచిపోవుదునని చెప్పగా ఆమె యోవాబుతో చిత్తము, వాని తల ప్రాకారము పైనుండి పడవేయబడునని చెప్పి పోయి

2samoo 20:21 bikri kumaaruDagu sheba anu ephraayimu manyapuvaaDu okaDu raajaina daaveedumeeda drOhamu chaesiyunnaaDu; meeru vaanini maatramu appagiMchuDi; tODanae naenu ee paTTaNamu viDichipOvudunani cheppagaa aame yOvaabutO chittamu, vaani tala praakaaramu painuMDi paDavaeyabaDunani cheppi pOyi

2సమూ 20:22 తాను యోవాబుతో పలికిన యుక్తిగల మాటలను జనులందరికి తెలియ జేయగా, వారు బిక్రి కుమారుడగు షెబయొక్క తలను ఛేదించి యోవాబు దగ్గర దాని పడవేసిరి. కాగా అతడు బాకా ఊదించిన తరువాత జనులందరును ఆ పట్టణమును విడిచి యెవరి గుడారములకు వారు పోయిరి; యోవాబు యెరూషలేమునకు రాజునొద్దకు తిరిగివచ్చెను.

2samoo 20:22 taanu yOvaabutO palikina yuktigala maaTalanu janulaMdariki teliya jaeyagaa, vaaru bikri kumaaruDagu shebayokka talanu ChaediMchi yOvaabu daggara daani paDavaesiri. kaagaa ataDu baakaa oodiMchina taruvaata janulaMdarunu aa paTTaNamunu viDichi yevari guDaaramulaku vaaru pOyiri; yOvaabu yerooshalaemunaku raajunoddaku tirigivachchenu.

2సమూ 20:23 యోవాబు ఇశ్రాయేలు దండువారందరికి అధిపతియై యుండెను. అయితే కెరేతీయులకును పెలేతీయులకును యెహోయాదా కుమారుడగు బెనాయా అధిపతియై యుండెను.

2samoo 20:23 yOvaabu iSraayaelu daMDuvaaraMdariki adhipatiyai yuMDenu. ayitae keraeteeyulakunu pelaeteeyulakunu yehOyaadaa kumaaruDagu benaayaa adhipatiyai yuMDenu.

2సమూ 20:24 అదోరాము వెట్టిపనులు చేయువారిమీద అధికారియై యుండెను; అహీలూదు కుమారుడగు యెహోషాపాతు రాజ్యపు దస్తావేజులమీద ఉండెను; షెవా లేఖికుడు; సాదోకును అబ్యాతారును యాజకులు; యాయీరీయుడగు ఈరా దావీదునకు సభాముఖ్యుడు1.

2samoo 20:24 adOraamu veTTipanulu chaeyuvaarimeeda adhikaariyai yuMDenu; aheeloodu kumaaruDagu yehOshaapaatu raajyapu dastaavaejulameeda uMDenu; shevaa laekhikuDu; saadOkunu abyaataarunu yaajakulu; yaayeereeyuDagu eeraa daaveedunaku sabhaamukhyuDu1.

2సమూ 20:25 అహీలూదు కుమారుడగు యెహోషాపాతు రాజ్యపు దస్తావేజులమీద ఉండెను; షెవా లేఖికుడు

2samoo 20:25 aheeloodu kumaaruDagu yehOshaapaatu raajyapu dastaavaejulameeda uMDenu; shevaa laekhikuDu

2సమూ 20:26 సాదోకును అబ్యాతారును యాజకులు; యాయీరీయుడగు ఈరా దావీదునకు సభాముఖ్యుడు

2samoo 20:26 saadOkunu abyaataarunu yaajakulu; yaayeereeyuDagu eeraa daaveedunaku sabhaamukhyuDu

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 21

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 21:1 దావీదు కాలమున మూడు సంవత్సరములు విడువకుండ కరవు కలుగగా దావీదు యెహోవాతో మనవిచేసెను. అందుకు యెహోవా ఈలాగున సెలవిచ్చెను సౌలు గిబియోనీయులను హతముచేసెను గనుక అతనినిబట్టియు, నరహంతకులగు అతని యింటివారినిబట్టియు శిక్షగా ఈ కరవు కలిగెను.

2samoo 21:1 daaveedu kaalamuna mooDu saMvatsaramulu viDuvakuMDa karavu kalugagaa daaveedu yehOvaatO manavichaesenu. aMduku yehOvaa eelaaguna selavichchenu saulu gibiyOneeyulanu hatamuchaesenu ganuka ataninibaTTiyu, narahaMtakulagu atani yiMTivaarinibaTTiyu Sikshagaa ee karavu kaligenu.

2సమూ 21:2 గిబియోనీయులు ఇశ్రాయేలీయుల సంబంధికులు కారు, వారు అమోరీయులలో శేషించినవారు. ఇశ్రాయేలీయులు మిమ్మును చంపమని ప్రమాణపూర్వకముగా వారితో చెప్పియుండిరి గాని సౌలు ఇశ్రాయేలు యూదాల వారియందు ఆసక్తిగలవాడై వారిని హతము చేయ చూచుచుండెను.

2samoo 21:2 gibiyOneeyulu iSraayaeleeyula saMbaMdhikulu kaaru, vaaru amOreeyulalO SaeshiMchinavaaru. iSraayaeleeyulu mimmunu chaMpamani pramaaNapoorvakamugaa vaaritO cheppiyuMDiri gaani saulu iSraayaelu yoodaala vaariyaMdu aasaktigalavaaDai vaarini hatamu chaeya choochuchuMDenu.

2సమూ 21:3 రాజగు దావీదు గిబియోనీయులను పిలువనంపి నేను మీకేమి చేయగోరుదురు? యెహోవా స్వాస్థ్యమును మీరు దీవించునట్లు దోష నివృత్తికై దేనిచేత నేను ప్రాయశ్చిత్తము చేయుదునని వారిని అడుగగా

2samoo 21:3 raajagu daaveedu gibiyOneeyulanu piluvanaMpi naenu meekaemi chaeyagOruduru? yehOvaa svaasthyamunu meeru deeviMchunaTlu dOsha nivRttikai daenichaeta naenu praayaSchittamu chaeyudunani vaarini aDugagaa

2సమూ 21:4 గిబియోనీయులు సౌలు అతని యింటివారును చేసిన దాని నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగుటకై వెండి బంగారులే గాని ఇశ్రాయేలీయులలో ఎవరినైనను చంపుటయే గాని మేము కోరుట లేదనిరి. అంతట దావీదు మీరేమి కోరుదురో దానిని నేను మీకు చేయుదుననగా

2samoo 21:4 gibiyOneeyulu saulu atani yiMTivaarunu chaesina daani nimittamu praayaSchittamu kaluguTakai veMDi baMgaarulae gaani iSraayaeleeyulalO evarinainanu chaMpuTayae gaani maemu kOruTa

laedaniri. aMtaTa daaveedu meeraemi kOrudurO daanini naenu meeku chaeyudunanagaa

2సమూ 21:5 వారు మాకు శత్రువులై మమ్మును నాశనము చేయుచు ఇశ్రాయేలీయుల సరిహద్దులలో ఉండకుండ మేము లయమగునట్లు మాకు హానిచేయ నుద్దేశించినవాని కుమారులలో ఏడుగురిని మాకప్పగించుము.

2samoo 21:5 vaaru maaku Satruvulai mammunu naaSanamu chaeyuchu iSraayaeleeyula sarihaddulalO uMDakuMDa maemu layamagunaTlu maaku haanichaeya nuddaeSiMchinavaani kumaarulalO aeDugurini maakappagiMchumu.

2సమూ 21:6 యెహోవా ఏర్పరచుకొనిన సౌలు గిబియా పట్టణములో యెహోవా సన్నిధిని మేము వారిని ఉరితీసెదమని రాజుతో మనవి చేయగా రాజు నేను వారిని అప్పగించెదననెను.

2samoo 21:6 yehOvaa aerparachukonina saulu gibiyaa paTTaNamulO yehOvaa sannidhini maemu vaarini uriteesedamani raajutO manavi chaeyagaa raaju naenu vaarini appagiMchedananenu.

2సమూ 21:7 తానును సౌలు కుమారుడగు యోనాతానును యెహోవా నామమునుబట్టి ప్రమాణము చేసియున్న హేతువుచేత రాజు సౌలు కుమారుడగు యోనాతానునకు పుట్టిన మెఫీబోషెతును అప్పగింపక

2samoo 21:7 taanunu saulu kumaaruDagu yOnaataanunu yehOvaa naamamunubaTTi pramaaNamu chaesiyunna haetuvuchaeta raaju saulu kumaaruDagu yOnaataanunaku puTTina mepheebOshetunu appagiMpaka

2సమూ 21:8 అయ్యా కుమార్తెయగు రిస్పా సౌలునకు కనిన యిద్దరు కుమారులగు అర్మోనిని మెఫీబోషెతును, సౌలు కుమార్తెయగు మెరాబు1 మెహూలతీయుడగు బర్జిల్లయి కుమారుడైన అద్రీయేలునకు కనిన అయిదుగురు కుమారులను పట్టుకొని గిబియోనీయుల కప్పగించెను.

2samoo 21:8 ayyaa kumaarteyagu rispaa saulunaku kanina yiddaru kumaarulagu armOnini mepheebOshetunu, saulu kumaarteyagu meraabu1 mehoolateeyuDagu barjillayi kumaaruDaina adreeyaelunaku kanina ayiduguru kumaarulanu paTTukoni gibiyOneeyula kappagiMchenu.

2సమూ 21:9 వారు ఈ యేడు గురిని తీసికొనిపోయి కొండమీద యెహోవా సన్నిధిని ఉరితీసిరి. ఆ యేడుగురు ఏకరీతినే చంపబడిరి; కోతకాలమున యవలకోత యారంభమందు వారు మరణమైరి.

2samoo 21:9 vaaru ee yaeDu gurini teesikonipOyi koMDameeda yehOvaa sannidhini uriteesiri. aa yaeDuguru aekareetinae chaMpabaDiri; kOtakaalamuna yavalakOta yaaraMbhamaMdu vaaru maraNamairi.

2సమూ 21:10 అయ్యా కుమార్తెయగు రిస్పా గోనెపట్ట తీసికొని కొండపైన పరచుకొని కోత కాలారంభము మొదలుకొని ఆకాశమునుండి వర్షము ఆ కళేబరములమీద కురియువరకు అచ్చటనే యుండి, పగలు ఆకాశపక్షులు వాటిమీద వాలకుండను రాత్రి అడవిమృగములు దగ్గరకు రాకుండను వాటిని కాచుచుండగా

2samoo 21:10 ayyaa kumaarteyagu rispaa gOnepaTTa teesikoni koMDapaina parachukoni kOta kaalaaraMbhamu modalukoni aakaaSamunuMDi varshamu aa kaLaebaramulameeda kuriyuvaraku achchaTanae yuMDi, pagalu aakaaSapakshulu vaaTimeeda vaalakuMDanu raatri aDavimRgamulu daggaraku raakuMDanu vaaTini kaachuchuMDagaa

2సమూ 21:11 అయ్యా కుమార్తెయగు రిస్పా అను సౌలు ఉపపత్ని చేసినది దావీదునకు వినబడెను.

2samoo 21:11 ayyaa kumaarteyagu rispaa anu saulu upapatni chaesinadi daaveedunaku vinabaDenu.

2సమూ 21:12 కాబట్టి దావీదు పోయి సౌలు ఎముకలను అతని కుమారుడైన యోనాతాను ఎముకలను యాబేష్గిలాదు వారియొద్దనుండి తెప్పించెను. ఫిలిష్తీయులు గిల్బోవలో సౌలును హతము చేసినప్పుడు వారు సౌలును యోనాతానును బేత్షాను పట్టణపు వీధిలో వ్రేలాడగట్టగా యాబేష్గిలాదు వారు వారి యెముకలను అచ్చటనుండి దొంగిలి తెచ్చియుండిరి.

2samoo 21:12 kaabaTTi daaveedu pOyi saulu emukalanu atani kumaaruDaina yOnaataanu emukalanu yaabaeshgilaadu vaariyoddanuMDi teppiMchenu. philishteeyulu gilbOvalO saulunu hatamu chaesinappuDu vaaru saulunu yOnaataanunu baetshaanu paTTaNapu veedhilO vraelaaDagaTTagaa yaabaeshgilaadu vaaru vaari yemukalanu achchaTanuMDi doMgili techchiyuMDiri.

2సమూ 21:13 కావున దావీదు వారియొద్దనుండి సౌలు ఎముకలను అతని కుమారుడైన యోనాతాను ఎముకలను తెప్పించెను, రాజాజ్ఞనుబట్టి ఉరితీయబడినవారి యెముకలను జనులు సమకూర్చిరి.

2samoo 21:13 kaavuna daaveedu vaariyoddanuMDi saulu emukalanu atani kumaaruDaina yOnaataanu emukalanu teppiMchenu, raajaaj~nanubaTTi uriteeyabaDinavaari yemukalanu janulu samakoorchiri.

2సమూ 21:14 సౌలు ఎముకలను అతని కుమారుడైన యోనాతాను ఎముకలను బెన్యామీనీయుల దేశమునకు చేరిన సేలాలోనున్న సౌలు తండ్రియగు కీషు సమాధియందు పాతిపెట్టిరి. రాజు ఈలాగు చేసిన తరువాత దేశముకొరకు చేయబడిన విజ్ఞాపనమును దేవుడంగీకరించెను.

2samoo 21:14 saulu emukalanu atani kumaaruDaina yOnaataanu emukalanu benyaameeneeyula daeSamunaku chaerina saelaalOnunna saulu taMDriyagu keeshu samaadhiyaMdu paatipeTTiri. raaju eelaagu chaesina taruvaata daeSamukoraku chaeyabaDina vij~naapanamunu daevuDaMgeekariMchenu.

2సమూ 21:15 ఫిలిష్తీయులకును ఇశ్రాయేలీయులకును యుద్ధము మరల జరుగగా దావీదు తన సేవకులతోకూడ దిగిపోయి ఫిలిష్తీయులతో యుద్ధము చేయునప్పుడు అతడు సొమ్మసిల్లెను.

2samoo 21:15 philishteeyulakunu iSraayaeleeyulakunu yuddhamu marala jarugagaa daaveedu tana saevakulatOkooDa digipOyi philishteeyulatO yuddhamu chaeyunappuDu ataDu sommasillenu.

2సమూ 21:16 అప్పుడు రెఫాయీయుల సంతతివాడగు ఇష్బిబేనోబ అను ఒకడు ఉండెను. అతడు ధరించియున్న ఖడ్గము క్రొత్తది, వాని యీటె మూడువందల తులముల యెత్తు యిత్తడిగలది నేను దావీదును చంపెదనని అతడు చెప్పియుండెను.

2samoo 21:16 appuDu rephaayeeyula saMtativaaDagu ishbibaenOba anu okaDu uMDenu. ataDu dhariMchiyunna khaDgamu krottadi, vaani yeeTe mooDuvaMdala tulamula yettu yittaDigaladi naenu daaveedunu chaMpedanani ataDu cheppiyuMDenu.

2సమూ 21:17 సెరూయా కుమారుడైన అబీషై రాజును ఆదుకొని ఆ ఫిలిష్తీయుని కొట్టి చంపెను. దావీదు జనులు దీనిచూచి, ఇశ్రాయేలీయులకు దీపమగు నీవు ఆరిపోకుండునట్లు నీవు ఇకమీదట మాతోకూడ యుద్ధమునకు రావద్దని అతనిచేత ప్రమాణము చేయించిరి.

2samoo 21:17 serooyaa kumaaruDaina abeeshai raajunu aadukoni aa philishteeyuni koTTi chaMpenu. daaveedu janulu deenichoochi, iSraayaeleeyulaku deepamagu neevu aaripOkuMDunaTlu neevu ikameedaTa maatOkooDa yuddhamunaku raavaddani atanichaeta pramaaNamu chaeyiMchiri.

2సమూ 21:18 అటుతరువాత ఫిలిష్తీయులతో గోబుదగ్గర మరల యుద్ధము జరుగగా హూషాతీయుడైన సిబ్బెకై రెఫాయీయుల సంతతివాడగు సఫును చంపెను.

2samoo 21:18 aTutaruvaata philishteeyulatO gObudaggara marala yuddhamu jarugagaa hooshaateeyuDaina sibbekai rephaayeeyula saMtativaaDagu saphunu chaMpenu.

2సమూ 21:19 తరువాత గోబుదగ్గర ఫిలిష్తీయులతో ఇంకొకసారి యుద్ధము జరుగగా అక్కడ బేత్లెహేమీయుడైన యహరేయోరెగీము కుమారుడగు ఎల్హానాను గిత్తీయుడైన గొల్యాతు సహోదరుని చంపెను; వాని యీటె కఱ్ఱనేతగాని దోనె అంత గొప్పది.

2samoo 21:19 taruvaata gObudaggara philishteeyulatO iMkokasaari yuddhamu jarugagaa akkaDa baetlehaemeeyuDaina yaharaeyOregeemu kumaaruDagu elhaanaanu gitteeyuDaina golyaatu sahOdaruni chaMpenu; vaani yeeTe ka~r~ranaetagaani dOne aMta goppadi.

2సమూ 21:20 ఇంకొక యుద్ధము గాతు దగ్గర జరిగెను. అక్కడ మంచి యెత్తరి యొకడుండెను, ఒక్కొకచేతికి ఆరేసి వ్రేళ్లును, ఇరువది నాలుగు వ్రేళ్లు అతనికుండెను. అతడు రెఫాయీయుల సంతతివాడు.

2samoo 21:20 iMkoka yuddhamu gaatu daggara jarigenu. akkaDa maMchi yettari yokaDuMDenu, okkokachaetiki aaraesi vraeLlunu, iruvadi naalugu vraeLlu atanikuMDenu. ataDu rephaayeeyula saMtativaaDu.

2సమూ 21:21 అతడు ఇశ్రాయేలీయులను తిరస్కరించుచుండగా దావీదు సహోదరుడైన షిమ్యాకు పుట్టిన యోనాతాను అతనిని చంపెను.

2samoo 21:21 ataDu iSraayaeleeyulanu tiraskariMchuchuMDagaa daaveedu sahOdaruDaina shimyaaku puTTina yOnaataanu atanini chaMpenu.

2సమూ 21:22 ఈ నలుగురును గాతులోనున్న రెఫాయీయుల సంతతివారై దావీదువలనను అతని సేవకులవలనను హతులైరి.

2samoo 21:22 ee nalugurunu gaatulOnunna rephaayeeyula saMtativaarai daaveeduvalananu atani saevakulavalananu hatulairi.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 22

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 22:1 యెహోవా తన్ను సౌలు చేతిలోనుండియు, తన శత్రువులందరి చేతిలోనుండియు తప్పించిన దినమున దావీదు ఈ గీత వాక్యములను చెప్పి యెహోవాను స్తోత్రించెను. అతడిట్లనెను.

2samoo 22:1 yehOvaa tannu saulu chaetilOnuMDiyu, tana SatruvulaMdari chaetilOnuMDiyu tappiMchina dinamuna daaveedu ee geeta vaakyamulanu cheppi yehOvaanu stOtriMchenu. ataDiTlanenu.

2సమూ 22:2 యెహోవా నా శైలము, నా కోట, నా రక్షకుడు.

2samoo 22:2 yehOvaa naa Sailamu, naa kOTa, naa rakshakuDu.

2సమూ 22:3 నా దుర్గము, నేను ఆయనను ఆశ్రయించుదును. నా కేడెము నా రక్షణశృంగము నా ఉన్నతదుర్గము నా ఆశ్రయస్థానము. ఆయనే నాకు రక్షకుడు బలాత్కారులనుండి నన్ను రక్షించువాడవు నీవే.

2samoo 22:3 naa durgamu, naenu aayananu aaSrayiMchudunu. naa kaeDemu naa rakshaNaSRMgamu naa unnatadurgamu naa aaSrayasthaanamu. aayanae naaku rakshakuDu balaatkaarulanuMDi nannu rakshiMchuvaaDavu neevae.

2సమూ 22:4 కీర్తనీయుడైన యెహోవాకు నేను మొఱ్ఱపెట్టితిని నా శత్రువుల చేతిలోనుండి ఆయన నన్ను రక్షించెను.

2samoo 22:4 keertaneeyuDaina yehOvaaku naenu mo~r~rapeTTitini naa Satruvula chaetilOnuMDi aayana nannu rakshiMchenu.

2సమూ 22:5 మృత్యువుయొక్క అలలు నన్ను చుట్టుకొనగను వరదపొర్లువలె భక్తిహీనులు నా మీదికి వచ్చి నన్ను బెదరించగను

2samoo 22:5 mRtyuvuyokka alalu nannu chuTTukonaganu varadaporluvale bhaktiheenulu naa meediki vachchi nannu bedariMchaganu

2సమూ 22:6 పాతాళ పాశములు నన్ను అరికట్టగను మరణపు ఉరులు నన్ను ఆవరించగను

2samoo 22:6 paataaLa paaSamulu nannu arikaTTaganu maraNapu urulu nannu aavariMchaganu

2సమూ 22:7 నా శ్రమలో నేను యెహోవాకు మొఱ్ఱపెట్టితిని నా దేవుని ప్రార్థన చేసితిని ఆయన తన ఆలయములో ఆలకించి నా ప్రార్థన అంగీకరించెను నా మొఱ్ఱ ఆయన చెవులలో చొచ్చెను.

2samoo 22:7 naa SramalO naenu yehOvaaku mo~r~rapeTTitini naa daevuni praarthana chaesitini aayana tana aalayamulO aalakiMchi naa praarthana aMgeekariMchenu naa mo~r~ra aayana chevulalO chochchenu.

2సమూ 22:8 అప్పుడు భూమి కంపించి అదిరెను పరమండలపు పునాదులు వణకెను ఆయన కోపింపగా అవి కంపించెను.

2samoo 22:8 appuDu bhoomi kaMpiMchi adirenu paramaMDalapu punaadulu vaNakenu aayana kOpiMpagaa avi kaMpiMchenu.

2సమూ 22:9 ఆయన నాసికారంధ్రములలోనుండి పొగ పుట్టెను ఆయన నోటనుండి అగ్నివచ్చి దహించెను నిప్పు కణములను రాజబెట్టెను.

2samoo 22:9 aayana naasikaaraMdhramulalOnuMDi poga puTTenu aayana nOTanuMDi agnivachchi dahiMchenu nippu kaNamulanu raajabeTTenu.

2సమూ 22:10 మేఘములను వంచి ఆయన వచ్చెను ఆయన పాదముల క్రింద గాఢాంధకారము కమ్మియుండెను.

2samoo 22:10 maeghamulanu vaMchi aayana vachchenu aayana paadamula kriMda gaaDhaaMdhakaaramu kammiyuMDenu.

2సమూ 22:11 కెరూబుమీద ఎక్కి ఆయన యెగిరి వచ్చెను.గాలి రెక్కలమీద ప్రత్యక్షమాయెను.

2samoo 22:11 keroobumeeda ekki aayana yegiri vachchenu.gaali rekkalameeda pratyakshamaayenu.

2సమూ 22:12 గుడారమువలె అంధకారము తనచుట్టు వ్యాపింపజేసెను. నీటిమబ్బుల సముదాయములను, ఆకాశపు దట్టపు మేఘములను వ్యాపింపజేసెను.

2samoo 22:12 guDaaramuvale aMdhakaaramu tanachuTTu vyaapiMpajaesenu. neeTimabbula samudaayamulanu, aakaaSapu daTTapu maeghamulanu vyaapiMpajaesenu.

2సమూ 22:13 ఆయన సన్నిధికాంతిలోనుండి నిప్పుకణములు పుట్టెను.

2samoo 22:13 aayana sannidhikaaMtilOnuMDi nippukaNamulu puTTenu.

2సమూ 22:14 యెహోవా ఆకాశమందు గర్జించెను సర్వోన్నతుడు ఉరుముధ్వని పుట్టించెను.

2samoo 22:14 yehOvaa aakaaSamaMdu garjiMchenu sarvOnnatuDu urumudhvani puTTiMchenu.

2సమూ 22:15 తన బాణములను ప్రయోగించి శత్రువులను చెదరగొట్టెను మెరుపులను ప్రయోగించి వారిని తరిమివేసెను యెహోవా గద్దింపునకు తన నాసికారంధ్రముల శ్వాసము వడిగా విడువగా ఆయన గద్దింపునకు ప్రవాహముల అడుగుభాగములు కనబడెను

2samoo 22:15 tana baaNamulanu prayOgiMchi Satruvulanu chedaragoTTenu merupulanu prayOgiMchi vaarini tarimivaesenu yehOvaa gaddiMpunaku tana naasikaaraMdhramula Svaasamu vaDigaa viDuvagaa aayana gaddiMpunaku pravaahamula aDugubhaagamulu kanabaDenu

2సమూ 22:16 భూమి పునాదులు బయలుపడెను.

2samoo 22:16 bhoomi punaadulu bayalupaDenu.

2సమూ 22:17 ఉన్నతస్థలములనుండి చెయ్యి చాపి ఆయన నన్ను పట్టుకొనెను నన్ను పట్టుకొని మహా జలరాసులలోనుండి తీసెను.

2samoo 22:17 unnatasthalamulanuMDi cheyyi chaapi aayana nannu paTTukonenu nannu paTTukoni mahaa jalaraasulalOnuMDi teesenu.

2సమూ 22:18 బలవంతులగు పగవారు, నన్ను ద్వేషించువారు, నాకంటె బలిష్ఠులైయుండగా వారి వశమునుండి ఆయన నన్ను రక్షించెను.

2samoo 22:18 balavaMtulagu pagavaaru, nannu dvaeshiMchuvaaru, naakaMTe balishThulaiyuMDagaa vaari vaSamunuMDi aayana nannu rakshiMchenu.

2సమూ 22:19 ఆపత్కాలమందు వారు నామీదికి రాగా యెహోవా నన్ను ఆదుకొనెను. విశాలమైన స్థలమునకు నన్ను తోడుకొని వచ్చెను.

2samoo 22:19 aapatkaalamaMdu vaaru naameediki raagaa yehOvaa nannu aadukonenu. viSaalamaina sthalamunaku nannu tODukoni vachchenu.

2సమూ 22:20 నేను ఆయనకు ఇష్టుడను గనుక ఆయన నన్ను తప్పించెను.

2samoo 22:20 naenu aayanaku ishTuDanu ganuka aayana nannu tappiMchenu.

2సమూ 22:21 నా నీతినిబట్టి ఆయన నాకు ప్రతిఫలమిచ్చెను నా నిర్దోషత్వమునుబట్టియే నాకు ప్రతిఫలమిచ్చెను.

2samoo 22:21 naa neetinibaTTi aayana naaku pratiphalamichchenu naa nirdOshatvamunubaTTiyae naaku pratiphalamichchenu.

2సమూ 22:22 యెహోవా మార్గములను నేను అనుసరించుచున్నాను. భక్తిహీనుడనై నా దేవుని విడచినవాడను కాను.

2samoo 22:22 yehOvaa maargamulanu naenu anusariMchuchunnaanu. bhaktiheenuDanai naa daevuni viDachinavaaDanu kaanu.

2సమూ 22:23 ఆయన న్యాయవిధులనన్నిటిని నేను లక్ష్యపెట్టుచున్నాను ఆయన కట్టడలను త్రోసివేసిన వాడనుకాను.

2samoo 22:23 aayana nyaayavidhulananniTini naenu lakshyapeTTuchunnaanu aayana kaTTaDalanu trOsivaesina vaaDanukaanu.

2సమూ 22:24 దోషక్రియలు నేను చేయనొల్లకుంటిని ఆయన దృష్టికి యథార్థుడనైతిని.

2samoo 22:24 dOshakriyalu naenu chaeyanollakuMTini aayana dRshTiki yathaarthuDanaitini.

2సమూ 22:25 కావున నేను నిర్దోషినైయుండుట యెహోవా చూచెను తన దృష్టికి కనబడిన నాచేతుల నిర్దోషత్వమునుబట్టి నాకు ప్రతిఫలమిచ్చెను.

2samoo 22:25 kaavuna naenu nirdOshinaiyuMDuTa yehOvaa choochenu tana dRshTiki kanabaDina naachaetula nirdOshatvamunubaTTi naaku pratiphalamichchenu.

2సమూ 22:26 దయగలవారి యెడల నీవు దయ చూపించుదువు యథార్థవంతుల యెడల నీవు యథార్థవంతుడవుగానుందువు.

2samoo 22:26 dayagalavaari yeDala neevu daya choopiMchuduvu yathaarthavaMtula yeDala neevu yathaarthavaMtuDavugaanuMduvu.

2సమూ 22:27 సద్భావముగలవారి యెడల నీవు సద్భావము చూపుదువు మూర్ఖులయెడల నీవు వికటముగా నుందువు.

2samoo 22:27 sadbhaavamugalavaari yeDala neevu sadbhaavamu choopuduvu moorkhulayeDala neevu vikaTamugaa nuMduvu.

2సమూ 22:28 శ్రమపడువారిని నీవు రక్షించెదవు గర్విష్ఠులకు విరోధివై వారిని అణచివేసెదవు

2samoo 22:28 SramapaDuvaarini neevu rakshiMchedavu garvishThulaku virOdhivai vaarini aNachivaesedavu

2సమూ 22:29 యెహోవా, నీవు నాకు దీపమైయున్నావు యెహోవా చీకటిని నాకు వెలుగుగా చేయును.

2samoo 22:29 yehOvaa, neevu naaku deepamaiyunnaavu yehOvaa cheekaTini naaku velugugaa chaeyunu.

2సమూ 22:30 నీ సహాయముచేత నేను సైన్యములను జయింతును నా దేవుని సహాయమువలన నేను ప్రాకారములను దాటుదును.

2samoo 22:30 nee sahaayamuchaeta naenu sainyamulanu jayiMtunu naa daevuni sahaayamuvalana naenu praakaaramulanu daaTudunu.

2సమూ 22:31 దేవుడు యథార్థవంతుడు యెహోవా వాక్కు నిర్మలము ఆయన శరణుజొచ్చువారికందరికి ఆయన కేడెము.

2samoo 22:31 daevuDu yathaarthavaMtuDu yehOvaa vaakku nirmalamu aayana SaraNujochchuvaarikaMdariki aayana kaeDemu.

2సమూ 22:32 యెహోవా తప్ప దేవుడేడి? మన దేవుడు తప్ప ఆశ్రయదుర్గమేది?

2samoo 22:32 yehOvaa tappa daevuDaeDi? mana daevuDu tappa aaSrayadurgamaedi?

2సమూ 22:33 దేవుడు నాకు బలమైన కోటగా ఉన్నాడు ఆయన తన మార్గమునందు యథార్థవంతులను నడిపించును.

2samoo 22:33 daevuDu naaku balamaina kOTagaa unnaaDu aayana tana maargamunaMdu yathaarthavaMtulanu naDipiMchunu.

2సమూ 22:34 ఆయన నా కాళ్లు జింకకాళ్లవలె చేయును ఎత్తయిన స్థలములమీద నన్ను నిలుపును.

2samoo 22:34 aayana naa kaaLlu jiMkakaaLlavale chaeyunu ettayina sthalamulameeda nannu nilupunu.

2సమూ 22:35 నా చేతులకు యుద్ధముచేయ నేర్పువాడు ఆయనే నా బాహువులు ఇత్తడి విల్లును ఎక్కుబెట్టును.

2samoo 22:35 naa chaetulaku yuddhamuchaeya naerpuvaaDu aayanae naa baahuvulu ittaDi villunu ekkubeTTunu.

2సమూ 22:36 నీవు నీ రక్షణ కేడెమును నాకు అందించుదువు నీ సాత్వికము నన్ను గొప్పచేయును.

2samoo 22:36 neevu nee rakshaNa kaeDemunu naaku aMdiMchuduvu nee saatvikamu nannu goppachaeyunu.

2సమూ 22:37 నా పాదములకు చోటు విశాలపరచుదువు నా చీలమండలు బెణకలేదు.

2samoo 22:37 naa paadamulaku chOTu viSaalaparachuduvu naa cheelamaMDalu beNakalaedu.

2సమూ 22:38 నా శత్రువులను తరిమి నాశనము చేయుదును వారిని నశింపజేయువరకు నేను తిరుగను.

2samoo 22:38 naa Satruvulanu tarimi naaSanamu chaeyudunu vaarini naSiMpajaeyuvaraku naenu tiruganu.

2సమూ 22:39 నేను వారిని మింగివేయుదును వారిని తుత్తునియలుగా కొట్టుదును వారు నా పాదముల క్రింద పడి లేవలేకయుందురు.

2samoo 22:39 naenu vaarini miMgivaeyudunu vaarini tuttiniyalugaa koTTudunu vaaru naa paadamula kriMda paDi laevalaekayuMduru.

2సమూ 22:40 యుద్ధమునకు బలము నీవు నన్ను ధరింపజేయుదువు నామీదికి లేచినవారిని నీవు అణచివేయుదువు.

2samoo 22:40 yuddhamunaku balamu neevu nannu dhariMpajaeyuduvu naameediki laechinavaarini neevu aNachivaeyuduvu.

2సమూ 22:41 నా శత్రువులను వెనుకకు మళ్లచేయుదువు నన్ను ద్వేషించువారిని నేను నిర్మూలము చేయుదును.

2samoo 22:41 naa Satruvulanu venukaku maLlachaeyuduvu nannu dvaeshiMchuvaarini naenu nirmoolamu chaeyudunu.

2సమూ 22:42 వారు ఎదురుచూతురు గాని రక్షించువాడు ఒకడును లేకపోవును వారు యెహోవా కొరకు కనిపెట్టుకొనినను ఆయన వారికి ప్రత్యుత్తరమియ్యకుండును.

2samoo 22:42 vaaru eduruchooturu gaani rakshiMchuvaaDu okaDunu laekapOvunu vaaru yehOvaa koraku kanipeTTukoninanu aayana vaariki pratyuttaramiyyakuMDunu.

2సమూ 22:43 నేల ధూళివలె వారిని నలుగగొట్టెదను పొడిగా వారిని కొట్టెదను వీధిలోని పెంటవలె నేను వారిని పారపోసి అణగద్రొక్కెదను.

2samoo 22:43 naela dhooLivale vaarini nalugagoTTedanu poDigaa vaarini koTTedanu veedhilOni peMTavale naenu vaarini paarapOsi aNagadrokkedanu.

2సమూ 22:44 నా ప్రజల కలహములలో పడకుండ నీవు నన్ను విడిపించితివి జనులకు అధికారిగా నన్ను నిలిపితివి నేను ఎరుగని జనులు నన్ను సేవించెదరు.

2samoo 22:44 naa prajala kalahamulalO paDakuMDa neevu nannu viDipiMchitivi janulaku adhikaarigaa nannu nilipitivi naenu erugani janulu nannu saeviMchedaru.

2సమూ 22:45 అన్యులు నాకు లోబడినట్టు వేషము వేయుదురు వారు నన్నుగూర్చి వినిన మాత్రముచేత నాకు విధేయులగుదురు

2samoo 22:45 anyulu naaku lObaDinaTTu vaeshamu vaeyuduru vaaru nannugoorchi vinina maatramuchaeta naaku vidhaeyulaguduru

2సమూ 22:46 అన్యులు దుర్బలులై వణకుచు తమ దుర్గములను విడచి వచ్చెదరు.

2samoo 22:46 anyulu durbalulai vaNakuchu tama durgamulanu viDachi vachchedaru.

2సమూ 22:47 యెహోవా జీవముగలవాడు నా ఆశ్రయదుర్గమైనవాడు స్తోత్రార్హుడు నాకు రక్షణాశ్రయదుర్గమైన దేవుడు మహోన్నతుడగును గాక

2samoo 22:47 yehOvaa jeevamugalavaaDu naa aaSrayadurgamainavaaDu stOtraarhuDu naaku rakshaNaaSrayadurgamaina daevuDu mahOnnatuDagunu gaaka

2సమూ 22:48 ఆయన నా నిమిత్తము ప్రతిదండనచేయు దేవుడు ఆయన నా నిమిత్తము పగతీర్చు దేవుడు జనములను నాకు లోపరచువాడు ఆయనే.

2samoo 22:48 aayana naa nimittamu pratidaMDanachaeyu daevuDu aayana naa nimittamu pagateerchu daevuDu janamulanu naaku lOparachuvaaDu aayanae.

2సమూ 22:49 ఆయనే నా శత్రువుల చేతిలోనుండి నన్ను విడిపించును నామీదికి లేచినవారికంటె ఎత్తుగా నీవు నన్ను హెచ్చించుదువు. బలాత్కారము చేయువారి చేతిలోనుండి నీవు నన్ను విడిపించుదువు.

2samoo 22:49 aayanae naa Satruvula chaetilOnuMDi nannu viDipiMchunu naameediki laechinavaarikaMTe ettugaa neevu nannu hechchiMchuduvu. balaatkaaramu chaeyuvaari chaetilOnuMDi neevu nannu viDipiMchuduvu.

2సమూ 22:50 అందువలన యెహోవా, అన్యజనులలో నేను నిన్ను ఘనపరచెదను. నీ నామకీర్తన గానము చేసెదను.

2samoo 22:50 aMduvalana yehOvaa, anyajanulalO naenu ninnu ghanaparachedanu. nee naamakeertana gaanamu chaesedanu.

2సమూ 22:51 నీవు నియమించిన రాజునకు గొప్ప రక్షణ కలుగజేయువాడవు అభిషేకించిన దావీదునకును అతని సంతానమునకును నిత్యము కనికరము చూపువాడవు.

2samoo 22:51 neevu niyamiMchina raajunaku goppa rakshaNa kalugajaeyuvaaDavu abhishaekiMchina daaveedunakunu atani saMtaanamunakunu nityamu kanikaramu choopuvaaDavu.

BIBLE Nestam
Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 23

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 23:1 దావీదు రచించిన చివరి మాటలు ఇవే; యెష్షయి కుమారుడగు దావీదు పలికిన దేవోక్తి యిదే; యాకోబు దేవునిచేత అభిషిక్తుడై మహాధిపత్యము నొందినవాడును ఇశ్రాయేలీయుల స్తోత్ర గీతములను మధురగానము చేసిన గాయకుడునగు దావీదు పలికిన దేవోక్తి యిదే.

2samoo 23:1 daaveedu rachiMchina chivari maaTalu ivae; yeshshayi kumaaruDagu daaveedu palikina daevOkti yidae; yaakObu daevunichaeta abhishiktuDai mahaadhipatyamu noMdinavaaDunu iSraayaeleeyula stOtra geetamulanu madhuragaanamu chaesina gaayakuDunagu daaveedu palikina daevOkti yidae.

2సమూ 23:2 యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు ఆయన వాక్కు నా నోట ఉన్నది.

2samoo 23:2 yehOvaa aatma naa dvaaraa palukuchunnaaDu aayana vaakku naa nOTa unnadi.

2సమూ 23:3 ఇశ్రాయేలీయుల దేవుడు సెలవిచ్చుచున్నాడు ఇశ్రాయేలీయులకు ఆశ్రయదుర్గమగువాడు నాద్వారా మాటలాడుచున్నాడు. మనుష్యులను ఏలు నొకడు పుట్టును అతడు నీతిమంతుడై దేవునియందు భయభక్తులు గలిగి యేలును.

2samoo 23:3 iSraayaeleeyula daevuDu selavichchuchunnaaDu iSraayaeleeyulaku aaSrayadurgamaguvaaDu naadvaaraa maaTalaaDuchunnaaDu. manushyulanu aelu nokaDu puTTunu ataDu neetimaMtuDai daevuniyaMdu bhayabhaktulu galigi yaelunu.

2సమూ 23:4 ఉదయకాలపు సూర్యోదయ కాంతివలెను మబ్బు లేకుండ ఉదయించిన సూర్యునివలెను వర్షము కురిసినపిమ్మట నిర్మలమైన కాంతిచేత భూమిలోనుండి పుట్టిన లేత గడ్డివలెను అతడు ఉండును.

2samoo 23:4 udayakaalapu sooryOdaya kaaMtivalenu mabbu laekuMDa udayiMchina sooryunivalenu varshamu kurisinapimmaTa nirmalamaina kaaMtichaeta bhoomilOnuMDi puTTina laeta gaDDivalenu ataDu uMDunu.

2సమూ 23:5 నా సంతతివారు దేవుని దృష్టికి అనుకూలులే గదా ఆయన నాతో నిత్యనిబంధన చేసియున్నాడు ఆయన నిబంధన సర్వసంపూర్ణమైన నిబంధనే అది స్థిరమాయెను, దేవునికి పూర్ణానుకూలము అది నాకనుగ్రహింపబడిన రక్షణార్థమైనది నిశ్చయముగా ఆయన దానిని నెరవేర్చును.

2samoo 23:5 naa saMtativaaru daevuni dRshTiki anukoolulae gadaa aayana naatO nityanibaMdhana chaesiyunnaaDu aayana nibaMdhana sarvasaMpoorNamaina nibaMdhanae adi sthiramaayenu, daevuniki poorNaanukoolamu adi naakanugrahiMpabaDina rakshaNaarthamainadi niSchayamugaa aayana daanini neravaerchunu.

2సమూ 23:6 ఒకడు ముండ్లను చేత పట్టుకొనుటకు భయపడినట్లు దుర్మార్గులు విసర్జింపబడుదురు.

2samoo 23:6 okaDu muMDlanu chaeta paTTukonuTaku bhayapaDinaTlu durmaargulu visarjiMpabaDuduru.

2సమూ 23:7 ముండ్లను పట్టుకొనువాడు ఇనుప పనిముట్టునైనను బల్లెపు కోలనైనను వినియోగించును గదా మనుష్యులు వాటిలో దేనిని విడువక అంతయు ఉన్నచోటనే కాల్చివేయుదురు.

2samoo 23:7 muMDlanu paTTukonuvaaDu inupa panimuTTunainanu ballepu kOlanainanu viniyOgiMchunu gadaa manushyulu vaaTilO daenini viDuvaka aMtayu unnachOTanae kaalchivaeyuduru.

2సమూ 23:8 దావీదు అనుచరులలో బలాఢ్యులెవరనగా యోషే బెష్షెబెతను ముఖ్యుడగు తక్మోనీయుడు; అతడు ఒక యుద్ధములో ఎనిమిది వందల మందిని హతము చేసెను.

2samoo 23:8 daaveedu anucharulalO balaaDhyulevaranagaa yOshae beshshebetanu mukhyuDagu takmOneeyuDu; ataDu oka yuddhamulO enimidi vaMdala maMdini hatamu chaesenu.

2సమూ 23:9 ఇతని తరువాతివాడు అహోహీయుడైన దోదో కుమారుడైన ఎలియాజరు, ఇతడు దావీదు ముగ్గురు బలాఢ్యులలో ఒకడు. యుద్ధమునకు కూడివచ్చిన ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులను తిరస్కరించి డీకొని వచ్చినప్పుడు ఇశ్రాయేలీయులు వెళ్లిపోగా ఇతడు లేచి

2samoo 23:9 itani taruvaativaaDu ahOheeyuDaina dOdO kumaaruDaina eliyaajaru, itaDu daaveedu mugguru balaaDhyulalO okaDu. yuddhamunaku kooDivachchina philishteeyulu iSraayaeleeyulanu tiraskariMchi Deekoni vachchinappuDu iSraayaeleeyulu veLlipOgaa itaDu laechi

2సమూ 23:10 చేయి తిమ్మిరిగొని కత్తి దానికి అంటుకొనిపోవువరకు ఫిలిష్తీయులను హతము చేయుచు వచ్చెను. ఆ దినమున యెహోవా ఇశ్రాయేలీయులకు గొప్ప రక్షణ కలుగజేసెను. దోపుడుసొమ్ము పట్టుకొనుటకు మాత్రము జనులు అతని వెనుక వచ్చిరి.

2samoo 23:10 chaeyi timmirigoni katti daaniki aMTukonipOvuvaraku philishteeyulanu hatamu chaeyuchu vachchenu. aa dinamuna yehOvaa

iSraayaeleeyulaku goppa rakshaNa kalugajaesenu. dOpuDusommu paTTukonuTaku maatramu janulu atani venuka vachchiri.

2సమూ 23:11 ఇతని తరువాతి వారెవరనగా హరారీయుడగు ఆగే కుమారుడైన షమ్మా; ఫిలిష్తీయులు అలచందల చేనిలో గుంపుకూడగా జనులు ఫిలిష్తీయులయెదుట నిలువలేక పారిపోయిరి.

2samoo 23:11 itani taruvaati vaarevaranagaa haraareeyuDagu aagae kumaaruDaina shammaa; philishteeyulu alachaMdala chaenilO guMpukooDagaa janulu philishteeyulayeduTa niluvalaeka paaripOyiri.

2సమూ 23:12 అప్పుడితడు ఆ చేని మధ్యను నిలిచి ఫిలిష్తీయులు దానిమీదికి రాకుండ వారిని వెళ్లగొట్టి వారిని హతము చేయుటవలన యెహోవా ఇశ్రాయేలీయులకు గొప్ప రక్షణ కలుగజేసెను.

2samoo 23:12 appuDitaDu aa chaeni madhyanu nilichi philishteeyulu daanimeediki raakuMDa vaarini veLlagoTTi vaarini hatamu chaeyuTavalana yehOvaa iSraayaeleeyulaku goppa rakshaNa kalugajaesenu.

2సమూ 23:13 మరియు ముప్పదిమంది అధిపతులలో శ్రేష్ఠులైన ముగ్గురు కోతకాలమున అదుల్లాము గుహలోనున్న దావీదు నొద్దకు వచ్చినప్పుడు ఫిలిష్తీయులు రెఫాయీము లోయలో దండు దిగియుండిరి,

2samoo 23:13 mariyu muppadimaMdi adhipatulalO SraeshThulaina mugguru kOtakaalamuna adullaamu guhalOnunna daaveedu noddaku vachchinappuDu philishteeyulu rephaayeemu lOyalO daMDu digiyuMDiri,

2సమూ 23:14 దావీదు దుర్గములో నుండెను, ఫిలిష్తీయుల దండు కావలివారు బేత్లెహేములో ఉండిరి.

2samoo 23:14 daaveedu durgamulO nuMDenu, philishteeyula daMDu kaavalivaaru baetlehaemulO uMDiri.

2సమూ 23:15 దావీదు బేత్లెహేము గవిని దగ్గరనున్న బావి నీళ్లు ఎవడైనను నాకు తెచ్చి యిచ్చినయెడల ఎంతో సంతోషించెదనని అధికారితో పలుకగా

2samoo 23:15 daaveedu baetlehaemu gavini daggaranunna baavi neeLlu evaDainanu naaku techchi yichchinayeDala eMtO saMtOshiMchedanani adhikaaritO palukagaa

2సమూ 23:16 ఆ ముగ్గురు బలాఢ్యులు ఫిలిష్తీయుల దండు కావలివారిని ఓడించి, దారి చేసికొని పోయి బేత్లెహేము గవిని దగ్గరనున్న బావినీళ్లు చేది దావీదునొద్దకు తీసికొనివచ్చిరి; అయితే అతడు ఆ నీళ్లు త్రాగుటకు మనస్సులేక యెహోవా సన్నిధిని పారబోసి యెహోవా, నేను ఇవి త్రాగను;

2samoo 23:16 aa mugguru balaaDhyulu philishteeyula daMDu kaavalivaarini ODiMchi, daari chaesikoni pOyi baetlehaemu gavini daggaranunna baavineeLlu chaedi daaveedunoddaku teesikonivachchiri; ayitae ataDu aa neeLlu traaguTaku manassulaeka yehOvaa sannidhini paarabOsi yehOvaa, naenu ivi traaganu;

2సమూ 23:17 ప్రాణమునకు తెగించి పోయి తెచ్చినవారి చేతి నీళ్లు త్రాగుదునా? అని చెప్పి త్రాగనొల్లకుండెను. ఆ ముగ్గురు బలాఢ్యులు ఈ కార్యములు చేసిరి.

2samoo 23:17 praaNamunaku tegiMchi pOyi techchinavaari chaeti neeLlu traagudunaa? ani cheppi traaganollakuMDenu. aa mugguru balaaDhyulu ee kaaryamulu chaesiri.

2సమూ 23:18 సెరూయా కుమారుడును యోవాబు సహోదరుడునైన అబీషై తన అనుచరులలో ముఖ్యుడు. ఇతడొక యుద్ధములో మూడువందలమందిని హతముచేసి వారిమీద తన యీటెను ఆడించెను. ఇతడు ఆ ముగ్గురిలో పేరు పొందినవాడు.

2samoo 23:18 serooyaa kumaaruDunu yOvaabu sahOdaruDunaina abeeshai tana anucharulalO mukhyuDu. itaDoka yuddhamulO mooDuvaMdalamaMdini hatamuchaesi vaarimeeda tana yeeTenu aaDiMchenu. itaDu aa muggurilO paeru poMdinavaaDu.

2సమూ 23:19 ఇతడు ఆ ముప్పదిమందిలో ఘనుడై వారికి అధిపతియాయెను గాని మొదటి ముగ్గురితో సమానుడు కాకపోయెను.

2samoo 23:19 itaDu aa muppadimaMdilO ghanuDai vaariki adhipatiyaayenu gaani modaTi mugguritO samaanuDu kaakapOyenu.

2సమూ 23:20 మరియు కబ్సెయేలు ఊరివాడై క్రియలచేత ఘనతనొందిన యొక పరాక్రమశాలికి పుట్టిన యెహోయాదా కుమారుడైన బెనాయా అనునొకడు ఉండెను. ఇతడు మోయాబీయుల సంబంధులగు ఆ యిద్దరు శూరులను హతముచేసెను; మరియు మంచుకాలమున బయలువెడలి బావిలో దాగియున్న యొక సింహమును చంపివేసెను.

2samoo 23:20 mariyu kabseyaelu oorivaaDai kriyalachaeta ghanatanoMdina yoka paraakramaSaaliki puTTina yehOyaadaa kumaaruDaina benaayaa anunokaDu uMDenu. itaDu mOyaabeeyula saMbaMdhulagu aa yiddaru Soorulanu hatamuchaesenu; mariyu maMchukaalamuna bayaluveDali baavilO daagiyunna yoka siMhamunu chaMpivaesenu.

2సమూ 23:21 ఇంకను అతడు సౌందర్యవంతుడైన యొక ఐగుప్తీయుని చంపెను. ఈ ఐగుప్తీయునిచేతిలో ఈటెయుండగా బెనాయా దుడ్డుకఱ్ఱ తీసికొని వాని మీదికి పోయి వానిచేతిలోని యీటె ఊడలాగి దానితోనే వాని చంపెను.

2samoo 23:21 iMkanu ataDu sauMdaryavaMtuDaina yoka aigupteeyuni chaMpenu. ee aigupteeyunichaetilO eeTeyuMDagaa benaayaa duDDuka~r~ra teesikoni vaani meediki pOyi vaanichaetilOni yeeTe ooDalaagi daanitOnae vaani chaMpenu.

2సమూ 23:22 ఈ కార్యములు యెహోయాదా కుమారుడైన బెనాయా చేసినందున ఆ ముగ్గురు బలాఢ్యులలోను అతడు పేరుపొంది

2samoo 23:22 ee kaaryamulu yehOyaadaa kumaaruDaina benaayaa chaesinaMduna aa mugguru balaaDhyulalOnu ataDu paerupoMdi

2సమూ 23:23 ఆ ముప్పది మందిలో ఘనుడాయెను. అయినను మొదటి ముగ్గురితో సమానుడు కాకపోయెను. దావీదు ఇతనిని తన సభికులలో ఒకనిగా నియమించెను.

2samoo 23:23 aa muppadi maMdilO ghanuDaayenu. ayinanu modaTi mugguritO samaanuDu kaakapOyenu. daaveedu itanini tana sabhikulalO okanigaa niyamiMchenu.

2సమూ 23:24 ఆ ముప్పదిమంది యెవరనగా, యోవాబు సహోదరుడైన అశాహేలు, బేత్లెహేమీయుడగు దోదో కుమారుడగు ఎల్హానాను,

2samoo 23:24 aa muppadimaMdi yevaranagaa, yOvaabu sahOdaruDaina aSaahaelu, baetlehaemeeyuDagu dOdO kumaaruDagu elhaanaanu,

2సమూ 23:25 హరోదీయుడైన షమ్మా, హరోదీయుడైన ఎలీకా,

2samoo 23:25 harOdeeyuDaina shammaa, harOdeeyuDaina eleekaa,

2సమూ 23:26 పత్తీయుడైన హేలెస్సు, తెకోవీయుడగు ఇక్కేషు కుమారుడైన ఈరా,

2samoo 23:26 patteeyuDaina haelessu, tekOveeyuDagu ikkaeshu kumaaruDaina eeraa,

2సమూ 23:27 అనాతోతీయుడైన అబీయెజరు, హుషాతీయుడైన మెబున్నయి,

2samoo 23:27 anaatOteeyuDaina abeeyejaru, hushaateeyuDaina mebunnayi,

2సమూ 23:28 అహోహీయుడైన సల్మోను, నెటోపాతీయుడైన మహరై

2samoo 23:28 ahOheeyuDaina salmOnu, neTOpaateeyuDaina maharai

2సమూ 23:29 నెటోపాతీయుడైన బయానాకు పుట్టిన హేలెబు, బెన్యామీనీయుల గిబియాలో పుట్టిన రీబై కుమారుడైన ఇత్తయి,

2samoo 23:29 neTOpaateeyuDaina bayaanaaku puTTina haelebu, benyaameeneeyula gibiyaalO puTTina reebai kumaaruDaina ittayi,

2సమూ 23:30 పరాతోనీయుడైన బెనాయా, గాయషు ఏళ్లనడుమ నివసించు హిద్దయి,

2samoo 23:30 paraatOneeyuDaina benaayaa, gaayashu aeLlanaDuma nivasiMchu hiddayi,

2సమూ 23:31 అర్బాతీయుడైన అబీయల్బోను, బర్హుమీయుడైన అజ్మావెతు,

2samoo 23:31 arbaateeyuDaina abeeyalbOnu, barhumeeyuDaina ajmaavetu,

2సమూ 23:32 షయల్బోనీయుడైన ఎల్యహ్బా, యాషేను యొక్క కుమారులలో యోనాతాను,

2samoo 23:32 shayalbOneeyuDaina elyahbaa, yaashaenu yokka kumaarulalO yOnaataanu,

2సమూ 23:33 హరారీయుడైన షమ్మా, హరారీయుడైన షారారు నకు పుట్టిన అహీయాము,

2samoo 23:33 haraareeyuDaina shammaa, haraareeyuDaina shaaraaru naku puTTina aheeyaamu,

2సమూ 23:34 మాయాకాతీయునికి పుట్టిన అహస్బయి కుమారుడైన ఎలీపేలెటు, గిలోనీయుడైన అహీతోపెలు కుమారుడగు ఏలీయాము,

2samoo 23:34 maayaakaateeyuniki puTTina ahasbayi kumaaruDaina eleepaeleTu, gilOneeyuDaina aheetO pelu kumaaruDagu aeleeyaamu,

2సమూ 23:35 కర్మెతీయుడైన హెస్రై, అర్బీయుడైన పయరై,

2samoo 23:35 karmeteeyuDaina hesrai, arbeeyuDaina payarai,

2సమూ 23:36 సోబావాడగు నాతాను యొక్క కుమారుడైన ఇగాలు, గాదీయుడైన బానీ,

2samoo 23:36 sObaavaaDagu naataanu yokka kumaaruDaina igaalu, gaadeeyuDaina baanee,

2సమూ 23:37 అమ్మోనీయుడైన జెలెకు, బెయేరోతీయుడైన నహరై, యితడు సెరూయా కుమారుడగు యోవాబుయొక్క ఆయుధములను మోయువాడై యుండెను.

2samoo 23:37 ammOneeyuDaina jeleku, beyaerOteeyuDaina naharai, yitaDu serooyaa kumaaruDagu yOvaabuyokka aayudhamulanu mOyuvaaDai yuMDenu.

2సమూ 23:38 ఇత్రీయుడైన ఈరా, ఇత్రీయుడైన గారేబు,

2samoo 23:38 itreeyuDaina eeraa, itreeyuDaina gaaraebu,

2సమూ 23:39 హిత్తీయుడైన ఊరియా. వారందరు ముప్పది యేడుగురు.

2samoo 23:39 hitteeyuDaina ooriyaa. vaaraMdaru muppadi yaeDuguru.

BIBLE Nestam

Disciples of JESUS

2 samooyaelu

adhyaayamu 24

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2సమూ 24:1 ఇంకొకమారు యెహోవా కోపము ఇశ్రాయేలీయులమీద రగులుకొనగా ఆయన దావీదును వారి మీదికి ప్రేరేపణ చేసి నీవు పోయి ఇశ్రాయేలువారిని యూదావారిని లెక్కించుమని అతనికి ఆజ్ఞ ఇచ్చెను.

2samoo 24:1 iMkokamaaru yehOvaa kOpamu iSraayaeleeyulameeda ragulukonagaa aayana daaveedunu vaari meediki praeraepaNa chaesi neevu pOyi iSraayaeluvaarini yoodaavaarini lekkiMchumani ataniki aaj~na ichchenu.

2సమూ 24:2 అందుకు రాజు తనయొద్దనున్న సైన్యాధిపతియైన యోవాబును పిలిచి జనసంఖ్య యెంతైనది నాకు తెలియగలందులకై దాను మొదలుకొని బెయేర్షెబావరకు ఇశ్రాయేలు గోత్రములలో నీవు సంచారముచేసి వారిని లెక్కించుమని ఆజ్ఞ ఇయ్యగా

2samoo 24:2 aMduku raaju tanayoddanunna sainyaadhipatiyaina yOvaabunu pilichi janasaMkhya yeMtainadi naaku teliyagalaMdulakai daanu modalukoni beyaershebaavaraku iSraayaelu gOtramulalO neevu saMchaaramuchaesi vaarini lekkiMchumani aaj~na iyyagaa

2సమూ 24:3 యోవాబు జనుల సంఖ్య యెంత యున్నను నా యేలినవాడవును రాజవునగు నీవు బ్రదికియుండగానే దేవుడైన యెహోవా దానిని నూరంతలు ఎక్కువ చేయును గాక; నా యేలినవాడవును రాజవునగు నీకు ఈ కోరిక ఏల పుట్టెననెను.

2samoo 24:3 yOvaabu janula saMkhya yeMta yunnanu naa yaelinavaaDavunu raajavunagu neevu bradikiyuMDagaanae daevuDaina yehOvaa daanini nooraMtalu ekkuva chaeyunu gaaka; naa yaelinavaaDavunu raajavunagu neeku ee kOrika aela puTTenanenu.

2సమూ 24:4 అయినను రాజు యోవాబునకును సైన్యాధిపతులకును గట్టి ఆజ్ఞ ఇచ్చియుండుట చేత యోవాబును సైన్యాధిపతులును ఇశ్రాయేలీయుల సంఖ్య చూచుటకై రాజు సముఖమునుండి బయలువెళ్లి

2samoo 24:4 ayinanu raaju yOvaabunakunu sainyaadhipatulakunu gaTTi aaj~na ichchiyuMDuTa chaeta yOvaabunu sainyaadhipatulunu iSraayaeleeyula saMkhya choochuTakai raaju samukhamunuMDi bayaluveLli

2సమూ 24:5 యొర్దాను నది దాటి యాజేరుతట్టున గాదు లోయ మధ్యనుండు పట్టణపు కుడిపార్శ్వముననున్న అరోయేరులో దిగి

2samoo 24:5 yordaanu nadi daaTi yaajaerutaTTuna gaadu lOya madhyanuMDu paTTaNapu kuDipaarSvamunanunna arOyaerulO digi

2సమూ 24:6 అక్కడనుండి గిలాదునకును తహ్తింహోద్షీ దేశమునకును వచ్చిరి; తరువాత దానాయానుకును పోయి తిరిగి సీదోనునకు వచ్చిరి.

2samoo 24:6 akkaDanuMDi gilaadunakunu tahtiMhOdshee daeSamunakunu vachchiri; taruvaata daanaayaanukunu pOyi tirigi seedOnunaku vachchiri.

2సమూ 24:7 అక్కడనుండి బురుజులుగల తూరు పట్టణమునకును హివ్వీయుల యొక్కయు కనానీయుల యొక్కయు పట్టణములన్నిటికిని వచ్చి యూదాదేశపు దక్షిణదిక్కుననున్న బెయేర్షెబావరకు సంచరించిరి.

2samoo 24:7 akkaDanuMDi burujulugala tooru paTTaNamunakunu hivveeyula yokkayu kanaaneeyula yokkayu paTTaNamulanniTikini vachchi yoodaadaeSapu dakshiNadikkunanunna beyaershebaavaraku saMchariMchiri.

2సమూ 24:8 ఈ ప్రకారము వారు దేశమంతయు సంచరించి తొమ్మిదినెలల ఇరువది దినములకు తిరిగి యెరూషలేమునకు వచ్చిరి.

2samoo 24:8 ee prakaaramu vaaru daeSamaMtayu saMchariMchi tommidinelala iruvadi dinamulaku tirigi yerooshalaemunaku vachchiri.

2సమూ 24:9 అప్పుడు యోవాబు జనసంఖ్య వెరసి రాజునకు అప్పగించెను; ఇశ్రాయేలువారిలో కత్తి దూయగల యెనిమిది లక్షలమంది యోధులుండిరి; యూదా వారిలో అయిదు లక్షలమంది యుండిరి.

2samoo 24:9 appuDu yOvaabu janasaMkhya verasi raajunaku appagiMchenu; iSraayaeluvaarilO katti dooyagala yenimidi lakshalamaMdi yOdhuluMDiri; yoodaa vaarilO ayidu lakshalamaMdi yuMDiri.

2సమూ 24:10 జనసంఖ్య చూచినందుకై దావీదు మనస్సు కొట్టుకొనగా అతడు నేను చేసిన పనివలన గొప్ప పాపము కట్టుకొంటిని, నేను ఎంతో అవివేకినై దాని చేసితిని; యెహోవా, కరుణయుంచి నీ దాసుడనైన నా దోషమును పరిహరింపుమని యెహోవాతో మనవిచేయగా

2samoo 24:10 janasaMkhya choochinaMdukai daaveedu manassu koTTukonagaa ataDu naenu chaesina panivalana goppa paapamu kaTTukoMTini, naenu eMtO avivaekinai daani chaesitini; yehOvaa, karuNayuMchi nee daasuDanaina naa dOshamunu parihariMpumani yehOvaatO manavichaeyagaa

2సమూ 24:11 ఉదయమున దావీదు లేచినప్పుడు దావీదునకు దీర్ఘదర్శియగు గాదునకు యెహోవా వాక్కు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను

2samoo 24:11 udayamuna daaveedu laechinappuDu daaveedunaku deerghadarSiyagu gaadunaku yehOvaa vaakku pratyakshamai yeelaagu selavichchenu

2సమూ 24:12 నీవు పోయి దావీదుతో ఇట్లనుము యెహోవా సెలవిచ్చునదేమనగా మూడు విషయములను నీ యెదుట పెట్టుచున్నాను; వాటిలో ఒక దానిని నీవు కోరుకొనినయెడల నేనది నీమీదికి రప్పించెదను.

2samoo 24:12 neevu pOyi daaveedutO iTlanumu yehOvaa selavichchunadaemanagaa mooDu vishayamulanu nee yeduTa peTTuchunnaanu; vaaTilO oka daanini neevu kOrukoninayeDala naenadi neemeediki rappiMchedanu.

2సమూ 24:13 కావున గాదు దావీదునొద్దకు వచ్చి యిట్లని సంగతి తెలియజెప్పెను నీవు నీ దేశమందు ఏడు సంవత్సరములు క్షామము కలుగుటకు ఒప్పుకొందువా? నిన్ను తరుముచున్న నీ శత్రువుల యెదుట నిలువలేక నీవు మూడు నెలలు పారిపోవుటకు ఒప్పుకొందువా? నీ దేశమందు మూడు దినములు తెగులు రేగుటకు ఒప్పుకొందువా? యోచనచేసి నన్ను పంపినవానికి నేనియ్యవలసిన యుత్తము నిశ్చయించి తెలియజెప్పుమనెను.

2samoo 24:13 kaavuna gaadu daaveedunoddaku vachchi yiTlani saMgati teliyajeppenu neevu nee daeSamaMdu aeDu saMvatsaramulu kshaamamu kaluguTaku oppukoMduvaa? ninnu tarumuchunna nee Satruvula yeduTa niluvalaeka neevu mooDu nelalu paaripOvuTaku oppukoMduvaa? nee daeSamaMdu mooDu dinamulu tegulu raeguTaku oppukoMduvaa? yOchanachaesi nannu paMpinavaaniki naeniyyavalasina yuttamu niSchayiMchi teliyajeppumanenu.

2సమూ 24:14 అందుకు దావీదు నా కేమియు తోచకున్నది, గొప్ప చిక్కులలో ఉన్నాను, యెహోవా బహు వాత్సల్యతగలవాడు గనుక మనుష్యుని చేతిలో పడకుండ యెహోవా చేతిలోనే పడుదుము గాక అని గాదుతో అనెను.

2samoo 24:14 aMduku daaveedu naa kaemiyu tOchakunnadi, goppa chikkulalO unnaanu, yehOvaa bahu vaatsalyatagalavaaDu ganuka manushyuni chaetilO paDakuMDa yehOvaa chaetilOnae paDudumu gaaka ani gaadutO anenu.

2సమూ 24:15 అందుకు యెహోవా ఇశ్రాయేలీయులమీదికి తెగులు రప్పించగా ఆ దినము ఉదయము మొదలుకొని సమాజకూటపు వేళ వరకు అది జరుగుచుండెను; అందుచేత దానునుండి బెయేర్షెబావరకు డెబ్బది వేలమంది మృతినొందిరి.

2samoo 24:15 aMduku yehOvaa iSraayaeleeyulameediki tegulu rappiMchagaa aa dinamu udayamu modalukoni samaajakooTapu vaeLa varaku adi jaruguchuMDenu; aMduchaeta daanunuMDi beyaershebaavaraku Debbadi vaelamaMdi mRtinoMdiri.

2సమూ 24:16 అయితే దూత యెరూషలేము పైని హస్తము చాపి నాశనము చేయబోయినప్పుడు, యెహోవా ఆ కీడునుగూర్చి సంతాపమొంది అంతే చాలును, నీ చెయ్యి తీయుమని జనులను నాశనముచేయు దూతకు ఆజ్ఞ ఇచ్చెను.యెహోవా దూత యెబూసీయుడైన అరౌనాయొక్క కళ్లము దగ్గర ఉండగా

2samoo 24:16 ayitae doota yerooshalaemu paini hastamu chaapi naaSanamu chaeyabOyinappuDu, yehOvaa aa keeDunugoorchi saMtaapamoMdi aMtae chaalunu, nee cheyyi teeyumani janulanu naaSanamuchaeyu dootaku aaj~na ichchenu.yehOvaa doota yebooseeyuDaina araunaayokka kaLlamu daggara uMDagaa

2సమూ 24:17 దావీదు జనులను నాశనము చేసిన దూతను కనుగొని యెహోవాను ఈలాగు ప్రార్థించెను చిత్తగించుము; పాపము చేసినవాడను నేనే; దుర్మార్గముగా ప్రవర్తించినవాడను నేనే; గొఱ్ఱలవంటి వీరేమి చేసిరి? నన్నును నా తండ్రి యింటివారిని శిక్షించుము.

2samoo 24:17 daaveedu janulanu naaSanamu chaesina dootanu kanugoni yehOvaanu eelaagu praarthiMchenu chittagiMchumu; paapamu chaesinavaaDanu naenae; durmaargamugaa pravartiMchinavaaDanu naenae; go~r~ralavaMTi veeraemi chaesiri? nannunu naa taMDri yiMTivaarini SikshiMchumu.

2సమూ 24:18 ఆ దినమున గాదు దావీదునొద్దకు వచ్చి నీవు పోయి యెబూసీయుడైన అరౌనాయొక్క కళ్లములో యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించుమని అతనితో చెప్పగా

2samoo 24:18 aa dinamuna gaadu daaveedunoddaku vachchi neevu pOyi yebooseeyuDaina araunaayokka kaLlamulO yehOvaa naamamuna oka balipeeThamu kaTTiMchumani atanitO cheppagaa

2సమూ 24:19 దావీదు గాదుచేత యెహోవా యిచ్చిన ఆజ్ఞచొప్పున పోయెను.

2samoo 24:19 daaveedu gaaduchaeta yehOvaa yichchina aaj~nachoppuna pOyenu.

2సమూ 24:20 అరౌనా రాజును అతని సేవకులును తన దాపునకు వచ్చుటచూచి బయలుదేరి రాజునకు సాష్టాంగ నమస్కారముచేసి నా యేలినవాడవును రాజవునగు నీవు నీ దాసుడనైన నాయొద్దకు వచ్చిన నిమిత్తమేమని అడుగగా

2samoo 24:20 araunaa raajunu atani saevakulunu tana daapunaku vachchuTachoochi bayaludaeri raajunaku saashTaaMga namaskaaramuchaesi naa yaelinavaaDavunu raajavunagu neevu nee daasuDanaina naayoddaku vachchina nimittamaemani aDugagaa

2సమూ 24:21 దావీదు ఈ తెగులు మనుష్యులకు తగలకుండ నిలిచిపోవునట్లు యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించుటకై నీయొద్ద ఈ కళ్లమును కొనవలెనని వచ్చితిననెను,

2samoo 24:21 daaveedu ee tegulu manushyulaku tagalakuMDa nilichipOvunaTlu yehOvaa naamamuna oka balipeeThamu kaTTiMchuTakai neeyodda ee kaLlamunu konavalenani vachchitinanenu,

2సమూ 24:22 అందుకు అరౌనానా యేలినవాడవగు నీవు చూచి యేది నీకు అనుకూలమో దాని తీసికొని బలి అర్పించుము; చిత్తగించుము, దహనబలికి ఎడ్లున్నవి, నూర్చుకఱ్ఱ సామానులు కట్టెలుగా అక్కరకు వచ్చును.

2samoo 24:22 aMduku araunaanaa yaelinavaaDavagu neevu choochi yaedi neeku anukoolamO daani teesikoni bali arpiMchumu; chittagiMchumu, dahanabaliki eDlunnavi, noorchuka~r~ra saamaanulu kaTTelugaa akkaraku vachchunu.

2సమూ 24:23 రాజా, యివన్నియు అరౌనా అను నేను రాజునకు ఇచ్చుచున్నానని చెప్పి నీ దేవుడైన యెహోవా నిన్ను అంగీకరించును గాక అని రాజుతో అనగా

2samoo 24:23 raajaa, yivanniyu araunaa anu naenu raajunaku ichchuchunnaanani cheppi nee daevuDaina yehOvaa ninnu aMgeekariMchunu gaaka ani raajutO anagaa

2సమూ 24:24 రాజునేను ఆలాగు తీసికొనను, వెలయిచ్చి నీయొద్ద కొందును, వెల యియ్యక నేను తీసికొనిన దానిని నా దేవుడైన యెహోవాకు దహనబలిగా అర్పించనని అరౌనాతో చెప్పి ఆ కళ్లమును ఎడ్లను ఏబది తులముల వెండికి కొనెను.

2samoo 24:24 raajunaenu aalaagu teesikonanu, velayichchi neeyodda koMdunu, vela yiyyaka naenu teesikonina daanini naa daevuDaina

yehOvaaku dahanabaligaa arpiMchanani araunaatO cheppi aa kaLlamunu eDlanu aebadi tulamula veMDiki konenu.

2సమూ 24:25 అక్కడ దావీదు యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించి దహన బలులను సమాధాన బలులను అర్పించెను; యెహోవా దేశముకొరకు చేయబడిన విజ్ఞాపనలను ఆలకింపగా ఆ తెగులు ఆగి ఇశ్రాయేలీయులను విడిచిపోయెను.

2samoo 24:25 akkaDa daaveedu yehOvaa naamamuna oka balipeeThamu kaTTiMchi dahana balulanu samaadhaana balulanu arpiMchenu; yehOvaa daeSamukoraku chaeyabaDina vij~naapanalanu aalakiMpagaa aa tegulu aagi iSraayaeleeyulanu viDichipOyenu.